PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక :122 | విజయవాడ, శనివారం 3 డిసెంబర్ 2022 | 6+8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Saturday 3 December 2022 | Rs

66 శాతం సర్కారు

స్కూళ్లకు నో ఇంటర్నెట్

- డిజిటల్ బోధనలో కేరళ టాప్..
- ఎడ్యుకేషన్ ప్లస్ నివేదిక

• లోపలి పేజీలో.. •

భారత మహిళా క్రికెట్ జట్టులోకి

అంజలి శర్వాణి

ప్రజాశక్తి- ఆదోని (కర్నూలు జిల్లా)

కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన అంజలి శర్వాణి భారత మహిళా క్రికెట్ జట్టుకు మరోసారి ఎంపికయ్యారు. స్వదేశంలో ఆస్ట్రేలియాతో త్వరలో జరిగే టి-20 జట్టును బిసిసిఐ శుక్రవారం ప్రకటించింది. ఈ జట్టులో ఆమెకు చోటు దక్కింది. 2018లో జరిగిన టి-20 ప్రపంచ కప్ క్రికెట్ పోటీలకు ఆమె తొలిసారిగా ఎంపికయ్యారు. ఆ తర్వాత అదే ఏడాది మన దేశంలో ఇంగ్లాండ్‌తో జరిగిన వన్‌డే మ్యాచ్ జట్టులోకి కూడా ఆమెను తీసుకున్నారు. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ ఆమెకు ఆడే అవకాశం రాలేదు. ఆదోనిలోని మిల్టన్ స్కూల్‌లో శర్వాణి విద్యనభ్యసించారు. ఆమె తండ్రి రమణారావు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, తల్లి గృహిణి.

సంక్షేమం పై అంతర్గత సర్వే

ఇకపై నిరంతరం ప్రజలను కలిసేలా ప్రభుత్వ కార్యక్రమాలు



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల విషయంలో ప్రభుత్వం అంతర్గతంగా పలు సర్వేలు నిర్వహిస్తోంది. వాలంటీర్ల నుండి వస్తున్న సమాచా రంతోపాటు సొంత వ్యవస్థ ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయం ఎప్పటికప్పుడు ప్రత్యేక నివేదికలు తెప్పించుకుంటోంది. ముఖ్యంగా సంక్షేమ పథకాలు అందుతున్న ప్రజల్లో సంతృప్తి ఎలా ఉందనే అంశంపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలిసింది. అలాగే ప్రజాప్రతినిధుల పనితీరుమీద ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుంటున్నట్లు సమాచారం. ఇటీవల నిర్వహించిన ఇంటింటికీ వైసిపి కార్యక్రమం లో పలుచోట్ల నిలదీతలు ఎదురవడంతో ప్రజా ప్రతినిధులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వచ్చింది. ఇలా ఎందుకు జరిగిందనే కోణంలోనూ ప్రభుత్వం, వైసిపి నాయకులు ఆలోచనలో పడ్డారు. ఈ క్రమం లో సంక్షేమ పథకాల అమలు తీరుపై అంతర్గతంగా సమాచారం సేకరించినట్లు తెలిసింది. ఎక్కువచోట్ల నుండి కొంత అనుకూలత ఉన్నప్పటికీ పెరిగిన భారాల వల్ల ప్రజల్లో కొంత అసంతృప్తి వ్యక్తమవుతు న్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. సంక్షేమ కార్యక్రమాల అమల్లో భాగంగా ప్రభుత్వం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బు జమచేయడంతో స్థానిక ప్రజాప్రతినిధులతో ప్రత్యక్ష సంబంధాలు కొంత తగ్గాయి. గతంలో ఏ పథకం అమలు చేయాలన్నా నేరుగా ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు వెళ్లి పెద్దఎత్తున సభలు నిర్వహించి ప్రచారం చేసి వచ్చేవారు. ఇప్పుడు ముఖ్యమంత్రే నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు వేయడం వల్ల ఎమ్మెల్యేలతో పెద్దగా అవసరం లేకుండా పోయిందనే అభిప్రాయం ప్రజల్లో వెల్లడైనట్లు తెలిసింది. లబ్ధిపొందిన వారు ఓట్లు వేయకపోతారా అనే అభి ప్రాయంతో ప్రజా ప్రతినిధులూ ఉన్నట్లు తెలిసింది. ఇది క్షేత్రస్థాయిలో పార్టీకి నష్టం కలిగించే అంశమని వైసిపి నేతలూ భావిస్తున్నారు. మరోవైపు పార్టీ నాయకుల మధ్య అంతర్గత విభేదాలు పెరిగా యి. జిల్లా స్థాయిలో జెడ్‌పి ఛైర్మన్లు, ఎమ్మెల్యేల మధ్య పలుచోట్ల ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇదే పరిస్థితి కొనసాగితే పార్టీకి ఇబ్బందేననే కోణంలో నాయకులు ప్రత్యేక కార్యాచరణకు రూపకల్పన చేస్తు న్నారు. త్వరలోనే దీనిపై స్పష్టమైన ప్రకటన రానుంది. ఈ నేపథ్యంలో అన్ని వర్గాల ప్రజలనూ కలుసుకునే విధంగా ప్రభుత్వం నిరంతర కార్యా చరణకు రూపకల్పన చేయనున్నట్లు సమాచా రం. సుమారు 50 ప్రధాన కార్పొరేషన్లకు సంబంధించి ఆయాకులాల వారీగా వేర్వేరు ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహించనున్నారు. దీనికోసం ప్రభుత్వం వైపు నుండి కులాల వారీగా బుక్‌లెట్లు ప్రచురిస్తున్న ట్లు తెలిసింది. ఇంటింటికీ వైసిపిలో పంచిన వివరాలు కాకుండా ఇక ముందు కార్పొరేషన్ల వారీగా సమాచారం తీసుకుని, వాటిని ఆయా కులాల సభల్లో పంచనున్నారు. ఈ కార్య క్రమాలన్నిటికీ సిఎం నేరుగా హాజరవ్వాలని నిర్ణయిం చుకున్నట్లు తెలిసింది. ముఖ్యమంత్రి స్థాయిలో ఆయా వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడం, అదే వేదికపై ఎమ్మెల్యేలు, ఎంపిలకు ప్రాధాన్యత కల్పించడం ద్వారా ప్రజల్లో అక్కడక్కడా ఉన్న అసంతృప్తిని కూడా తగ్గించాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. అనంతరం మరో విడత ప్రజా ప్రతినిధులందరూ ఇంటింటికీ వెళ్లే కార్యక్రమానికి రూపకల్పన చేయనున్నట్లు తెలిసింది. ముఖ్యంగా పంచాయతీ సర్పంచుల వ్యవహారమూ స్థానికంగా వైసిపికి ఇబ్బంది కలిగించే అంశంగా మారింది. వార్డు, గ్రామ సచివాలయాలతో స్థానికంగా సర్పంచులు, ఎంపిపిలకు విలువ లేకుండా పోయిందనే అభిప్రాయం రావడంతో దాన్ని కూడా సరిచేసే కోణంలో ప్రభుత్వం ఉంది.

సున్నపు గనిలో కుప్పకూలిన బతుకులు

- ఛత్తీస్‌గఢ్‌లో దారుణం
- ఏడుగురు మృతి

జగదల్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లో దారుణం చోటుచేసుకుంది. బస్తర్ జిల్లాలోని ఒక సున్నపు గనిలో జరిగిన ప్రమాదంలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఆరుగురు మహిళలు. మరో ఇద్దరు మహిళలు చికిత్స పొందుతున్నారు. బస్తర్ జిల్లా కేంద్రమైన జగదల్‌పూర్‌కు 12 కిలోమీటర్ల దూరంలో నగర్నార్ పోలీసు స్టేషన్ పరిధి మాల్‌గావ్‌లో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. బస్తర్ రీజియన్ ఐజి సుందరరాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. మూడు రోజుల కిందట స్థానిక ప్రజలు ఈ సున్నపు గనిని గుర్తించారు. అప్పటి నుంచి ఆ ప్రాంతంలో మట్టిని తవ్వి సున్నపురాయిని సొంత అవసరాలకోసం ప్రజలు తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలోనే శు క్రవారం కొందరు గ్రామస్తులు అప్పటికే లోయలా ఏర్పడిన గని ప్రాంతంలోకి దిగి సున్నపురాయి కోసం మట్టిని తవ్వుతుండగా గనిలోని ఒక భాగం వారి మీదకు కుప్పకూలింది. దీంతో ఆ శిథిలాల కిందే చిక్కుకుపోయి ఊపిరాడక అక్కడికక్కడే ఐదుగురు చనిపోయారు. మరో ఇద్దరు ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మరణించారు. తీవ్ర అస్వస్థతకు గురైన మరో ఇద్దరు మహిళలు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గ్రామస్థుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న పోలీసులు.. రాష్ట్ర విపత్తు నిర్వహణ బలగాలు (ఎస్‌డిఆర్‌ఎఫ్)తో ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ దారుణ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించినట్లు బస్తర్ కలెక్టరు తెలిపారు. మృతులకు ముఖ్యమంత్రి భూపేశ్ భగేల్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. రూ.4 లక్షల చొప్పున మృతులపై ఆధారపడిన కుటుంబాలకు పరిహారం అందజేస్తామని ప్రకటించారు. అస్వస్థతకు గురైన వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.

ఎల్‌ఐసి సొమ్ము... అదానీ పాలు!

రెండేళ్లలో భారీగా పెరిగిన పెట్టుబడులు

న్యూఢిల్లీ : ఎల్‌ఐసి .. ఈ పేరు వింటే ప్రజలకే కాదు... దేశానికి కూడా ఒకప్పుడు ధీమాగా ఉండేది. అన్ని ప్రధాన నగరాల్లోనూ ఎల్‌ఐసి నిధులతో నిర్మించిన కట్టడాలు ఉన్నాయి. సామాన్యులకు ఇంటి రుణాల నుండి దేశ ప్రణాళిక వ్యయానికి నిధులను సైతం ఎల్‌ఐసి సర్దుబాటు చేసేది. చిన్న పట్టణాల్లో సైతం ఎల్‌ఐసి చేపట్టిన పనులు, భవనాలు కనిపించేవి. ప్రజల కోసమే ప్రస్థానాన్ని సాగించిన ఇంత ప్రతిష్టాత్మక సంస్థ కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా కార్పొరేట్ బాట పడుతోంది. ఆ సంస్థలోని దేశ ప్రజల కష్టార్జితం ఇప్పుడు అదాని పాలవుతోంది. ఒకవైపు మ్యూచువల్ ఫండ్లు సైతం అదాని గ్రూపునకు ముఖం చాటేస్తుండగా ఎవరు ఆదేశించారో, ఏ స్థాయిలో నిర్ణయం జరిగిందో కానీ ఎల్‌ఐసి పెట్టుబడులు మాత్రం పోటెత్తుతున్నాయి. ఆ సంస్థలో 2020లో ఒక శాతం కన్నా తక్కువగా ఉన్న పెట్టుబడులను 2022 సెప్టెంబర్ నెలాఖరుకు 4.02శాతానికి ఎల్‌ఐసి పెంచింది. నవంబర్ నెలాఖరుకు పెట్టుబడుల ప్రవాహం మరింతగా పెరిగింది. సెప్టెంబర్ నెలాఖరుకు అదాని గ్రూపులో 62,801 కోట్ల రూపాయలుగా ఉన్న ఎల్‌ఐసి పెట్టుబడులు నవంబర్ నెలాఖరుకు 74,142 కోట్ల రూపాయలకు చేరాయి. ఇది అదాని గ్రూపు మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ (18.98 లక్షల కోట్ల రూపాయలు)లో 3.9 శాతం. ఇంత పెద్ద మొత్తంలో అదాని సంస్థకు పెట్టుబడులను మళ్లించడంపై మార్కెట్ నిపుణులలో సైతం విస్మయం వ్యక్తమౌతోంది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి, ఆదానికి మధ్య నెలకొన్న సంబంధాలు చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో ఎల్‌ఐసి నుండి నిధులు పోటెత్తడం గమనార్హం.

సెప్టెంబర్ నెలాఖరుకు ఎల్‌ఐసి పెట్టుబడులు

కంపెనీ	ఎంకాప్ (రూ.కోట్లలో)	డిఐఐ వాటా (శాతం)	ఎల్‌ఐసి వాటా (శాతం)	డిఐఐలో ఎల్‌ఐసి (శాతం)	ఎల్‌ఐసి వాటా విలువ (రూ. కోట్లలో)
అదాని ట్రాన్స్‌మిషన్	3,67,639	3.4	3.3	96	12.059
అదాని ఎంటర్‌ప్రైజెస్	3,73,635	5.7	3.9	68	14,385
అదాని గ్రీన్	3,49,263	1.0	...	...	....
అదాని పోర్టు	1,72,539	15.1	9.8	65	16,943
అదాని పవర్	1,43,536	5.0	....	....	....
అదాని టోటల్ గ్యాస్	3,50,438	5.6	5.5	99	19,414
అదాని విల్‌మార్	97,006	...	...	...	...
మొత్తం	**18,54,656**	**4.9**	**3.4**	**70**	**62,801**

ఎం కాప్ : మార్కెట్ క్యాపిటలైజషన్ డిఐఐ : డొమెస్టిక్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టిమెంట్స్

పెట్టుబడుల ప్రవాహం ఇలా...

సెప్టెంబర్ 2020 నుండి ఆదాని గ్రూపులో ఎల్‌ఐసి పెట్టుబడులు అనూహ్యంగా పెరుగుతు న్నాయి. అదానికి చెందిన ఏడు లిస్టెడ్ కంపెనీల్లో కనీసం నాలుగింటిలో ఇలా ఎల్‌ఐసి భారీ పెట్టుబడులు పెడుతోంది. వీటిలోని ఒక సంస్థలోకి ఏకంగా ఆరు రెట్ల మొత్తాన్ని ఎల్‌ఐసి తరలించింది. ఈ ఏడాది జూన్ 30 నాటికి ఎల్‌ఐసి పోర్టుఫోలియో విలువ 9.3 లక్షల కోట్ల రూపాయలుగా అంచనా వేయగా అందులో కనీసం 7.8 శాతం మొత్తాన్ని అదాని సంస్థలోకి తరలించినట్లు అంచనా! అదాని గ్యాస్‌లో సెప్టెంబర్ 2020 నాటికి ఒక్క శాతానికన్నా తక్కువగా ఎల్‌ఐసి పెట్టుబడులు ఉండగా, ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి 5.77 శాతానికి చేరాయి. అదాని ట్రాన్స్‌మిషన్‌లో 2.42 శాతం నుండి 3.46 శాతానికి పెరిగాయి. అదాని గ్రీన్ ఎనర్జీలో ఒక్క శాతం కన్నా తక్కువ నుండి 1.5శాతానికి చేరాయి. అదాని పోర్ట్సులో 9.61శాతానికి ఎల్‌ఐసి పెట్టుబడులు పెరిగాయి. ఈ స్థాయిలో పెట్టుబడులు పెట్టడానికి కారణం ఏమిటో అర్థం కావడం లేదని ఒక కార్పొరేట్ సలహాదారుడు వ్యాఖ్యానించడం గమనార్హం.

పారదర్శకత ఉందా...?

జీవిత బీమా సంస్థగా ఎల్‌ఐసికి పాలసీ దారుల ప్రయోజనాలే అత్యంత కీలకం మిగతా 5లో

అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

- సిబిఆర్‌ను ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి
- చిత్రావతి రిజర్వాయర్‌లో బోట్ షికారు

సిబిఆర్ రిజర్వాయర్‌లో బోటింగ్ ప్రారంభించి ప్రయాణిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నామని, గ్రామ సచివాలయాల ద్వారా గ్రామీణుల లోగిళ్లలోనికి సంక్షేమాన్ని చేరువ చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. కడప జిల్లాలో రెండ్రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు శు క్రవారం ఆయన పులివెందుల నియోజకవర్గం లింగాల మండలంలోని చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ దగ్గర ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అనంతరం రూ.5.6 కోట్ల పాడా నిధులతో నిర్మించిన పర్యాటక భవనాలను, బోటింగ్ జెట్టీలను ప్రారంభించారు. రూ.4.1 కోట్ల పాడా నిధులతో వైఎస్‌ఆర్ లేక్‌వ్యూ రెస్టారెంట్, పార్క్, రూ.1.5 కోట్లతో నాలుగు సీట్ల స్పీడ్ బోట్, 18 సీట్ల ఫ్లోటింగ్ జెట్టీ పర్యాటక బోటింగ్ సిస్టమ్ శిలాఫలకాలు, లేక్‌వ్యూ పార్కులో ఏర్పాటు చేసిన వైఎస్‌ఆర్ విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి, కలెక్టర్‌తో కలిసి బోటులో షికారు చేశారు. లింగాల మండల నాయకులతో, అధికారులతో సంయుక్తంగా పులివెందుల నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. పాడా అభివృద్ధి పనుల పురోగతిపై పాడా ఒఎస్‌డి, కలెక్టర్ చేసిన పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌ను ఆయన పరిశీలించారు. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను జాతీయ ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను సంతృప్తికరంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. పారదర్శక పాలన ద్వారా వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తాయన్నారు. అందుకనుగుణంగా ఎక్కడా వివక్షకు తావులేకుండా పాలన సాగిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆయన వేంపల్లిలోని ఇడుపులపాయలో రాత్రి బస చేశారు. శనివారం జరిగే తన పులివెందుల వ్యక్తిగత కార్యదర్శి రవి కుమార్తె వివాహానికి హాజరు కానున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం ఎస్‌బి అంజాద్ బాషా, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికార పార్టీ నేతలు ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికి వినతిపత్రాలు అందించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలం సురేష్, ఎంపి వైఎస్.అవినాష్‌రెడ్డి, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, టూరిజం ఎమ్‌డి కన్నబాబు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ధనుంజయరెడ్డి, నాగార్జునరెడ్డి, ఒఎస్‌డి కృష్ణమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

957 కాంట్రాక్టు స్టాఫ్‌నర్స్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వాస్పత్రుల్లో ఖాళీగా ఉన్న 957 స్టాఫ్‌నర్సు పోస్టులను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేసేందుకు వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ రామిరెడ్డి శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. జోన్-1లో 163 పోస్టులు, జోన్-2లో 264, జోన్-3లో 239, జోన్-4లో 291 పోస్టులను భర్తీ చేయనున్నారు. cfw.ap.nic.in వెబ్‌సైట్ ద్వారా అభ్యర్థులు ఈ నెల 8వ తేదీ వరకూ దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, పూర్తిచేసిన దరఖాస్తులను సంబంధిత రీజనల్ డైరెక్టర్ కార్యాలయాల్లో ఈ నెల 9వ తేదీ సాయంత్రం ఐదుగంటలలోపు సమర్పించాలి. జిఎన్‌ఎం (జనరల్ నర్సింగ్ మిడ్‌వైఫరీ, బిఎస్‌సి (నర్సింగ్) కోర్సులు పూర్తిచేసి 42 ఏళ్లలోపు వయసున్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి ఇడబ్ల్యుఎస్ అభ్యర్థులకు ఐదేళ్లు, మాజీ సైనికులకు మూడేళ్లు, వికలాంగులకు పదేళ్ల వయోపరిమితి సడలింపు ఉంటుంది. మెరిట్ ప్రాతిపదికన అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, ఎంపికైన అభ్యర్థులు ఏడాది పాటు కాంట్రాక్టు విధానంలో పనిచేస్తారని డైరెక్టర్ రామిరెడ్డి వివరించారు.

వాట్సాప్ ప్రశ్నాపత్రంతో గందరగోళం

- బోర్డుపై రాసేందుకే సరిపోతున్న సమయం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాఠశాల విద్యాశాఖ నిర్వహిస్తున్న ఫార్మెటివ్-2 పరీక్షల విధానం గందరగోళంగా తయారయింది. విద్యార్థులకు నేరుగా ప్రశ్నాపత్రాన్ని అందించకుండా ఉపాధ్యాయులను బోర్డుపై రాసి నిర్వహించాలని విద్యాశాఖ ఆదేశాలు ఇవ్వడంతో అయోమయం నెలకొంది. వాట్సాప్ ప్రశ్నాపత్రం విధానం విద్యార్థుల కంటే ఉపాధ్యాయులకే పెద్ద పరీక్షలా మారింది. పరీక్షకు ఒక గంట ముందు మాత్రమే ప్రశ్నాపత్రాన్ని ఉపాధ్యాయులకు విద్యాశాఖ పంపుతోంది. దీనిని ఉపాధ్యాయులు బోర్డుపై రాయాల్సి ఉండటంతో సమయమంతా దానికే సరిపోతోంది. శుక్రవారం జరిగిన 1, 2 తరగతుల విద్యార్థుల ప్రశ్నాపత్రాలు బొమ్మలరూపంలో ఎక్కువగా ఉన్నాయి. వీటిని బోర్డుపై రాసేందుకు ఎక్కువ సమయం పట్టింది. పరీక్ష సమయం 45 నిమిషాలు మాత్రమే. ఈ సమయంలోపే ఉపాధ్యాయులు వీటిని బోర్డుపై వేసి, మరలా విద్యార్థులు వారి పేపర్లలో రాయాలంటే సాధ్యపడే అంశం కాదు. పేపర్ మొత్తాన్ని బోర్డుపై రాసేందుకు కనీసం మూడు గంటల సమయం కావాలని ఉపాధ్యాయులు చెబుతున్నారు. హైస్కూల్ విద్యార్థులకూ సైన్స్‌లో బొమ్మలు, సోషల్‌లో మ్యాప్‌లు, లెక్కల్లోనూ ఫార్ములాలు ఉంటాయి. వీటిని కూడా బోర్డుపై రాయడానికి సమయం ఎక్కువగా పడుతుంది. విద్యార్థులకు పరీక్షకు ఇచ్చిన సమయం 45 నిమిషాలు కూడా వారు పేపర్ రాసుకునేందుకే సరిపోతోందని, జవాబులు రాయడానికి మానసికం గా తీవ్ర ఇబ్బందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. కొన్నిచోట్ల ఉపాధ్యాయులు సొంతంగా ఖర్చు పెట్టుకుని ప్రశ్నాపత్రాలను ప్రింట్ తీసి విద్యార్థుల చేత పరీక్షలు రాయించారు.

వేధిస్తున్న ఉపాధ్యాయుల కొరత

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. ఈ సమస్య ప్రాథమిక పాఠశాలల్లో ఎక్కువగా ఉంది. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో అన్ని తరగతులకు ప్రశ్నాపత్రాలు ఒకే ఉపాధ్యాయుడు రాయడం సాధ్యం కాని పరిస్థితి నెలకొంది. ప్రాథమిక పాఠశాలల్లో కొంతమంది ఉపాధ్యాయులు మెడికల్ లీవులో ఉన్నారు.

మరికొన్ని చోట్ల నాడు-నేడు పను లు జరగడంతో ప్రధానోపాధ్యాయులు వాటికే సమ యం కేటాయించాల్సిన పరిస్థితి నెలకొంది. పరీక్షల నిర్వహణ చాలా గందరగోళంగా ఉందని యుటిఎఫ్ అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ విధానం వల్ల నాణ్యమైన విద్య అందదని పేర్కొన్నారు. ప్రభుత్వం పరీక్షల నిర్వహణకు నిధులు కేటాయించా లని డిమాండ్ చేశారు. ముద్రణాపత్రాల ద్వారా పరీక్ష లు జరపాలని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మన్నం శ్రీనివాస్, శ్రీరామశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

తిరుపతిలో కులదురహంకార హత్య!

- పోస్టుమార్టం నివేదికతో మలుపు తిరిగిన ఆత్మహత్య కేసు
- ఆలస్యంగా వెలుగులోకి

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

మోహనకృష్ణ (ఫైల్)

మూడు నెలల క్రితం నమోదైన యువతి ఆత్మహత్య కేసు పోస్టుమార్టం నివేదికతో మలుపు తిరిగింది. ఆమె హత్యకు గురైనట్లు వెల్లడైంది. కేసు పూర్వాపరాల బట్టి దీనిని కులదురహంకార హత్యగా అనుమానిస్తున్నారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలో వెలుగు చూసిన ఈ ఘటనకు సంబంధించి స్థానికుల కథనం ప్రకారం... రెడ్డివారిపల్లికి చెందిన మునిరాజ కుమార్తె మోహనకృష్ణ (19) కడుపునొప్పి తాళలేక ఈ ఏడాది జులై ఏడో తేదీన ఆత్మహత్య చేసుకున్నట్లు అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు అందింది. ఆ పక్క గ్రామమైన నాగయ్యగారిపల్లికి చెందిన దళిత యువకుడు వికాస్ (19), ఆమె ప్రేమించుకుంటున్నారు. మోహనకృష్ణది బిసి సామాజిక తరగతి. కులాలు వేరని వీరి పెళ్లికి ఆమె తండ్రి ఒప్పుకోలేదు. గత జూన్‌లో పోలీసు స్టేషన్‌లో మధ్యవర్తిత్వం జరిపి ప్రేమికులకు కౌన్సెలింగ్ ఇప్పించారు. వికాస్‌నే వివాహం చేసుకుంటానని ఈ సందర్భంగా ఆమె చెప్పారు. ఈ నేపథ్యంలో తన కుమార్తె వెళ్లిపోయి దళిత యువకుని ఎక్కడ పెళ్లి చేసుకుంటుందోనని తండ్రి అనుమా నించాడు. కన్న కూతురిని ఇంట్లోనే గత జులై ఏడున చంపేశారు. అనంత రం ఫ్యానుకు ఉరేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడు. కడుపునొప్పితో తన కుమార్తె ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ కేసుకు సంబంధించి పోస్టుమార్టం రిపోర్టు రెండు నెలల క్రితమే వచ్చింది. ఈ రిపోర్టులో అసలు విషయం బయటపడింది. ఇది ఆత్మహత్య కాదని, గొంతు నులమడం వల్లే చనిపోయిందని తేలింది. దీనిపై పోలీసులు మరింత లోతుగా విచారణ చేసి హత్యగా నిర్ధారణకు వచ్చారు. స్థానికులు దీనిని కులదురహంకార హత్యగా అనుమానిస్తున్నారు. కేసు దర్యాప్తులో ఉందని, యువతి తండ్రి పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు.

పార్లమెంట్ ముందుకు ఫారెస్టు సవరణ బిల్లు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో



పార్లమెంట్ శీతా కాల సమా వేశాల్లో అడవు లపై కార్పొరేట్ పెత్తనం పెంచే అవకాశం ఉందని విమర్శలను ఎదుర్కొంటు న్న అటవీ సంరక్షణ సవరణ బిల్లును ప్రవేశ పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు లోక్‌సభ బులెటిన్ విడుదల చేసింది. మొత్తం 19 బిల్లులు లోక్‌సభ ముందుకు తీసుకురానుంది. వీటిలో 16 కొత్త బిల్లులు, మూడు పాత బిల్లులు ఉన్నాయి. అటవీ సంరక్షణ సవరణ బిల్లు-2022, కోస్టల్ ఆక్వాకల్చర్ అథారిటీ (సవరణ) బిల్లు, నేషనల్ డెంటల్ కమిషన్ బిల్లు, ఓల్డ్ గ్రాంట్ రెగ్యులేషన్ బిల్లు, కంటోన్మెంట్ బిల్లు, నాలుగు రాజ్యాంగ సవరణ బిల్లులతో సహా వివిధ బిల్లులను ఆమోదించాలని కేంద్రం నిర్ణయించింది. ఇప్పటికే ప్రవేశపెట్టిన మూడు బిల్లులు పార్లమెంట్ స్టాండిగ్ కమిటీ, జాయింట్ కమిటీలకు పంపనున్నారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ నెల 7 నుంచి 29 వరకు జరగనున్నాయి.

వేతనాల పతనంతో సామాజిక అశాంతి!

- మధ్య తరగతి ప్రజల కొనుగోలు శక్తిలో క్షీణత
- తక్కువ ఆదాయం కలిగిన వర్గాలపై ప్రభావం
- భారత్‌లోనూ పడిపోయిన వేతనాలు
- అంతర్జాతీయ కార్మిక సంస్థ హెచ్చరిక

న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో పడిపోతున్న వేతనాలపై అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ) ఆందోళనను వ్యక్తం చేసింది. తీవ్రమైన వేతనాల పతనం సామాజిక అశాంతికి దారితీసే అవకాశమున్నదని హెచ్చరించింది. భారత్‌లోనూ కరోనాకు ముందు పరిస్థితుల నుంచి వేతనాల్లో క్షీణత ఉన్నట్టు వివరించింది. ఉక్రెయిన్‌లో యుద్ధపరిస్థితులు, ప్రపంచ ఇంధన సంక్షోభంతో ఏర్పడిన ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధిలో మందగమనం అనేక దేశాల్లో వాస్తవ నెలవారీ వేతనాల్లో తగ్గుదలకు కారణమవుతున్నాయని ఒక నివేదికలో ఐఎల్‌ఓ పేర్కొన్నది. కొనుగోలు శక్తి, వేతనాలపై కోవిడ్-19, ద్రవ్యోల్బణం ప్రభావానికి సంబంధించి 'గ్లోబల్ వేజ్ రిపోర్టు 2022-23'ను ఐఎల్‌ఓ తయారు చేసింది. ఈ నివేదికను జెనీవాలో విడుదల చేశారు.

వాస్తవ వేతన వృద్ధిలో చైనా ఆధిపత్యం

ఐఎల్‌ఓ నివేదిక ప్రకారం.. కరోనా మహమ్మారికి ముందున్న పరిస్థితుల నుంచి భారత్‌లోనూ వేతనాలు పడిపోయాయి. ఈ సంక్షోభం మధ్య తరగతి ప్రజల కొనుగోలు శక్తిని తగ్గిస్తున్నది. ప్రత్యేకంగా తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నది. భారత్‌లో సగటు వాస్తవ వేతన సూచీ కరోనా మహమ్మారి తర్వాత తగ్గుదలను చూసింది. అభివృద్ధి చెందుతున్న జి20 ఆర్థిక వ్యవస్థలలో వాస్తవ వేతన వృద్ధి విషయంలో చైనా తన ఆధిపత్య ర్యాంకింగ్‌ను కొనసాగిస్తున్నది. ఇక్కడ 2022లో నెలవారీ వేతనాలు 2008లోని వాస్తవ విలువకు దాదాపు 2.6 రెట్లు అధికంగా ఉన్నాయని అంచనాలు చూపిస్తున్నాయి. ఒక్క మెక్సికో తప్పితే, అభివృద్ధి చెందుతున్న అన్ని జి 20 దేశాలూ తమ సగటు నెలవారీ వేతనాలు 2008 బేస్‌లైన్ కంటే రియల్ టర్మ్‌లో అధికంగా చూపిస్తున్నాయి.

జి20 దేశాల మధ్య గణనీయమైన అంతరం

జి20 ఆర్థిక వ్యవస్థలలో అధిక వేగవంతమైన వేతన వృద్ధి ఉన్నప్పటికీ.. వాటి సగటు వాస్తవ వేతన స్థాయి అనేది అభివృద్ధి చెందిన జి20 ఆర్థిక వ్యవస్థలతో పోల్చుకుంటే గణనీయమైన అంతరాన్ని కలిగి ఉన్నది. కొనుగోలు శక్తి సమానత్వం ఆధారంగా మారకపు ధరలను ఉపయోగించి అన్ని జి20 దేశాల సగటు వేతనాలను యుఎస్ డాలర్లుగా మార్చితే అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలలో నెలకు 4000 యూఎస్ డాలర్లు (భారత కరెన్సీలో రూ. 3,26,102), అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో నెలకు 1800 యూఎస్ డాలర్ల (రూ. 1,46,745) సాధారణ సగటు వేతనం లభిస్తుంది.

మైనస్‌కు పడిపోయిన ప్రపంచ వేతన వృద్ధి

2022 ప్రథమార్థంలో ప్రపంచవ్యాప్తంగా నెలవారీ వేతనాలు వాస్తవపరంగా మైనస్ 0.9 శాతానికి పడిపోయాయి. వాస్తవ ప్రపంచ వేతన వృద్ధి రుణాత్మకంగా నమోదు కావటం ఈ శతాబ్దంలోనే తొలిసారి కావటం గమనార్హం. అభివృద్ధి మిగతా 5లో

న్యాయవ్యవస్థ స్వతంత్రంగా పనిచేయాలి

అడ్వకేట్ జెఎసి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

న్యాయ వ్యవస్థ స్వతంత్రంగా పనిచేసినప్పుడే కక్షిదారులకు న్యాయం జరుగుతుందని హైకోర్టు అడ్వకేట్ జాయింట్ యాక్షన్ కమిటీ(జెఎసి) పేర్కొంది. హైకోర్టు న్యాయమూర్తుల బదిలీలను నిలిపి వేయాలని కోరుతూ శుక్రవారం అడ్వకేట్ జెఎసి నాయకులు వైకె, జడ శ్రావణ్‌కుమార్, సుంకర రాజేంద్రప్రసాద్, అహమ్మద్ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ డి.రమేష్‌ను బదిలీ చేయడం సరికాదని తెలిపారు. ఈ అంశంపై గవర్నర్, హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను కలిసి వివరించినట్లు తెలిపారు. అడ్వకేట్ జెఎసిగా తాము తెలిపిన అభ్యంతరాలను రాష్ట్రపతికి పంపాలని కోరినట్లు తెలిపారు. ఈ నెల నాలుగున విజయవాడకు రానున్న రాష్ట్రపతికి వినతిపత్రం సమర్పిస్తామని పేర్కొన్నారు. తమ వినతిపై గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ సానుకూలంగా స్పందించారన్నారు. మెజార్టీ హైకోర్టు అడ్వకేట్లు జడ్జీల బదిలీల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని వివరించారు.

గవర్నర్‌తో సిఎస్ భేటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వ ఫలాలు అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రాధాన్యతాంశాలను గుర్తించి వాటి పరిష్కారానికి శ్రద్ధ తీసుకోవాలని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ సిఎస్ జవహర్‌రెడ్డికి సూచించారు. సిఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన జవహర్‌రెడ్డి శుక్రవారం రాజ్‌భవన్లో గవర్నర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సిఎస్ గవర్నర్‌కు వివరించారు. రాష్ట్రపతి హోదాలో తొలిసారిగా రాష్ట్రానికి ద్రౌపదిముర్ము రానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున పౌరసన్మానం ఏర్పాటు చేసినట్లు గవర్నర్ దృష్టికి తీసుకొచ్చారు. మాజీ సిఎస్, కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ సమీర్‌శర్మ కూడా గవర్నర్‌ను కలిశారు. పర్యావరణ సమతుల్యత సాధనలో భాగంగా కాలుష్య నియంత్రణకు మండలి చేపడుతున్న చర్యల గురించి వివరించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

స్టేషన్‌లోనే కానిస్టేబుల్ ఆత్మహత్య

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల మూడవ పట్టణ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రామకృష్ణ ఆత్మహత్య చేసుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం డ్యూటీ మారుతున్న సమయంలో స్టేషన్‌లోనే ఫ్యాన్‌కు ఉరివేసుకోని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనపై పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. ఆత్మహత్య చేసుకునే ముందు పేపర్లో సెల్‌ఫోన్ పాస్‌వర్డ్ నంబర్ రాసిపెట్టినట్లు సమాచారం. ఎస్‌పి కె.రఘువీర్‌రెడ్డి, డిఎస్‌పి మహేశ్వర్‌రెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం డిఎస్‌పి మీడియాతో మాట్లాడుతూ... 2011 బ్యాచ్‌కు చెందిన వై.రామకృష్ణ మూడు నెలల కిందట సంజామల స్టేషన్ నుంచి స్పెషల్ రిక్వెస్ట్ మీద నంద్యాల త్రీ టౌన్ స్టేషన్‌కు వచ్చారని తెలిపారు. ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉందన్నారు. సూసైడ్ నోట్ ఏమి రాయలేదని, సెల్‌ఫోన్ ప్యాటర్న్ గీత గీసినట్లు ఉందని, అందులో ఏమీ లేదన్నారు. ఆత్మహత్య చేసుకోవడానికి వ్యక్తిగత కారణాలా? లేక పని ఒత్తిడా? మరే కారణాలైనా ఉన్నాయా? అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

'ముఖచిత్రం' యూనిట్ సందడి

- పాట, టీజర్ విడుదల

ప్రజాశక్తి - పెనమలూరు (ఎన్‌టిఆర్ జిల్లా)

ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలో 'ముఖచిత్రం' సినిమా యూనిట్ సందడి చేసింది. ముఖచిత్రం సినిమా ఈ నెల 9న థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆ చిత్ర యూనిట్ పెనమలూరు మండలం కానూరులోని విఆర్ సిద్ధార్థ కళాశాలలో విద్యార్థులతో కలిసి సందడి చేసింది. హీరో, హీరోయిన్లు డ్యాన్సులతో యువతను ఉర్రూతలూగించారు. 'కలర్‌ఫోటో' చిత్రానికి కథ, దర్శకత్వం వహించి బెస్ట్‌ఫీచర్ ఫిల్మ్‌గా జాతీయ స్థాయిలో అవార్డు దక్కించుకున్న సందీప్ రాజ్ 'ముఖచిత్రం'కు కూడా కథ, స్క్రీన్‌ప్లే అందించారు. గంగాధర్ దర్శకత్వంలో రూపొందించిన ఈ చిత్రం ప్రమోషన్ టూర్ కార్యక్రమాన్ని సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి ముఖ్యఅతిథిగా హాజరై చిత్రంలోని ఒక పాటను, సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు గంగాధర్ మాట్లాడుతూ విభిన్న కథాంశంతో నిర్మించిన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో హీరో, హీరోయిన్లుగా వికాస్, ఆయిష, ప్రియ నటించినట్లు చెప్పారు. నిర్మాతగా అంగిరేకుల ప్రదీప్, సంగీత దర్శకుడిగా కీరవాణి తనయుడు కాలభైరవ వ్యవహరించారు.

వణికిస్తున్న లంపీ స్కిన్

ఆందోళనలో రైతాంగం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మొన్నటి దాకా కరోనా వైరస్ మనుషులను హడలెత్తించిన తరహాలో ఇప్పుడు ఆవులను లంపీ స్కిన్ హడలెత్తిస్తోంది. ముఖ్యంగా ఆవులు, ఎద్దులకు వ్యాపిస్తున్న ఈ వైరస్‌తో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉత్తర భారతదేశంలో తీవ్రంగా ఉన్న ఈ వ్యాధి రాష్ట్రంలోనూ విజృంభిస్తోంది. దీన్ని కట్టడి చేసేందుకు పశు సంవర్ధకశాఖ అధికారులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. పశువులను కాపాడేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు డైరెక్టర్ అమరేంద్రకుమార్ తెలిపారు. లంపీ స్కిన్‌కు కాప్రి వైరస్ ప్రధాన కారణమని గుర్తించారు. దోమలు, ఇతర కీటకాల ద్వారా ఒక జంతువు నుంచి మరో జంతువుకూ సోకుతోంది. ఈ వైరస్ సోకిన పశువులకు తొలిదశలో శరీరం మొత్తం బుడిపెలు మాదిరి వచ్చి ఆహారం తీసుకోవడం తగ్గించేస్తున్నాయి. జ్వరంతోనూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. అలాగే కళ్లు, ముక్కు నుంచి నీరు కారడం, చర్మంపై గుండ్రటి గడ్డల ఏర్పడుతున్నాయి. రెండోదశలో కాళ్ల నొప్పులతో పశువు సరిగా నడవలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఫ్లోరైడ్ బారిన పడిన ప్రజలకు ఎలాగైతే కాళ్లు వంగుతాయో లంపి స్కిన్ బారిన పడిన పశువుల్లోనూ కాళ్లు ఒంపులు తిరుగుతున్నాయి. ఈ ఏడాది రాష్ట్రంలో శ్రీకాకుళం, విజయనగరం, కాకినాడ, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు, పల్నాడు, సత్యసాయి జిల్లాల్లో లంపి స్కిన్ వ్యాధిని గుర్తించారు. రాష్ట్రంలో 46 లక్షల ఆవులుంటే 788 పశువులకు లంపిస్కిన్ సోకినట్లు అందులో 48 పశువులు మృతి చెందినట్లు పశు సంవర్ధక శాఖ అధికారులు చెబుతున్నారు.

ప్రమాదం లేదు.. టీకాలతో నియంత్రణ

డాక్టర్ ఆర్.అమరేంద్రకుమార్

లంపిస్కిన్ వ్యాధి అంత పెద్దప్రమాదం కాదని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ సంచాలకులు డాక్టర్ ఆర్ అమరేంద్రకుమార్ తెలిపారు. కాప్రి వైరస్‌తో సోకే ఈ వ్యాధి తీవ్రత వారంరోజుల్లో తగ్గిపోతుందని ప్రజాశక్తికి వివరించారు. రాష్ట్రంలో 2019లోనూ ఈ వైరస్ సోకిందని, కానీ ఇప్పుడున్నంత తీవ్రత లేదని అన్నారు. ఉత్తర భారతదేశంలోని గుజరాత్, రాజస్తాన్, ఉత్తరప్రదేశ్‌లో ఈ వ్యాధి ఎక్కువ ప్రమాదకరంగా వుందని రాష్ట్రంలో అంత తీవ్రత లేదని వివరించారు. లంపి స్కిన్ వ్యాధి నియంత్రణ కోసం గోట్‌పాక్స్ వ్యాక్సిన్ వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 71 శాతం ఆవులకు ఈ గోట్ పాక్స్‌వ్యాక్సిన్‌ను వేశామని తెలిపారు. రాష్ట్రంలో లంపిస్కిన్ నియంత్రణలోనే వుందని రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అమరేంద్రకుమార్ తెలిపారు.

4,90,570 టన్నుల ధాన్యం సేకరణ

- రైతు ఖాతాల్లో రూ.266.05 కోట్లు జమ
- రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఎమ్‌డి వీరపాండ్యన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ 2022-23 ఖరీఫ్ సీజన్‌లో శుక్రవారం వరకూ 89,307 మంది రైతుల నుంచి 4,90,570 టన్నుల ధాన్యాన్ని సేకరించిందని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఎమ్‌డి జి. వీరపాండ్యన్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సేకరించిన ధాన్యం విలువ రూ.1001.02కోట్లు కాగా రూ.266.05 కోట్లు రైతుల ఖాతాలో జమచేశామని వివరించారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, తూర్పు గోదావరి, కాకినాడ, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణ, ఎన్‌టిఆర్ జిల్లాల్లో ఈ ఖరీఫ్‌లో సుమారు 29,88,200 టన్నుల ధాన్యాన్ని సేకరించవచ్చని అంచనా వేసి అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. రైతులు సొంతంగా సమకూర్చుకున్న గోనె సంచులకు సంబంధించి రూ.71 వేలు వారి ఖాతాల్లో జమచేసినట్లు పేర్కొన్నారు. మరో రూ.1.16 కోట్ల త్వరలోనే చెల్లించే ఏర్పాటు చేశామని, వీటితోపాటు రూ.82.96 లక్షల హమాలీ ఛార్జీలూ చెల్లిస్తామని పేర్కొన్నారు.

భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన

ఎస్ఎఫ్ఐ ఆలిండియా మహాసభ పోస్టర్ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దేశంలో విద్యారంగం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లపై ఎస్ఎఫ్ఐ ఆలిండియా మహాసభల్లో చర్చించి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేయనున్నారని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు తెలిపారు. ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరగనున్న ఎస్ఎఫ్ఐ అఖిల భారత మహాసభ పోస్టర్‌ను శుక్రవారం బాలోత్సవ భవన్లో లక్ష్మణరావు తదితరులు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థిలోకం అత్యధిక సంఖ్యలో హాజరై మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక జాతీయ విద్యావిధానం పేరుతో మొత్తం విద్యా వ్యవస్థను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేస్తోందని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పినప్పటికీ నేటికీ క్యాలెండర్ విడుదల చేయలేదని పేర్కొన్నారు. స్కూళ్లలో 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయలేదని తెలిపారు. జిఒ నెంబరు 77తో విద్యార్థులకు వసతి దీవెన అందడం లేదని విమర్శించారు. ప్రైవేటు కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఫీజు రీ-ఎంబర్స్‌మెంట్ అందడం లేదన్నారు. విద్యను వ్యాపారీకరణ చేయడంతో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి, మైనార్టీలు, వికలాంగులకు సామాజిక న్యాయం దూరమవుతోందని వివరించారు. స్కూల్ కాంప్లెక్స్ పేరు మీద పరిసర గ్రామాల్లో బస్తీల్లో ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తుందని అన్నారు. పూర్వ ప్రాథమిక విద్య, సెంకడరీ విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తించడం లేదని అన్నారు. నూతన విద్యావిధానంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలను అనుమతిస్తుండటాన్ని ఆయన తప్పుపట్టారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కె.ప్రసన్న కుమార్ మాట్లాడుతూ బైజూస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో నాడు-నేడు పేరుతో పాఠశాలల రంగులు వేయడం, కొత్తగా బాత్‌రూమ్స్, టాయిలెట్స్, ఇతర వసతులు నిర్మించినా పనులు పూర్తి చేయలేదన్నారు. 3,4,5 తరగతులు విలీనం పేరుతో అదే పాఠశాలలను మూత వేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.సోమేశ్వరరావు, సిహెచ్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ అఖిల భారత మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న లక్ష్మణరావు తదితరులు

నిడదవోలు బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

పరిశ్రమలు తరలిపోతుంటే ఉద్యోగాలొస్తాయా..?

- భవిష్యత్తును యువత కాపాడుకోవాలి
- ఉభయగోదావరి జిల్లా పర్యటనలో చంద్రబాబు

ప్రజాశక్తి- నిడదవోలు, రాజమహేంద్రవరం, ఏలూరు ప్రతినిధి

పరిశ్రమలు తరలిపోతుంటే ఉద్యోగాలొస్తాయా..? అని యువతను టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. ఎపికి చెందిన అమర్‌రాజా బ్యాటరీస్ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వెళ్లిపోయిందన్నారు. నాడు తాను తెచ్చిన రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులు పూర్తిగా వచ్చి ఉంటే 30 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేవని పేర్కొన్నారు. భవిష్యత్తును యువత కాపాడుకోవాలన్నారు. 'ఇదేం కర్మ రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉభయగోదావరి జిల్లాల్లో ఆయన పర్యటించారు. పశ్చిమగోదావరి జిల్లా నవాబ్‌పాలెంలో రైతులతో ముఖాముఖి నిర్వహించారు. '34 బస్తాలకు మించి సంచులు ఇవ్వడం లేదు. ధాన్యం కొనడం లేదు, డబ్బులు ఇవ్వడం లేదు. వందకౌంటు రొయ్యలు కిలోరూ.150కి కొనడం లేదు. పౌల్ట్రీ రైతులకు రాయితీలు ఇవ్వడం లేదు' అని పలువురు రైతులు ఈ సందర్భంగా వాపోయారు. చంద్రబాబు మాట్లాడుతూ.. తమ హయాంలో డ్వాక్రా సంఘాల ద్వారా సంచులు ఇవ్వడం, పంటకు ధర కల్పించడం, సకాలంలో డబ్బులు చెల్లించామని అన్నారు. జగన్ ఐరన్ లెగ్‌తో ఆక్వా రంగం మటాష్ అయ్యిందని విమర్శించారు. ఇక్కడ చిల్లర కొట్టు ఉందని, గడపగడపకూ వస్తారని, పట్టుకోండి.. అన్యాయాలు చెప్పండి, నిలదీయండి అని మంత్రి కొట్టు సత్యనారాయణను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అంతకుముందు తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో మహిళలతో ముఖాముఖి, నిడదవోలులో బహిరంగ సభలో మాట్లాడారు. సర్పంచులే చీపుర్లు పట్టి రోడ్లు ఊడ్చే పరిస్థితికి ఈ ప్రభుత్వం తెచ్చిందన్నారు. రాష్ట్రానికి శనిలా పట్టిన జగన్‌ను వదిలించుకోవాలని కోరారు. మాజీ మంత్రులు జవహర్, పీతల సుజాత, ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్యేలు నిమ్మల రామానాయుడు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి తదితరులున్నారు.

హైకోర్టు ఉత్తర్వుల మేరకు నష్టపరిహారం

- వంగలి రైతు సమస్యలపై సిఎంకు ఎపి వ్యవసాయ కార్మిక సంఘం లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం వంగలిలో పెట్రో యూనివర్శిటీ కోసం భూములను కోల్పోయిన పేదలకు హైకోర్టు ఆదేశాల మేరకు నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం కోరింది. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మెయిల్‌ద్వారా వినతిపత్రాన్ని పంపినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి వెంకటేశ్వర్లు శుక్రవారం నాడొక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పేదలకు ఎలాంటి నష్టపరిహారమూ చెల్లించ కుండానే పెట్రో యూనివర్శిటీకి శంకుస్థాపన చేశారని తెలిపారు. నాడు పేదల పేరుతో డిపాజిట్ చేసిన ఆరుకోట్లను బ్యాంకుల నుండి డ్రా చేయకుండా ఇప్పుడు అడ్డుకుంటున్నారని వివరించారు. దిక్కుతోచని పేద రైతులు హైకోర్టును ఆశ్రయిస్తే గౌరవ హైకోర్టు నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. రెండు నెలలు దాటినా హైకోర్టు ఉత్తర్వులు అమలు కావడం లేదని తక్షణం జోక్యం చేసుకొని వంగలి గ్రామ పేదలకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు వివరించారు.

మైనింగ్ ప్రాజెక్టులకు కేంద్రం సాయం

- కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి ఎం.నాగరాజు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఇతర దేశాల నుంచి ఖనిజాలను దిగుమతులు చేసుకోవాల్సిన పరిస్థితులను తగ్గించాలని, దీనికోసం అన్ని రాష్ట్రాల్లో మైనింగ్ పాలసీని పర్యవేక్షించడం కోసం ఆయా రాష్ట్రాలకు ప్రోత్సాహాన్ని అందిస్తోందని కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి ఎం.నాగరాజు పేర్కొన్నారు. విజయవాడ కానూరులోని ఎపిఎండిసి కార్యాలయంలో మైన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ గోపాలకృష్ణ ద్వివేది, మైనింగ్‌శాఖ అధికారులతో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనింగ్‌లో ఎపి పురోగతిని అభినందించారు. సులియారీ, ఝార్కండ్ బొగ్గు గనులకు సంబంధించి కేంద్రం ద్వారా అవరమైన సహకారాన్ని అందేలా చూస్తానని హామీనిచ్చారు. మైనింగ్ రంగంలో కార్పొరేషన్ సాధిస్తున్న ప్రగతిని కేంద్ర అదనపు కార్యదర్శికి ఎంపిఎండిసి విసి అండ్ ఎండి విజి వెంకటరెడ్డి వివరించారు. సులియారీ గని ద్వారా కోల్ ఇండియా, సింగరేణి సరసన ఎపిఎండిసి నిలిచిందని తెలిపారు. కేంద్రం కేటాయించిన మినరల్స్‌పై లీజు ప్రక్రియను పూర్తి చేసి, మైనింగ్ ఆపరేషన్ ప్రారంభించేందుకు చేపట్టిన చర్యలకు కేంద్ర గనులశాఖ నుంచి ప్రోత్సాహకాలను అందుకున్నట్లు తెలిపారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.502 కోట్లు, 2021-22లో రూ.902 కోట్లు ఆదాయాన్ని ఆర్జించామన్నారు. 2022-23కు సంబంధించి గతనెల వరకు రూ.1073 కోట్ల ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. 2024-25 నాటికి రూ.4,250 కోట్ల మేర మైనింగ్ ఆదాయాన్ని ఆర్జించడమే లక్ష్యంగా ఎపిఎండిసి పనిచేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో సంస్థ సలహాదారులు డిఎల్‌ఆర్ ప్రసాద్, కె.నాగేశ్వరరావు, జనరల్ మేనేజర్లు టి.నతానియేల్, ఆళ్ల నాగేశ్వరరెడ్డి, ఎస్‌విసి బోస్, మైన్స్ శాఖ జెడి శ్రీనివాసరావు, డిడి శ్రీనివాసకుమార్, ఎపిఎండిసి డిజిఎంలు సి.లీలా, జి.రాజారమేష్, వి.ఫణికుమార్, విఘ్నేష్‌రెడ్డి, సివిల్ ఇంజనీరు శంభూ ప్రసాద్ పాల్గొన్నారు.

'జయహో బిసి' నినాదం టిడిపిదే

మాజీమంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బిసిల సభకు పేరుపెట్టడానికి జగన్‌కు టిడిపి నినాదం 'జయహో బిసి'నే దిక్కయిందని మాజీమంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర అన్నారు. బిసిల హత్యతో ఎదిగిన జగన్ కుటుంబం బిసిలను ఉద్ధరిస్తుందా అని ప్రశ్నించారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బిసి రిజర్వేషన్లు ఎత్తేసి 16,800 మందికి రాజ్యాధికారం దూరం చేయడం, సబ్‌ప్లాన్ నిధులు రూ.34 వేల కోట్లు దిగమింగడమే వారికి న్యాయం చేయడమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బిసిలంతా జగన్ పాలనలో తమకు ఇదేం కర్మరా అని బోరుమంటున్నారని పేర్కొన్నారు. పదవులన్నీ సొంత సామాజికవర్గానికి కట్టబెట్టి వెనుకబడిన తరగతులకు జగన్ వెన్నుపోటు పొడిచారని మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు ఒక ప్రకటనలో విమర్శించారు. టిడిపి నినాదానికి రంగులు వేసుకుని సభపెట్టడం హాస్యాస్పదమని ఆ పార్టీ ప్రధానకార్యదర్శి చింతకాయల విజయ్ విమర్శించారు. బిసిలు ప్రశ్నించకూడదని అక్రమ కేసులు పెట్టి రాజకీయ కక్ష సాధిస్తున్నారని పేర్కొన్నారు.

మంత్రి జయరాం రాజీనామా చేయాలి : బిటి నాయుడు

ప్రజల భూములు కాజేసిన జయరాం సిగ్గుంటే తన పదవికి రాజీనామా చేయాలని టిడిపి ఎమ్మెల్సీ బిటి నాయుడు డిమాండ్ చేశారు. మంత్రి భూబకాసురుడిలా మారాడనే విషయం సాక్ష్యాధారాలతో సహా బట్టబయలైనా నీతులు చెప్పడం సిగ్గుచేటని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. 2018లో రూ.1,44,000 ఆదాయం ఉన్న మంత్రి కుటుంబ సభ్యులు రెండేళ్లలోనే కోట్ల రూపాయలు ఎలా గడించారని, 16 నెలల్లో 203 ఎకరాలు కొనుగోలు చేయడానికి డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయని నాయుడు ప్రశ్నించారు.

వంశీ అనుచరులను పోలీసులకు అప్పగించాలి : కొమ్మారెడ్డి

సంకల్పసిద్ధి స్కాంలో వంశీ పాత్ర, ప్రమేయం లేకపోతే అనుచరులను పోలీసులకు అప్పగించాలని టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ డిమాండ్ చేశారు. వారిఫోన్ కాల్‌డేటా బహిర్గతం చేయాలని వంశీ ఎందుకు అడగటం లేదని ప్రశ్నించారు. కేసు విచారణలో దొరికిన 10 మొబైల్ ఫోన్ల కాల్‌డేటాను, ఓలుపల్లి రంగా, గుర్రం నాని ఫోన్ కాల్‌డేటాతో సరిపోల్చాలని పోలీసులను కోరారు.

నక్కపల్లి మండలం చందనాడ విసిఐసి కారిడార్లో

డి.ఫారం భూములకు పరిహారం

- ఆన్‌లైన్ లోపాలు సరిచేయాలి
- సిఎంకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విశాఖ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కోసం నక్కపల్లి మండలం చందనాడలో సేకరిస్తున్న డి ఫారం భూములకు పరిహారం చెల్లించాలని, గునుపూడి, బంగారమ్మపేట, కోటవురట్ల గ్రామాలకు చెందిన ఎస్‌సి, బిసిల సాగులో ఉన్న భూముల ఆన్‌లైన్ నమోదులో లోపాలు సరిచేసి, రీసర్వే చేయించి, ప్రభుత్వ పథకాలు అందేలా చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి లేఖ రాశారు. లేఖ పూర్తి వివరాలు...

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం చందనాడ గ్రామానికి చెందిన 26 నిరుపేద దళిత కుటుంబాలకు 1975 సంవత్సరంలో ప్రభుత్వం ల్యాండ్ సీలింగ్ ద్వారా సర్వే నంబర్లు 135/3 నుండి 138/10, 120/1 నుండి 120/3, 65/2 నుండి 65/3లో 43.23 ఎకరాల డి ఫారం భూమిని కేటాయించారు. ఆ భూముల్లో వ్యవసాయం, గుల్లబట్టీలు ఏర్పాటు చేసుకుని సున్నం, ముగ్గు తయారీ తదితరాలపై ఆధారపడి వారంతా జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు సేకరించే భూముల్లో ఈ భూములూ ఉన్నాయి. వారందరికీ ఈ భూమి తప్ప మరొక జీవనాధారం లేదు. పరిహారం కోసం ఆందోళన చేస్తున్న నేపథ్యంలో 2013 భూసేకరణ చట్టప్రకారం పరిహారం ఇవ్వాలని కోరారు.

నక్కపల్లి మండలం గునుపూడి, బంగారమ్మ పేట గ్రామాల్లో సర్వే నంబర్లు 203, 204, 205, 206, 207లో సుమారు 40 ఎకరాలు, కోటఊరట్ల మండలం రాట్నాలపాలెం గ్రామం సర్వే నెంబరు 316లో 70 ఎకరాలు ఆ గ్రామాలకే చెందిన దళిత, బిసి నిరుపేదలకు 1975 సంవత్సరంలోనే ప్రభుత్వం మంజూరు చేసింది. ఇదంతా లోతట్టు భూమి కావడంతో గట్లు మొత్తం పోయాయి. ఆ భూముల హక్కుదార్లుగా అడంగల్‌లో ఈ భూములతో ఏ సంబంధం లేనివారిపేర్లతో ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. దీనివల్ల ప్రభుత్వం నుండి రైతులకు అందాల్సిన ఏ పథకమూ వీరికి అందడం లేదు. దీనిపై జోక్యం చేసుకొని ఆ భూములను సర్వే చేయించి సర్వే నంబర్ల వారీగా రైతులకు అప్పజెప్పాలని కోరారు. అడంగల్‌లో వాస్తవ సాగుదార్ల పేర్లు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

నక్కపల్లి మండలం గునుపూడి గ్రామంలో లక్ష్మీదేవి కొండపై సర్వే నెంబరు 24/10లో సుమారు 125 కుటుంబాలు రెవెన్యూ భూముల్లో జీడితోటలు సాగు చేసుకుని సుమారు 75 సంవత్సరాలుగా జీవిస్తున్నారు. వారికి ఈ భూములు తప్ప మరొక జీవనాధారం లేదు. ఇప్పుడు వీటిని ఫారెస్టు భూములని అధికారులు వేధింపులకు గురిచేస్తున్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని వేధింపులు ఆపాలి. ఆ కుటుంబాలకు పట్టాలు ఇప్పించాలి. ఈ భూముల్లో సాగుచేసుకుంటున్న వారంతా దళిత, వెనుకబడిన తరగతులకు చెందిన నిరుపేదలు. వారి సమస్యలను పరిశీలించి పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరారు.

చంద్రబాబు ప్రచారాన్ని ప్రజలు నమ్మరు : పేర్ని

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ప్రజాదరణ కోల్పోయిన చంద్రబాబునాయుడు అబద్ధాలతో మళ్లీ అధికారంలోకి రావాలని కలలు కంటున్నారని, తమ ప్రభుత్వంపై ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు నమ్మరని మాజీమంత్రి పేర్ని నాని పేర్కొన్నారు. శ్రీకాకుళం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తాను చంపుతానని ఖాయిమోతికోసం కట్టుకథలు చంద్రబాబునాయుడు చెబుతున్నారని చెప్పారు. దీని గురించి మాట్లాడ చంద్రబాబు దీనిగురు రాష్ట్రంలో దీని పై ఉన్నాడో తెలుసుకోవాలని సూచించారు. ప్రజలు చీదరించుకుంటున్నారని, ఇలాగే అబద్ధాలు చెబుతుంటే ప్రజలు తిరగబడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

అంకబాబుపై కేసు కొట్టివేత

ప్రజాశక్తి -అమరావతి

జర్నలిస్ట్ కొల్లు అంకబాబుపై సిఐడి పెట్టిన కేసును హైకోర్టు డిస్మిస్ చేసింది. ఎయిర్‌పోర్టులో బంగారం స్మగ్లింగ్‌కు సిఎంవోలోని ఒక అధికారికి సంబంధం ఉందనే వాట్సాప్ మెసేజ్‌ని ఆయన ఇతరులకు పంపారని సిఐడి కేసు పెట్టింది. వ్యక్తులు, వర్గాల మధ్య వైషమ్యాలు కలిగిస్తున్నార నే సెక్షన్లు కేసుకు వర్తించవని, కేసును కొట్టేయాలని ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై తీర్పు చెప్పింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు శుక్రవారం తీర్పు చెప్పారు.

ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దుపై విచారణ వాయిదా

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడు ఎర్ర గంగిరెడ్డి బెయిలు రద్దు పిటిషన్‌పై విచారణ సుప్రీంకోర్టు వాయిదా వేసింది. వివేకా హత్య కేసులో ఎ1గా ఉన్న ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ సిటి రవికుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. సిబిఐ తరపు న్యాయవాది నటరాజన్ హైకోర్టు బెయిలు మంజూరు చేసిన విషయాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.

అసిస్టెంట్ మేనేజర్ బదిలీ సరికాదు

- ఆర్‌టిసి ఎమ్‌డికి ఎస్‌డబ్ల్యుఎఫ్ వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్ ఆర్‌టిసిలో వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ నాయకుడి స్వార్థ ప్రయోజనాల కోసం నిబంధనలకు విరుద్ధంగా తిరుపతి డిపో అసిస్టెంట్ మేనేజర్‌ను అక్రమ బదిలీ చేశారని, తక్షణం ఈ బదిలీని రద్దు చేయాలని ఎపిపిటిడి(ఆర్‌టిసి) స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కోరింది. ఈ మేరకు ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కె జిలానీభాష, సిహెచ్ సుందరయ్య ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావుకు వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో ఆర్‌టిసి చరిత్రలో ఎప్పుడూ ఇలా వ్యక్తి ప్రయోజనాల కోసం బదిలీ ప్రక్రియ జరగలేదని వివరించారు. అధికార పార్టీకి చెందిన ట్రేడ్ యూనియన్ నాయకుడు చంద్రయ్య కోసం చేసిన బదిలీ సహజన్యాయ సూత్రాలకు భిన్నంగా వుందని తక్షణం రద్దుచేయాలని కోరారు.

ఎన్‌ఆర్ఐ ఆస్పత్రిలో ఇడి సోదాలు

- ఇడి అదుపులో అక్కినేని ఉమెన్స్ హాస్పిటల్ సిఎండి మణి?

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ (గుంటూరు జిల్లా)/ విజయవాడ అర్బన్

గుంటూరు జిల్లా మంగళగిరి మండలం చినకాకానిలోని ఎన్‌ఆర్ఐ ఆసుపత్రిలో శుక్రవారం ఇడి అధికారులు సోదాలు నిర్వహించారు. ఢిల్లీ నుండి వచ్చిన ఇడి అధికారులు నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి రికార్డులను పరిశీలించారు. కోవిడ్ సమయంలో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందిన 1509 మంది వివరాలు నమోదు చేయలేదని, వారికి కంప్యూటర్ రసీదులు కాకుండా మాన్యువల్ రసీదులు, నకిలీ రసీదులు ఇచ్చి రూ.లక్షల్లో వసూలు చేశారని అందిన ఫిర్యాదులపై విచారణ చేస్తున్నారు. కోట్ల రూపాయల గోల్‌మాల్ జరిగినట్లు ఆసుపత్రి యాజమాన్యంపై వచ్చిన ఆరోపణలపై దృష్టి సారించారు. ఉదయం నుంచి రాత్రి వరకు సోదాలు కొనసాగాయి. ఎన్‌ఆర్ఐ ఆస్పత్రి, వైద్య కళాశాల, డైరెక్టరు నివాసాలు, పలువురు న్యాయవాదుల నివాసాల్లో ఏకకాలంలో సోదాలు చేస్తున్నారు. ఎన్‌ఆర్ఐ ఆస్పత్రిలో ఆర్థిక అవకతవకలకు పాల్పడిన ఇద్దరు ఉద్యోగులను గతంలో పోలీసులు అరెస్టు చేశారు. కాగా విజయవాడలోని అక్కినేని ఉమెన్స్ హాస్పిటల్ సిఎండి మణిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఎన్‌ఆర్ఐ మాజీ డైరక్టర్లు నిమ్మగడ్డ ఉపేంద్ర, అక్కినేని మణితో మరికొందరు నిర్వహించిన వ్యవహారాలపై రహస్యంగా విచారిస్తున్నట్టు తెలుస్తోంది. మణి గతంలో ఎన్‌ఆర్ఐ మెడికల్ కళాశాల ఆస్పత్రి డైరెక్టర్‌గా పని చేశారు. విదేశీ పెట్టుబడులు, నిధుల మళ్లింపుపై ఆమెను ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. మెడికల్ కళాశాలకు సంబంధించి యాజమాన్య కోటా సీట్లకు పెద్దఎత్తున డబ్బులు వసూలు చేసినట్లు ఆమెపై ఇడికి ఫిర్యాదు ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఇడి అధికారులు ఆసుపత్రి ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఆసుపత్రిలోకి ఎవరినీ రానివ్వకుండా సిఆర్‌పిఎఫ్ సిబ్బంది మోహరించారు.

సాయిబాబాను విడుదల చేయాలని కోరుతున్న వారిపై ఎబివిపి గూండాల దాడి

న్యూఢిల్లీ : ఢిల్లీ వర్శిటీ ప్రొఫెసర్ జి.ఎన్. సాయిబాబాను విడుదల చేయాలని కోరుతూ నార్త్ కేంపస్ ప్రాంతంలో ప్రచారం చేస్తుండగా, ఎబివిపి సభ్యులు తమపై దాడి చేశారని దాదాపు 36సంఘాల సంయుక్త వేదిక కేంపైన్ అగైనెస్ట్ స్టేట్ రిప్రెషన్' సభ్యులు తెలిపారు. గురువారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. రాళ్లు, లాఠీలు, ఇనుప రాడ్‌లతో వారు దాడి చేశారని, ఐదుగురు సభ్యులు గాయపడ్డారని చెప్పారు.

బిజెపి రెండు నాల్కల ధోరణి

కర్నూలు మేయర్ బివై రామయ్య

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

న్యాయరాజధాని విషయంలో బిజెపి రెండు నాలుకల ధోరణి ప్రదర్శిస్తోందని వైసిపి కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మేయర్ బివై.రామయ్య విమర్శించారు. అమరావతిలో అమరావతికి, కర్నూలులో కర్నూలుకు మద్దతు ఇస్తూ ప్రజలను అయోమయానికి గురిచేస్తోందన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గతంలో కేంద్ర సహాయ మంత్రి పదవిలో ఉండి కర్నూలు జిల్లాకు కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి ఏమీ చేయలేదని, టిడిపి జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్‌కు పార్టీ గుర్తు, జెండా, ఎజెండా ఆయనకే తెలియదని, అసలు టిడిపి ఆఫీస్ నుంచి వచ్చినవే మాట్లాడతారని ఎద్దేవా చేశారు. ఈ నెల 5న ఎస్‌టిబిసి క్రీడా మైదానంలో జెఎసి ఆధ్వర్యంలో జరగనున్న సీమ గర్జనకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. వైసిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మద్దయ్య, కర్నూలు నగర అధ్యక్షుడు సి.సత్యనారాయణమ్మ, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-తాడిమర్రి (సత్యసాయి)

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన శ్రీసత్యసాయి జిల్లా తాడిమర్రి మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబసభ్యుల వివరాల మేరకు..నార్సింపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు (64)కు 15 ఎకరాల సొంత పొలం ఉంది. వర్షాధార పంటలుగా వేరుశనగ, కందితో పాటు చీని తోటలను సాగు చేశారు. పంటల సాగు, కుటుంబ అవసరాల నిమిత్తం రూ. 40 లక్షల వరకు అప్పులు చేశారు. ఐదేళ్లుగా పంట చేతికందకపోవడంతో అప్పులకు వడ్డీల భారం అధికమైంది. అప్పు తీరే దారి లేకపోవడం, రుణదాతల ఒత్తిడి అధికమవ్వడంతో ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతానికి ఏనుగు మృతి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం (చిత్తూరు జిల్లా)

ట్రాన్స్‌ఫార్మర్ తగిలి విద్యుదాఘాతంతో ఏనుగు మతి చెందిన సంఘటన శుక్రవారం చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలో చోటు చేసుకుంది. అటవీ అధికారులు తెలిపిన వివరాల మేరకు.. మొగిలివారిపల్లి గ్రామ సమీపంలోని కుంటపెల్ల అటవీప్రాంతంలో ఒంటరిగా మగ ఏనుగు సంచరిస్తూ విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందింది. డిఎఫ్ఒ చైతన్యకుమార్‌రెడ్డి, తహసీల్దారు బెన్‌రాజ్, రేంజర్లు బాలకృష్ణ, నమిఅల్లా, సర్పంచ్ శ్రీనివాసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఏనుగుకు శనివారం పోస్టు మార్టం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

పౌరసరఫరాల శాఖలో భారీగా ఖాళీలు

- ప్రధాన కార్యాలయం, జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి
- పథకాల అమలు కష్టమంటున్న అధికారులు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన పౌర సరఫరాల శాఖను ఉద్యోగుల కొరత వేధిస్తోంది. ప్రధానంగా శాఖపై అవగాహన ఉండాల్సిన రెగ్యులర్ ఉద్యోగులు లేకపోవడం వల్ల దైనందిన కార్యకలాపాలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. తక్షణమే ఉద్యోగాల భర్తీకి అనుమతి ఇవ్వాలని ఆ శాఖ అధికారులు ఆర్థిక శాఖకు లేఖరాశారు.

ఇదే సమయంలో ఉద్యోగుల లేమి వల్ల కలుగుతున్న ఇబ్బందులను కూడా ఆ లేఖలో వివరించారు. అలాగే ఆర్థిక, గణాంకాలు చూసే అధికారుల లేమి మరింత వేధిస్తోందని ఆ శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు.

రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరగకముందు ఆర్థిక, గణాంకాల రంగానికి సంబంధించి 170 పోస్టులు ఉండగా, ప్రస్తుతం 167 పోస్టులు ఉన్నాయి. ఇందులో 33 పోస్టులు మాత్రమే రెగ్యులర్ ఉద్యోగులతో ఉండగా, మిగిలిన 134 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ పోస్టుల్లో కూడా రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో 20 ఖాళీలు ఉండగా, మిగిలిన 110 జిల్లా కార్యాలయాల్లో ఉన్నట్లు సమాచారం. మొత్తం ఖాళీలు ఉన్న పోస్టుల్లో అక్కౌంటెంట్ పోస్టుల ఖాళీలే అధికంగా ఉన్నాయి. ఖాళీల వల్ల నగదు నిర్వహణ, స్టాక్ మేనేజ్‌మెంట్, సబ్సిడీలు, ఆడిట్ నిర్వహణ వంటి అంశాల్లో సమస్యలు నెలకొంటున్నట్లు వివరించారు. ఆ శాఖ ఎక్కువగా బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవడం, వాటికి సబ్సిడీలు, ధాన్యం కొనుగోలు వంటి కీలక రంగాలో చెల్లించాల్సి వస్తుంది.

ప్రస్తుతం ఈ పద్దులను సమర్థవంతంగా నిర్వహించలేకపోతున్నట్లు చెబుతున్నారు. తక్షణమే ఒక చీఫ్ ఆడిట్ ఆఫీసర్, ఒక చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్, ఒక ఆడిట్ మేనేజర్లను ప్రధాన కార్యాలయంలో నియమించాలని ఆ శాఖ కోరుతోంది. జిల్లా కార్యాలయాల్లో 60 గ్రేడ్-1 అక్కౌంటెంట్లను, 33 గ్రేడ్-2, 28 గ్రేడ్-3 అక్కౌంటెంట్లను నియమించేందుకు అనుమతివ్వాలని ఆ శాఖ కోరుతోంది.

PUBLIC NOTICE

"IFFCO-MC Crop Science Private Limited ("**Plaintiff Company**") instituted a civil case titled as "IFFCO-MC Crop Science Private Limited vs **Nagarjuna Traders**" bearing case number CS SCJ No. 289/2022 against **Nagarjuna Traders**,on 10.03.2022, before Mr. Santosh Kumar Singh, Hon'ble Senior Civil Judge, Saket District Courts (South District), New Delhi ("**Hon'ble District Court**").

In this case, the Plaintiff Company seeks recovery of an amount of Rupees One Lakh Forty-Two Thousand Five Hundred and Eighty-Nine Only (INR 1,42,589) from Nagarjuna Traders.

In its order dated 15.11.2022, the Hon'ble District Court has summoned Nagarjuna Traders, on the next date of hearing i.e., 16.01.2023. Therefore, Nagarjuna Traders, through its authorized representative, is required to be present in-person or through its pleader before the Hon'ble District Court at 10:00 AM on 16.01.2023.

The last known address of Nagarjuna Traders, is 2-69/2, Gudivada Road, Appanaveedu, West Godavari, Andhra Pradesh – 521105.

In case of failure to comply with the above directions, the Hon'ble District Court may forfeit the right of Nagarjuna Traders, to present its defense(s), if any, before the Hon'ble District Court or may even pass an ex-parte judgment against Nagarjuna Traders and in favor of the Plaintiff Company.

This publication is made under the direction(s) and order(s) of the Hon'ble Saket District Courts, New Delhi."

Should you have any queries in this regard please contact us.

Sd/-
JAIN & SAIGAL, LAW OFFICES

(Advocates on behalf of IFFCO MC Crop Science Private Limited)
Office: A-12, Basement, Jangpura Extension,New Delhi - 110014
M: +91 940-722-3688 E: shubhamsaigal@jslaw.in

బాబు, నారాయణల రిట్లపై 24న విచారణ

ప్రజాశక్తి -అమరావతి

అమరావతి రాజధాని అసైన్డ్ భూముల వ్యవహారంలో మాజీ సిఎం, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి పి.నారాయణలపై సిఐడి నమోదు చేసిన కేసును కొట్టేయాలని వారు దాఖలు చేసిన రిట్లను జనవరి 24న విచారిస్తామని హైకోర్టు ప్రకటించింది. సిఐడి కేసులపై స్టే ఉందని, దర్యాప్తు ఆగిపోయిందని, కేసుల విచారణ చేపట్టాలని ఆ సంస్థ తరపున అదనపు ఏజీ పి.సుధాకర్‌రెడ్డి కోరారు. అత్యవసరంగా విచారణ చేయాలని కోరారు. గత 4 ఏళ్లుగా స్టేలతో ఉన్న కేసులు చాలానే ఉన్నాయని హైకోర్టు గుర్తు చేసింది. పిటిషనర్లు ఇద్దరి తరపున సుప్రీంకోర్టు సీనియర్ అడ్వొకేట్ సిద్ధార్ధ లూథ్రా వాదించేందుకు వస్తారని లాయర్ పోసాని వెంకటేశ్వర్లు చెప్పారు. దీంతో విచారణ జనవరి 24న చేపడతామని జస్టిస్ కె. శ్రీనివాసరెడ్డి శుక్రవారం ప్రకటించారు. అమరావతిని రాజధానిగా చేస్తారని ముందుగా తెలుసుకున్న పాలక ప్రముఖులు పేదల నుంచి అసైన్డ్ భూములను కారుచౌకగా కొనుగోలు చేశారని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఫిర్యాదు ఆధారంగా సిఐడి పెట్టిన కేసులను చంద్రబాబు, నారాయణ గతంలో హైకోర్టులో సవాల్ చేశారు. గత ఏడాది నుంచి ఆ కేసులపై హైకోర్టు స్టే ఉంది.

ప్రత్తిపాడులో ఘోర రోడ్డు ప్రమాదం

- నలుగురు దుర్మరణం

ప్రజాశక్తి - ఏలేశ్వరం (కాకినాడ జిల్లా)

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో నలుగురు దుర్మరణం చెందారు. వీరిలో ముగ్గురు సజీవ దహనమయ్యారు. ప్రత్తిపాడు సిఐ కిషోర్‌బాబు తెలిపిన వివరాల మేరకు... రాజమహేంద్రవరం నుంచి కత్తిపూడి వైపు వెళ్తున్న ఇసుక లారీ అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో ధర్మవరం పెట్రోల్ బంకు వద్ద టైరు పేలి అదుపుతప్పింది. డివైడర్‌పై నుంచి అవతలవైపునకు దూసుకెళ్లి ఎదురుగా వస్తున్న కంటైనర్‌ను ఢీకొంది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ మంటల్లో రెండు లారీల్లో ఉన్న ఇద్దరు డ్రైవర్లు, ఇద్దరు క్లీనర్లు చిక్కుకున్నారు. పెట్రోల్ బంకులో పనిచేసే వ్యక్తి సమాచారం అందించడంతో ప్రత్తిపాడు ఎస్ఐ కె సుధాకర్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే ముగ్గురు అగ్నికి ఆహుతయ్యారు. మరో వ్యక్తిని ప్రత్తిపాడు ఆసుపత్రికి తరలిస్తుండగా పరిస్థితి విషమించి మార్గం మధ్యలోనే మృతి చెందాడు. మృతుల్లో ఒకరు ఉత్తరప్రదేశ్‌కు చెందిన వినోద్‌కుమార్ యాదవ్(29)గా గుర్తించారు. మిగిలిన ముగ్గురి మృతదేహాలు పూర్తిగా కాలిపోవడంతో గుర్తు తెలియలేదని సిఐ తెలిపారు. లారీ నెంబర్ల ఆధారంగా వివరాలు సేకరిస్తున్నామన్నారు. పెట్రోల్ బంకులోని సిసి టివి పుటేజీ ఆధారంగా దర్యాప్తు చేపట్టామని తెలిపారు. ప్రమాద సమయంలో పెద్ద శబ్దం వచ్చిందని బంకులోని సిబ్బంది చెప్పారన్నారు. ఇసుకలారీ టైరు పేలడంతో ఈ శబ్దం వచ్చినట్టు ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రత్తిపాడు ఆసుపత్రికి తరలించామని పేర్కొన్నారు.

మార్కెట్ల వరుస లాభాలకు బ్రేక్

- సెన్సెక్స్‌కు

416 పాయింట్ల నష్టం

ముంబయి : వరుసగా ఎనిమిది రోజులు లాభాల్లో సాగిన దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాలను చవి చూశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలతో ఉదయం నుంచే నష్టాలను ఎదుర్కొన్నాయి. తుదకు బిఎస్ఇ సెన్సెక్స్ 415 పాయింట్లు కోల్పోయి 62,869కి పడిపోయింది. ఇదే బాటలో ఎన్ఎస్ఇ నిఫ్టీ 117 పాయింట్లు తగ్గి 18,696 వద్ద ముగిసింది. వరుస లాభాల నేపథ్యంలో గరిష్టాల వద్ద మదుపర్లు లాభాలను స్వీకరించారని నిపుణులు పేర్కొన్నారు. ఆటో, బ్యాంకింగ్ వంటి కీలక రంగాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.

మారుతి కార్ల ధరల పెంపు

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి తన వాహన ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. కొత్త ఏడాది జనవరి నుంచి మోడళ్ల వారీగా పెంపు ఉండబోతోందని.. అయితే అది ఎంత మొత్తం అనేది మాత్రం వెల్లడించలేదు. ఇంతక్రితం గడిచిన ఏప్రిల్‌లో ఎక్స్‌షోరూమ్ ధరపై 1.3 శాతం మేర ధరలను పెంచింది. ద్రవ్యోల్బణం, ముడి సరుకుల ధరల్లో పెరుగుదల, నియంత్రణ ప్రమాణాల నేపథ్యంలో తాజాగా ధరలు పెంచాల్సి వస్తోందని తెలిపింది.

టెస్లా నుంచి ఇవి ట్రక్

వాషింగ్టన్ : ఎలన్ మస్క్‌కు చెందిన ప్రముఖ విద్యుత్ వాహనాల తయారీ కంపెనీ టెస్లా కొత్తగా ఇవి ట్రక్‌ను విడుదల చేసింది. ఆ కంపెనీ తొలి ఇవి ట్రక్‌ను శీతల పానియాల కంపెనీ పెప్సీకోకి అందించింది. ఈ ట్రక్ ఒక్క సారి ఛార్జ్ చేస్తే 800 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుందని ఆ కంపెనీ వెల్లడించింది. ఈ 100 ట్రక్కులను 2021లోనే పెప్సీకోకు అందించాల్సి ఉండగా.. కరోనా వల్ల ఆలస్యం అయ్యిందని టెస్లా వర్గాలు తెలిపాయి. ఈ వాహనం ధర 1,50,000 డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.1.21 కోట్లు)గా ఉండొచ్చని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

తెలంగాణలో రూ.9,500 కోట్ల పెట్టుబడులు

హైదరాబాద్ : తిరుపతి ప్రధాన కేంద్రంగా పని చేస్తోన్న ప్రముఖ బ్యాటరీ ఉత్పత్తుల కంపెనీ అమర రాజా గ్రూపు తెలంగాణ రాష్ట్రంలో భారీ పెట్టుబడులను ప్రకటించింది. రాష్ట్రంలో లిథియం ఐయాన్ గిగా ఫ్యాక్టరీని నెలకొల్పడానికి ముందుకు వచ్చింది. మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లిలో ఈ విద్యుత్ వాహనాల బ్యాటరీల తయారీ యూనిట్‌ను నెలకొల్పడానికి వీలుగా శుక్రవారం హైదరాబాద్‌లో అమరరాజా సంస్థ, తెలంగాణ ప్రభుత్వం ప్రతినిధుల మధ్య కీలక అవగాహన ఒప్పందం కుదిరింది. వచ్చే పదేళ్లలో రాష్ట్రంలో రూ. 9,500 కోట్ల పెట్టుబడులు పెట్టడంతో పాటు 4,500 మందికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు అమరరాజా గ్రూప్ వెల్లడించింది. ఈ ఒప్పంద కార్యక్రమంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్, అమరరాజా గ్రూప్ ఛైర్మన్, ఎండి గల్లా జయదేవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ.. అమరరాజా గ్రూపు నూతన యూనిట్ రాష్ట్రానికి వచ్చిన మరో భారీ పెట్టుబడి అని పేర్కొన్నారు. ఇచ్చిన హామీ మేరకు లిథియం ఐయాన్ సెల్ తయారీ కేంద్రం ఏర్పాటులో పెట్టుబడులకు ముందుకు వచ్చిన అమరరాజాకు శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. దాదాపు రూ.9,500 కోట్ల పెట్టుబడులు పెట్టడం గొప్ప విషయమన్నారు. పెట్టుబడులకు వీలుగా పారిశ్రామిక వేత్తలకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామన్నారు. గల్లా జయదేవ్ మాట్లాడుతూ.. ఇవి బ్యాటరీలకు పెరుగుతున్న డిమాండ్‌ను చేరుకోవడానికి నూతన ప్లాంట్ దోహదం చేయనుందన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టే విషయాన్ని ఆలోచించాలని అమరరాజా సంస్థను రాష్ట్ర ప్రభుత్వం గతంలో కోరిందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత మా సంస్థ పెట్టుబడులన్నీ ఆంధ్రప్రదేశ్‌కే పరిమితమయ్యాయని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్‌లో విద్యుత్ వాహనాలకు డిమాండ్ పెరుగుతుందన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిరసనను ఉద్దేశించి మాట్లాడుతున్న కె.ప్రభాకర్‌రెడ్డి

బిజెపి దౌర్జన్యాలను ప్రతిఘటించండి

- కలెక్టరేట్ ఎదుట నిరసన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

త్వరలో త్రిపురలో జరగనున్న ఎన్నికల్లో ప్రతిపక్ష సిపిఎంను ఎదుర్కోలేక బిజెపి దాడులకు పాల్పడుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. సిపిఎం కార్యకర్తలు, నాయకులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి అనుసరిస్తోన్న దౌర్జన్య కాండను ప్రతి ఒక్కరు ప్రతిఘటించాలని కోరారు. త్రిపురలో సిపిఎం నాయకులు, కార్యకర్తలపై జరిగిన దాడిని నిరసిస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ ఎదుట శుక్రవారం నిరసన తెలిపారు. నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన నిరసనలో కె.ప్రభాకరరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కెవి నారాయణ మాట్లాడారు. అప్రజాస్వామిక పద్ధతిలో, ప్రజాధనం లూటీ చేసి, మతోన్మాదాన్ని రెచ్చగొట్టి 2018 త్రిపురలో బిజెపి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. అధికార దర్పంతో సిపిఎం కార్యాలయాలపై బిజెపి దాడులకు పూనుకుంటుందన్నారు. స్థానిక నాయకులు షాహిద్ మియా, కార్యకర్తను బిజెపి హత్య చేసిందని తెలిపారు. ఎమ్మెల్యే భానులాల్ సాహుపై కూడా దాడి చేశారన్నారు. ఇప్పటికైనా బిజెపి తన వైఖరిని మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి.రాముడు మాట్లాడారు. సిపిఎం నాయకులు సుభాన్, విజయ్, సాయిబాబా పాల్గొన్నారు.

పే అండ్ ప్లే విధానాన్ని రద్దు చేయాలని సంతకాల సేకరణ

ప్రజాశక్తి-నెల్లూరు

క్రీడా మైదానాల ప్రైవేటీకరణను ఆపాలని, పే అండ్ ప్లే విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. క్రీడాకారులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేసి ప్రభుత్వానికి తమ వ్యతిరేకతను తెలియజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నెల్లూరు రూరల్ కమిటీ కార్యదర్శి కోటేశ్వరరావు మాట్లాడారు. ప్రభుత్వ క్రీడా మైదానాలను పే అండ్ ప్లే విధానంలో లీజుకివ్వడం దారుణమన్నారు. దీని వల్ల క్రీడాకారులు క్రీడలకు దూరమవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రూరల్ కమిటీ అధ్యక్షులు వి. శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు దేవ తాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

"IFFCO-MC Crop Science Private Limited ("**Plaintiff Company**") instituted a civil case titled as "IFFCO-MC Crop Science Private Limited vs Omkeswara Fertilizers & Pesticides, Bandi Atmakur" bearing case number CS SCJ No. 290/2022 against **Omkeswara Fertilizers & Pesticides**, Bandi Atmakur, on 10.03.2022, before Mr. Santosh Kumar Singh, Hon'ble Senior Civil Judge, Saket District Courts (South District), New Delhi ("**Hon'ble District Court**").

In this case, the Plaintiff Company seeks recovery of an amount of Rupees One Lakh Thirty-Three Thousand Four Hundred and One Only (INR 1,33,401) from Omkeswara Fertilizers & Pesticides, Bandi Atmakur.

In its order dated 15.11.2022, the Hon'ble District Court has summoned Omkeswara Fertilizers & Pesticides, Bandi Atmakur, on the next date of hearing i.e., 16.01.2023. Therefore, Omkeswara Fertilizers & Pesticides, Bandi Atmakur, through its authorized representative, is required to be present in-person or through its pleader before the Hon'ble District Court at 10:00 AM on 16.01.2023. The last known address of Omkeswara Fertilizers & Pesticides, Bandi Atmakur, is Shop No. 9-3-122-2, Survey No. 488/1, Nandyal Atmakur Road, Bandi Atmakur, Kurnool, Andhra Pradesh – 518523.

In case of failure to comply with the above directions, the Hon'ble District Court may forfeit the right of Omkeswara Fertilizers & Pesticides, Bandi Atmakur, to present its defense(s), if any, before the Hon'ble District Court or may even pass an ex-parte judgment against Omkeswara Fertilizers & Pesticides, Bandi Atmakur and in favor of the Plaintiff Company. This publication is made under the direction(s) and order(s) of the Hon'ble Saket District Courts, New Delhi."

Should you have any queries in this regard please contact us.

Sd/-
JAIN & SAIGAL, LAW OFFICES

(Advocates on behalf of IFFCO MC Crop Science Private Limited)
Office: A-12, Basement, Jangpura Extension,New Delhi - 110014
M: +91 940-722-3688 E: shubhamsaigal@jslaw.in

భీమవరంలో సిఐటియు రాష్ట్ర మహాసభ

- జనవరి 2, 3, 4 తేదీల్లో నిర్వహణ
- హాజరుకానున్న కేరళ సిఎం
- ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు, ఎమ్మెల్సీ సాబ్జీ

ప్రజాశక్తి - భీమవరం

వచ్చే జనవరి 2, 3, 4 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరగనున్న సిఐటియు 16వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు, ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ కోరారు. దీనిలో భాగంగా జనవరి రెండున 70 వేల మందితో పట్టణంలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కార్మికులు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, స్కీమ్ వర్కర్లు, ఉద్యోగ, ఉపాధ్యాయులతోపాటు అనేక రంగాల్లో పని చేస్తున్న వారి సమస్యల పరిష్కారానికి సిఐటియు కృషి చేస్తోందన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక కార్మికులకు కనీస వేతనం కరువైందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి హక్కులను హరించేలా లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టి మూడున్నరేళ్లు గడుస్తున్నప్పటికీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. ఆక్వా, వ్యవసాయ, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు సంక్షోభంలో ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన పోరాటాలపై మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని చెప్పారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌తోపాటు జాతీయ, రాష్ట్ర నేతలు హాజరుకానున్నారని చెప్పారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. కార్పొరేట్లకు అనుకూలంగా.. కార్మికులకు వ్యతిరేకంగా కేంద్రంలో బిజెపి విధానాలున్నాయని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని పోరాడుతుంటే నిర్బంధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహాసభ నేపథ్యంలో నిర్వహించనున్న భారీ ప్రదర్శన, బహిరంగ సభకు ముందు ఐదు రోజులపాటు పట్టణంలో సాంస్కృతిక కార్యక్రమాలు, సెమినార్లు, కళారూపాల ప్రదర్శన నిర్వహించనున్నామని తెలిపారు. మహాసభ ఆహ్వాన సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్ మాట్లాడుతూ మహాసభ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. సమావేశంలో ఆహ్వాన సంఘం కోశాధికారి బి.వాసుదేవరావు పాల్గొన్నారు.

చింతామణి వివాదంపై కమిటీ

ప్రభుత్వానికి హైకోర్టు సూచన

ప్రజాశక్తి -అమరావతి

చింతామణి నాటక ప్రదర్శనను నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని సవాల్ చేసిన కేసును శుక్రవారం జస్టిస్ ఎవి శేషసాయి, జస్టిస్ డివి రమణలతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. ఈ వివాదంపై అభ్యంతరాలు చెప్పే వాళ్ల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వాటిని పరిష్కరించేందుకు వీలుగా ప్రభుత్వం ఒక కమిటీ ఏర్పాటు చేయాలని సూచన చేసింది. రచయితలు, కళాకారులు తదితరులతో కమిటీ వేయాలని సలహా ఇచ్చింది. విచారణను డిసెంబర్ 8కి వాయిదా వేసింది. సుబ్బిశెట్టి పాత్ర ద్వారా ఆర్యవైశ్యులను కించపరిచేలా డైలాగ్స్ ఉన్నాయని, నాటకాన్ని నిషేధించాలని కోరుతూ వచ్చిన వినతిపత్రాలపై ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకుంది. నాటక ప్రదర్శనను రద్దు చేయడాన్ని నర్సాపురం ఎంపీ కె.రఘునామకృష్ణంరాజు, కళాకారుడు త్రినాథ్‌లు వేర్వేరుగా పిల్స్ వేశారు. ఈ సమస్యకు వీలైనంత త్వరగా పరిష్కారాన్ని కనుగొనాలని సూచన చేసిన హైకోర్టు, కమిటీ ఏర్పాటుపై ప్రభుత్వ వైఖరి చెప్పాలని ఆదేశించింది.

Heritage FINLEASE హెరిటేజ్ ఫిన్‌లీజ్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం చిరునామా : 6-3-541/సి, 4వ అంతస్తు, ఇర్రం మంజిల్ కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500082

ముందస్తు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(5) & 8(6) క్రింద ఈ దిగువ వారికి ప్రకటన **(1) మెసర్స్ అనిల్ కన్‌స్ట్రక్షన్స్, ప్రొప్రయిటర్, శ్రీ మంతెన అనిల్ చక్రవర్తి,** డోర్ నెం. 7-1-282/సి/1/21, శ్రీరామ్‌నగర్ కాలనీ, ఎస్‌ఆర్ నగర్, బల్కంపేట, హైదరాబాద్, తెలంగాణ-500018. **(2) శ్రీ మంతెన అనిల్ చక్రవర్తి,** తండ్రి గాంధీరాజు మంతెన, R/o 7-1-2 మరియు 3/ఎజి-19, శాంతిబాగ్, కంట్రీ క్లబ్ ఎదురుగా, బేగంపేట, హైదరాబాద్-500016.

డియర్ సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 3 తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ హెరిటేజ్ ఫిన్‌లీజ్ బ్రాంచ్, ఇర్రం మంజిల్ కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500082 యొక్క అధీకృత అధికారి సదరు ప్రకటన స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా **20-06-2022 నాటికి రూ॥ 64,74,910/- (అక్షరముల అరవై నాలుగు లక్షల డెబ్బై నాలుగు వేల తొమ్మిది వందల పది రూపాయలు మాత్రమే) మరియు 21-06-2022** నుండి వర్తింపుతో కాంట్రాక్చువల్ రేట్ వంతున తదుపరి వడ్డీ మరియు దానిపై ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు డిమాండ్ చేస్తూ 03-06-2022 తేదిన డిమాండ్ నోటీస్ జారీచేసినారు.

సదరు నోటీస్‌లో డిమాండ్ నోటీస్‌లో తెలిపిన మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనందున, సదరు చట్టంలోని రూల్ 8(1)తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ తనఖాపెట్టిన ఆస్తులను (దిగువ షెడ్యూలు ఆస్తిలో తెలియజేయబడింది) హెరిటేజ్ ఫిన్‌లీజ్ బ్రాంచ్, ఇర్రం మంజిల్ కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి 28-10-2022న స్వాధీనం చేసుకున్నారు. సదరు చట్టంలోని రూల్ 8(2) క్రింద అవసరమైన విధంగా 01-11-2022న ప్రజాశక్తి (తెలుగు) మరియు ది ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ ఇంగ్లీష్ వార్తాపత్రికలో సదరు స్వాధీనతా ప్రకటన ప్రచురించబడినది.

దిగువ షెడ్యూలులో మరింత పూర్తిగా మరియు స్పష్టంగా వివరించబడిన బ్యాంక్‌కు చార్జ్ చేసిన / తనఖా పెట్టిన సెక్యూర్డ్ ఆస్తులు ఈ ప్రకటన తేది నుండి 30 రోజుల తర్వాత ఏ తేదీన అయినా బహిరంగ ఇ-వేలం ద్వారా విక్రయించబడతాయని గమనించగలరు. ఇ-వేలం ద్వారా ఆస్తులు వేలం వేయుటకు కంపెనీ నిర్ణయించుకున్నప్పుడు మీకు ప్రత్యేకంగా బహిరంగ ఇ-వేలం అమ్మకం ప్రకటన పంపబడుతుంది. అందువలన మొత్తం బకాయిలు చెల్లించవలసిందిగా, మీ ఆస్తులను విడిపించుకొనవలసిందిగా మిమ్మల్ని మరొక్కసారి కోరడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సమయం ఉన్నందున చట్టంలోని సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించాల్సిందిగా ఋణగ్రహీత /హామీదారును కోరుచున్నారు. అవి దిగువ పేర్కొనబడినవి. సెక్యూర్డ్ క్రెడిటార్ బకాయి మొత్తాలను అతనిచే భరించబడిన అన్ని వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులు కలుపుకొని, సెక్యూర్డ్ అసెట్స్ లీజ్, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపంలో బదిలీ కొరకు ప్రైవేట్ ట్రీటీ లేదా బహిరంగంగా కొటేషన్లు లేదా టెండరు లేదా బహిరంగ వేలం కొరకు ప్రకటన ప్రచురణ తేదీలోగా ఏ సమయంలోనైనా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలెను.

(i) సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా సెక్యూర్డ్ ఆస్తులు లీజ్ అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపంలో బదిలీ చేయబడవు మరియు **(ii)** ఈ సబ్ సెక్షన్ క్రింద సదరు మొత్తం చెల్లించుటకు ముందు ఆస్తులు లీజ్ లేదా అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపంలో బదిలీ కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా ఏదేని చర్య తీసుకొనబడితే, సెక్యూర్డ్ అసెట్స్ లీజ్ లేదా అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపంలో బదిలీ కొరకు సదరు సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా ఎటువంటి తదుపరి చర్య తీసుకొనబడదు.

ఆస్తి షెడ్యూలు : ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, (ఎస్‌ఆర్ఓ పొన్నూరు), ఖాజీపాలెం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, పిట్లలవానిపాలెం మండలం, డివిజన్ నెం. 300/9, రెసిడెన్షియల్ ఖాళీ ప్లాట్ దస్తావేజు నెం.2277/2021, డోర్ నెం. 4-40 కలిగిన 291.33 చ॥గ॥లు శ్రీ మంతెన అనీల్ చక్రవర్తి గారికి చెందినది, రిజిస్టర్డు దస్తావేజు నెం. 2277/2021, **హద్దులు :** తూర్పు : కూసంపూడి రామరాజు గారి ఆస్తి, పడమర : పంచాయితీ సిసి రోడ్, ఉత్తరం : గంజిరాజు రామరాజు గారి ఆస్తి, దక్షిణం : శ్రీమతి ఎట్టల వీరమ్మ గారి ఆస్తి.

తేది. : 21-11-2022
ప్రదేశం : హైదరాబాద్

అధీకృత అధికారి
హెరిటేజ్ ఫిన్‌లీజ్ లిమిటెడ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

लक्ष्मी / यूनियन बैंक ऑफ इंडिया — आन्ध्रा / कार्पोरेशन

లక్ష్మీపురం బ్రాంచి, 80 అ॥ రోడ్డు, లక్ష్మీపురం, గుంటూరు. ✆ 0863-2241835

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కొరకు 2002 నాటి చట్టం 54 లోని సెక్షన్ 13(2) క్రింద ఇవ్వబడిన నోటీసు - **డిమాండ్ నోటీసు** తేది: 01-11-2022

I.ఋణగ్రహీత(లు): **1) యూనిట్: మెస్సర్స్ బ్రాండ్స్ మాడ్యులర్ కిచెన్స్ & ఫైబ్‌లైన్స్,** 6-14-35/డి, 14/1, అరండల్‌పేట, గుంటూరు-522002. **గోడౌన్: మెస్సర్స్ బ్రాండ్స్ మాడ్యులర్ కిచెన్స్ & ఫైబ్‌లైన్స్,** 7-11-204, 5వ లైను, కాకుమానువారితోట, డొంకరోడ్డు, గుంటూరు.

II.పార్ట్‌నర్స్: **1) చల్లగుండ్ల భూపాల్, తండ్రి: భాస్కరరావు,** హెచ్.నెం.4-5-49/37డి, సాయిబాబా రోడ్డు, వార్డు 34, గుంటూరు. **2) గరికపాటి అమనేష్, తండ్రి: జివి చౌదరి, ఎ)** 4-24-8, ఫ్లాట్ నెం.S1, ముత్యాలరెడ్డి నగర్, 8వ లైను, గుంటూరు. **బి)** ఫ్లాట్ నెం.301, ప్లాట్ నెం.90, ఫేజ్ II, ధర్మారెడ్డి నగర్, హైదర్‌నగర్, హైదరాబాద్. **3) బండారు వెంకట సుబ్బారావు, తండ్రి: వెంకటప్పయ్య,** సూర్యజ్యోతి అపార్ట్‌మెంట్స్, హెచ్.నెం.16-31-382, ఫ్లాట్ నెం. 501-A, HIG ఫేజ్ II, హైదరాబాద్. **4) చల్లగుండ్ల శిరీష, భర్త: సిహెచ్.భూపాల్,** డి.నెం.4-5-49/37/డి, చైతన్యపురి బ్రిడ్జి, ఫస్ట్ ఫ్లోర్, సాయిబాబా రోడ్డు, గుంటూరు. **5) వేదవతి నూతలపాటి, భర్త: సురేంద్రబాబు,** డి.నెం.7-5-8/12, 2వ లైను, నవభారత్‌నగర్, గుంటూరు.

III.తనఖాదారులు: **1) చల్లగుండ్ల భూపాల్, తండ్రి: భాస్కరరావు,** హెచ్.నెం.4-5-49/37డి, సాయిబాబా రోడ్డు, వార్డు 34, గుంటూరు. **2) బండారు రమ, భర్త: బండారు వెంకట సుబ్బారావు,** హెచ్.నెం.16-31-382, ఫ్లాట్ నెం. 501-A, సూర్యజ్యోతి అపార్ట్‌మెంట్స్, HIG ఫేజ్ II. **3) బండారు వెంకట సుబ్బారావు, తండ్రి: వెంకటప్పయ్య,** హెచ్.నెం.16-31-382, ఫ్లాట్ నెం. 501-A, సూర్యజ్యోతి అపార్ట్‌మెంట్స్, HIG ఫేజ్ II.

సర్ / మేడమ్, మీరు దిగువ వివరించిన రుణాలను **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** నుంచి తీసుకున్నారని గమనించగలరు.

క్ర.సం.	సౌకర్యం/ రుణం	పరిమితి రూ.	సంవత్సరం	31-10-2022 నాటికి గల బకాయి మొత్తం
1	Cash Credit	65.00 లక్షలు	2021	రూ.64,51,964.94

మరియు / లేదా తనఖావుంచిన ఆస్తులు ఈ దిగువన వివరించబడినది.

1) గుంటూరు, పెదకాకాని మండలం, విజిటియమ్ ఉడా లిమిట్స్, IJM టౌన్‌షిప్స్ ఎదురు, నంబూరు గ్రామము & పంచాయతీ, డి.నెం. 228-B/E నందు **శ్రీ చల్లగుండ్ల భూపాల్ (ది బ్రాండ్స్ మాడ్యులర్ కిచెన్స్ & ఫైబ్‌లైన్స్ యొక్క మేనేజింగ్ పార్ట్‌నర్)** పేరునగల 428 చ॥గ॥ విస్తీర్ణము గల రెసిడెన్షియల్ ఖాళీ స్థలము ప్లాట్ నెం.5కు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.15; **పడమర :** 30 అ॥ వెడల్పుగల రోడ్డు; **ఉత్తరం:** ప్లాట్ నెం.4; **దక్షిణం:** ప్లాట్ నెం.6.

2) గుంటూరు, పెదకాకాని మండలం, విజిటియమ్ ఉడా లిమిట్స్, IJM టౌన్‌షిప్స్ ఎదురు, నంబూరు గ్రామము & పంచాయతీ, డి.నెం. 244/A3 నందు **శ్రీ చల్లగుండ్ల భూపాల్ (ది బ్రాండ్స్ మాడ్యులర్ కిచెన్స్ & ఫైబ్‌లైన్స్ యొక్క మేనేజింగ్ పార్ట్‌నర్)** పేరునగల 464.4/9 చ॥గ॥ విస్తీర్ణము గల రెసిడెన్షియల్ ఖాళీ స్థలము ప్లాట్ నెం.28, 26కు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు : తూర్పు :** 30 అ॥ వెడల్పుగల రోడ్డు; **పడమర :** ప్లాట్ నెం.25 & 27; **ఉత్తరం:** 30 అ॥ వెడల్పుగల రోడ్డు; **దక్షిణం:** ప్లాట్ నెం.30.

3) ఆర్‌ఆర్ జిల్లా, ఖుత్‌బుల్లాపూర్ మండలం, బాచుపల్లి గ్రామము, సర్వే నెం. 48 & 49 నందు **శ్రీమతి బండారు రమ, భర్త: బండారు వెంకట సుబ్బారావు** పేరునగల 322 చ॥గ॥ విస్తీర్ణము గల రెసిడెన్షియల్ ఖాళీ స్థలమునకు సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.1157; **పడమర :** ప్లాట్ నెం.1155; **ఉత్తరం:** లహరి గ్రీన్ పార్క్ లేఅవుట్; **దక్షిణం:** రోడ్డు.

4) ఆర్‌ఆర్ జిల్లా, బాలానగర్ మండలం, కూకట్‌పల్లి గ్రామము & మునిసిపాలిటీ, HIG ఫేజ్-VI, బ్లాక్ నెం.31, యస్.నెం.1009, హెచ్.నెం.16-31-382/31 నందు ప్లాట్ నెం.381 & 382 లోని సూర్యజ్యోతి అపార్ట్‌మెంట్, బ్లాక్-ఎ లో 5వ అంతస్తులో **శ్రీ బండారు వెంకట సుబ్బారావు (మెస్సర్స్ ది బ్రాండ్స్ మాడ్యులర్ కిచెన్స్ & ఫైబ్‌లైన్స్ యొక్క పార్ట్‌నర్)** పేరునగల రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.501 మరియు అవిభాజ్యపు భాగమైన 30 చ॥గ॥ గల స్థలముతో సహా యావత్తు. **దీనికి హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం.506; **పడమర :** శూన్యాకాశము; **ఉత్తరం:** వరండా; **దక్షిణం:** శూన్యాకాశము.

మీరు అసలు రుణం/సౌకర్యం మరియు/లేక వాయిదాలు/వడ్డీ లేదా రెండింటి చెల్లింపులు చేయుటలో విఫలమైనందువల్ల ఆర్‌బిఐ నిబంధనలకు మించిన కాలపరిమితి వరకు మీ ఖాతా క్రమం తప్పినది, **తేది.27-10-2022**న మీ ఖాతా NPAగా పరిగణించబడింది. మరియు మీరు విడిగా లేదా సమిష్టిగా **తేది.31-10-2022** నాటికి **రూ.64,51,964.94 లను (అక్షరాల అరవై నాలుగు లక్షల యాభై ఒక్క వేల తొమ్మిది వందల అరవై నాలుగు రూపాయలు మరియు తొంభై నాలుగు పైసలు మాత్రమే)** మరియు ఒప్పందం (లు) ప్రకారం తదుపరి వడ్డీతో పాటు మొత్తాన్ని చెల్లించవలెను. మీకు ఇందుమూలంగా తెలియజేయడమేమనగా ఇటీవలి వడ్డీతోసహా గల సదరు బకాయి మొత్తాన్ని ఈ నోటీసు చేరిన తేదీ నుంచి గల 60 రోజులలోగా చెల్లించవల్సినదిగా కోరడమైనది. అటుల మీరు బకాయి మొత్తాన్ని చెల్లించనిచో పైన వివరించిన విధంగా బ్యాంకుకు హైపోథికేట్ చేసిన, మార్టిగేజి చేసిన ఆస్తులపై కోర్టు ప్రమేయం లేకుండా మీ నుంచి బకాయిలను వసూలు చేయు నిమిత్తం సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం (2002 నాటి 54) క్రింద దిగువ వివరించిన ఏ ఒక్క లేదా అధిక చర్యలను మీ పై బ్యాంకు తీసుకోవాల్సియుండును.

చర్యలు అనగా: 1) సెక్యూర్డ్ ఆస్తి/లును లీజు, కేటాయింపు లేదా అమ్మకము రూపంలో బదిలీ చేసే హక్కుతో ఋణగ్రస్తుని సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనపరచుకొనుట. **2)** సెక్యూర్డ్ ఆస్తి/లు లీజు, కేటాయింపు లేదా అమ్మకము రూపంలో బదిలీ చేయు హక్కుతో ఋణగ్రస్తుని సెక్యూర్డ్ ఆస్తులు నిర్వహణ బాధ్యత తీసుకోవడం. **3)** ఋణదాతచే స్వాధీనం చేసుకోబడిన సెక్యూర్డ్ ఆస్తి/లు నిర్వహణ కొరకు ఏ వ్యక్తి (ఇక నుంచి మేనేజర్ గా పిలువబడే వారు) నైనా నియమించుటకు. **4)** ఋణగ్రస్తుని నుంచి పొందిన ఏ ఒక్క ఆస్తి పై ఏ వ్యక్తికైనా రాతపూర్వకంగా నోటీసు ఏ సమయంలో అవసరం అయినచో మరియు ఋణగ్రస్తునికి ఎవరైనా ఎలాంటి బకాయిలున్నచో లేదా బకాయి పడనున్న మొత్తాన్ని బ్యాంకుకు చెల్లించుటకు సహకారం అవసరమైనచో ఇవ్వబడును. అయితే సదరు మొత్తం బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయి మొత్తంనకు సరిపోవాలి.

ఈ నోటీసు చేరిన తర్వాత బ్యాంకు నుంచి వ్రాతపూర్వకంగా ముందస్తు అనుమతి తీసుకోకుండా, నోటీసులో వివరించిన ఆస్తులలో ఏ ఒక్క దానినైనా అమ్మకం, లీజు లేదా ఇంకే ఇతర రూపంలో మీరు బదిలీ చేయరాదని గమనించగలరు.

పైన వివరించిన చర్యలు తీసుకోవడానికి అయిన ఖర్చులు, వ్యయాలు అమ్మకం ద్వారా వచ్చిన మొత్తం నుంచే భరించబడును మరియు బ్యాంకుకు బకాయి పడిన పూర్తి మొత్తానికి, అమ్మకం ద్వారా వచ్చిన మొత్తం సరిపోనిచో, సరిపోని మిగతా మొత్తానికి 2002 నాటి SARFAESI చట్టం 54 ప్రకారం లేదా ఇంకే ఇతర చట్ట ప్రకారం మీ అందరి పై సమిష్టిగా లేదా విడిగా న్యాయపరమైన చర్యలు తీసుకోబడును. దీనిపై సంభవించే అన్ని ఖర్చులు మరియు పరిణామాలకు మీరందరూ సమిష్టిగా లేక విడిగా బాధ్యులగుదురు. సెక్యూర్డ్ ఆస్తులు లీజు, కేటాయింపు లేదా అమ్మకం రూపంలో బదిలీ చేయుటకు ప్రజల నుంచి లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా కొటేషన్‌లు లేదా టెండర్లు కోరుట లేదా ఆస్తి బహిరంగ వేలం వేయుటకు గల నోటీసు ప్రచురించిన తేదీకి ముందుగా ఏ సమయంలోనైనా, బ్యాంకుకు అయిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో కూడిన బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయి మొత్తాన్ని చెల్లించినచో, చట్టంలోని సెక్షన్ 13(8)లో గల అంశాలను క్రింద మీకు ఆస్తి విమోచనం పొందే హక్కు మీకుగలదని తెలుపడమైనది. ఇంకే ఇతర చట్టాలు క్రింద లభించే బ్యాంకు హక్కులపై ఎలాంటి ఈర్ష్యాద్వేషాలకు తావులేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది. ఈ నోటీసు అందనందున ప్రత్యామ్నాయంగా ప్రచురించడమైనది.

సం/- ఎజియమ్ & చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విస్తార్ ఫైనాన్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

VISTAAR FINANCE

నమోదిత కార్యాలయం: ప్లాట్ నెం. 59 మరియు 60-23, 22వ క్రాస్, 29వ మెయిన్ బిటిఎమ్ 2వ స్టేజ్, బెంగళూరు-560076. www.vistaarfinance.com

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటీజైషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, సెక్షన్ 13 (2) కింద నోటీసు.

మేము, మెస్సర్స్ విస్తార్ ఫైనాన్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (విఎఫ్ఎస్‌పిఎల్) నుండి ఆస్తిపై రుణం పొందిన కింది రుణగ్రహీతలు మరియు రుణం యొక్క సమాన నెలవాయిదాలు(ఇఎమ్ఐలు) చెల్లించడంలో విఫలమయ్యారు మరియు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి రుణ ఖాతా జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించబడింది. రుణగ్రహీతలు రుణాన్ని అందించడానికి స్థిరాస్తి యొక్క భద్రతను అందించారు వాటి వివరాలు దిగువన వివరించబడ్డాయి. రుణం యొక్క వివరాలు మరియు రుణగ్రహీతలు విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కి చెల్లించవలసిన బకాయిలు మరియు మొత్తాలు కూడా ఇక్కడ క్రింద సూచించబడ్డాయి. కింద సంతకం చేసిన వారు విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి కావడం వలన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు తెలుపునది ఏమనగా ఈ నోటీసు వచ్చిన 60 రోజులలోపు వారి పేర్లకు వ్యతిరేకంగా సూచించిన బకాయిలను తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో పాటు తిరిగి చెల్లించడంలో విఫలమైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2022 (SARFAESI) చట్టంలోని సెక్షన్ 13 లోని సబ్-సెక్షన్ (4) కింద సంతకం చేసినవారు అతనికి ఇవ్వబడిన అధికారాలలో ఏదైనా ఒకదానిని అమలు చేసి ఆస్తిని స్వాధీనం మరియు విక్రయింకోవచ్చును. ఇక్కడ క్రింద వివరించిన ఆస్తితో వ్యవహరించవద్దని సాధారణ ప్రజలకు సూచించబడింది.

ఎకౌంట్ నం.	రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల పేర్లు	లోను బకాయి మొత్తం (ఐఎన్ఆర్ లో)	నాటికి బకాయి మొత్తం
0176SB ML00949	1.శ్రీ/శ్రీమతి. విజయసురత్నం పిల్లా 2. శ్రీ/శ్రీమతి. లక్ష్మి యల్లపు	Rs. 45,88,972.87/-	13-11-2022

సెక్యూర్డ్ అసెట్స్ యొక్క వివరాలు: కృష్ణాజిల్లా, విజయవాడ సబ్ రిజిస్ట్రార్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ టౌన్, సత్యనారాయణపురం, విజయవాడ గ్రామం భాగం వద్ద ఉన్న స్థిరాస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ రీ-సర్వే నం.116/1, మున్సిపల్ వార్డు నం.21/2, పన్ను నం.18133, కొత్త పన్ను నం.128270, డో.నం.23-28/2 పరిధిలో 545 చ.గజాలు. మరియు కట్టుదిట్టమైన: తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: వెంకటరమణ ఆస్తి.

తేది: 03.12.2022,
ప్రదేశం: విజయవాడ.

విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు,
అధీకృత అధికారి.

సంపాదకీయం

త్రిపురలో హింస

త్రిపుర లోని ఛరిలాంలో నవంబరు 30న సిపిఎం కార్యకర్తలు, నాయకులపై చెలరేగిన హింసాకాండ బిజెపి బరితెగింపునకు, దాని క్రూరత్వానికి నిదర్శనం. నాలుగున్నరేళ్లగా తీవ్ర నిర్బంధం కొనసాగిస్తున్న ఆ పార్టీ రాష్ట్రంలో ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల కార్యాలయాలను బలవంతంగా మూసివేయించి రౌడీయిజం చలాయిస్తోంది. మహనీయుడు లెనిన్ విగ్రహాల కూల్చివేతతో మొదలైన బిజెపి హింసాత్మక పాలన ప్రజల ప్రాణాలను తోడేసేందుకు వెనుకాడటం లేదు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ పార్టీల ఎమ్మెల్యేలను, నేతలను సంతలో పశువుల్లా కొనుగోలు చేసి కృత్రిమ బలం సృష్టించుకొని ఆదివాసీ నేషనల్ పార్టీ ఆఫ్ త్రిపుర (ఐఎన్‌పిటి)తోనూ చేతులు కలిపి అత్యంత అప్రజాస్వామిక రీతుల్లో 2018లో బిజెపి అధికారంలోకి వచ్చింది. సూది మొనంత అవినీతి మరక లేకుండా సుపరిపాలన అందిస్తున్న వామపక్ష కూటమి ప్రభుత్వాన్ని అనైతిక పొత్తులతో దెబ్బతీసి నాటి నుంచి వినాశకర పాలన సాగిస్తోంది. ప్రతిపక్షాలను లక్ష్యంగా చివరకు దాని భాగస్వామ్య ఐఎన్‌పిటిని కూడా లక్ష్యంగా చేసుకొని తీవ్రమైన అణిచివేత ధోరణలను కొనసాగిస్తూ వస్తోంది. రాజకీయ కార్యకలాపాలు కూడా నిర్వహించకుండా బెదిరింపులకు, దాడులకు తెగబడుతోంది. ప్రజాస్వామ్య నిరసనలకు, ప్రదర్శనలకు అనుమతించకుండా పోలీసు రాజ్యాన్ని సాగిస్తోంది. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. ఛరిలాంలో బుధవారం చోటుచేసుకున్న దౌర్జన్యకాండ బిజెపి దురాగతాలకు తాజా ఉదాహరణ.

నాలుగున్నరేళ్లలో దుర్మార్గ పాలన సాగిస్తున్న బిజెపి పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ముఖ్యమంత్రిగా విప్లవ్ దేవ్‌ను తొలగించి మానిక్ సాహాను గత మే నెలలో తీసుకొచ్చినా...కాషాయ పార్టీ పట్ల ప్రజాగ్రహం చల్లారడం లేదు. కోవిడ్ సమయంలో ప్రభుత్వ నిర్లక్ష్యానికి వందలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ధరల పెరుగుదలతో ప్రజలు విలవిల్లాడుతున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సిపిఎం ఇస్తున్న పిలుపులకు, ధరాఘాతం, నిరుద్యోగం పెరుగుదలకు వ్యతిరేకంగా చేపడుతున్న ఆందోళనలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. వామపక్షాల ప్రదర్శనలకు, సభలకు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివస్తున్నారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికలు తరుముకొస్తున్నాయి. 2018 ఎన్నికల్లో తనకు పెద్ద మద్దతుదారుగా నిలిచిన ఐఎన్‌పిటి ప్రజల్లో ప్రాభవం కోల్పోయింది. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ నుంచి ఫిరాయించిన నేతలు బిజెపి అధినాయకత్వ వైఖరితో తీవ్ర అసంతృప్తితో అక్కడ కొనసాగలేక ఒక్కొక్కరుగా రాజీనామా చేస్తున్నారు. పరిస్థితి ఇలానే కొనసాగితే రానున్న ఎన్నికల్లో తమకు నూకలు చెల్లుతాయనే అంచనాతోనే బిజెపి మారణకాండకు తెగబడుతోంది. ప్రజల్లో భయోత్పాతం సృష్టించి ప్రత్యర్థి పార్టీలను మానసికంగా దెబ్బతీస్తేనే తమ ఆగడాలు యథేచ్ఛగా సాగుతాయనే భ్రమలతో ఆ పార్టీ బరితెగింపులకు పాల్పడుతోంది. ఛరిలాంలో స్థానికంగా క్రియాశీలకంగా ఉండే షాహిద్ మియాను హత్య చేసిన తీరు, కార్యకర్తలపై మారణాయుధాలతో దాడులకు తెగబడిన వైనం, షాహిద్ మియా అంతిమ సంస్కారాలకు అనుమతి ఇవ్వకుండా పోలీసుల ద్వారా అడ్డంకులు సృష్టించి ఆయన కుటుంబ సభ్యులపైనా లాఠీఛార్జి చేయించి క్రౌర్యాన్ని ప్రదర్శించిన తీరు దారుణం.

కార్పొరేట్లకు ప్రజా సంపద దోచిపెడుతూ ప్రతిగా ఎన్నికల బాండ్ల రూపంలో అవి సమకూర్చుతున్న రూ.వేలాది కోట్లతో కొనుగోళ్లకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బిజెపి అధికారం కోసం మారణకాండకు కూడా వెనుకాడబోం అనే ఫాసిస్టు తరహా ప్రమాదకర సంకేతాలనిస్తోంది. ఈ దుర్మార్గాన్ని అడ్డుకోవాలంటే ప్రజాస్వామ్య, ప్రగతిశీల శక్తులన్నీ ప్రతిఘటించాలి. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న బిజెపిని అడ్డుకొని ప్రజాస్వామ్యాన్ని, శాంతిభద్రతలను పరిరక్షించుకోవడమే త్రిపుర ప్రజల ముందున్న ప్రథమ కర్తవ్యం. హింసోన్మాద బిజెపిని కట్టడి చేద్దాం రండి అంటూ వామపక్షాలు ఇస్తున్న పిలుపు సహేతుకమైనది. బిజెపిని ఒంటిరి పాటు చేసి ఓడిస్తేనే ప్రజలకు, దేశానికి రక్ష.

మంచి మాట



పెట్టుబడిదారుల లాభాపేక్ష, వారి మధ్య పోటీ వల్ల...పెట్టుబడి కేంద్రీకరణ, ఉపయోగంలో అస్థిరత చోటుచేసుకుని రోజురోజుకూ తీవ్రమైన ఆర్థిక మాంద్యాలు ఏర్పడ్డానికి దారితీస్తుంది. ఈ పోటీ చివరికి శ్రమ వ్యర్థం కావడానికి కారణమౌతుంది.

- ఆల్బర్ట్ ఐన్‌స్టిన్,

ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్త.

Albert Einstein

గృహహింస వెంటాడుతూనే వుంది...

విశ్లేషణ

ఫిలిప్పా విలియమ్స్

స్వర్ణ రాజగోపాలన్

గిరిజా గాడ్బోలే

రుచిరా గోస్వామి



పరిస్థితులు మారతాయి. ఆ పరిస్థితులు తమ భర్తల ప్రవర్తనను మార్చుతాయని మహిళలు ఆశించారు. ఇతరులకు, ముఖ్యంగా తమ కుటుంబాలకు 'భారం' కావడానికి మహిళలు ఇష్టపడలేదు. 'మా అమ్మకు చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఆమెకంటూ స్వంత జీవితం ఉంటుంది. అందువల్ల ఆమె ఇబ్బందులకు నా ఇబ్బందులు తోడవడం నాకిష్టం లేదు' వంటి సమాధానాలు వారి నోటెంట వచ్చాయి. తామెదుర్కొన్న హింసను నిర్దిష్టంగా చెప్పడం ద్వారా, వారి కుటుంబాలకు ఒక 'సమస్య'గా లేదా 'మానసిక వ్యధ'కు కారణంగా మారకూడదని...వారి కుటుంబాలకు తలవంపులు, అగౌరవం తేకూడదని... గృహహింస నుండి బయటపడిన మహిళలు విద్యా స్థాయి, కులం, వర్గంతో నిమిత్తం లేకుండా భావిస్తున్నారు.

అంతర్జాతీయంగా స్త్రీలపై జరుగుతున్న హింసా వ్యతిరేక దినమైన నవంబర్ 25కి కొద్ది రోజుల ముందు జరిగిందా దారుణ ఘటన. ఓ యువతిని తన జీవిత భాగస్వామి హత్య చేసి, ముక్కలు ముక్కలుగా నరికేశాడు. 'భాగస్వాములు చేస్తున్న హింస' గురించి ఈ సంఘటన ఆలోచింపచేసింది. 'గృహహింస నుంచి మహిళలకు రక్షణ చట్టం-2005' (పి.డబ్ల్యు.డి.వి.ఎ) దీనికి వర్తిస్తుందని కూడా గుర్తించారు. ఆమె తన జీవిత భాగస్వామిగా అతడ్ని ఎందుకు ఎంపిక చేసుకుంది? అతడ్ని ఎందుకు వదిలేయలేదు? లాంటి అనేక రకాల ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సహాయం కోరుతూ ఆమె చేసిన ప్రయత్నాలకు సంబంధించిన సాక్ష్యాలు బయట పడడంతో... ఈ చట్టాలు ఎందుకు అమల్లో లేవన్న సందేహం కలుగుతున్నది.

భారతీయ చట్టాలు, నిబంధనల ప్రకారం గృహహింస శిక్షార్హమైన నేరం. ఇది మానవ హక్కుల ఉల్లంఘన కూడా. అయినప్పటికీ, 18-49 సంవత్సరాల మధ్య వయసులో ఉన్న 32 శాతం మంది వివాహిత మహిళలపై హింస కొనసాగుతున్న సమాజంలో మనం బతుకుతున్నామని ఇటీవల జరిగిన 'జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5' నివేదిక తెలియజేస్తుంది. ఈ మహిళలు తమ భర్తలు పాల్పడుతున్న భావోద్వేగపూరిత, భౌతిక, లైంగిక హింసలకు గురవుతున్నారు. ఈ గృహహింస బారిన పడే వారిలో పట్టణ ప్రాంత మహిళల కంటే గ్రామీణ ప్రాంత మహిళలే ఎక్కువగా ఉన్నారు. ఇతర కుటుంబ సభ్యులు పాల్పడే హింస మీద ఈ సర్వే దృష్టి కేంద్రీకరించలేదు.

పి.డబ్ల్యు.డి.వి.ఎ చట్టం వచ్చి పదిహేడు సంవత్సరాలైంది. భర్తల నుండి మాత్రమే కాక ఇతర కుటుంబ సభ్యుల హింస నుంచి కూడా మహిళలకు మద్దతుగా, రక్షణగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ చట్టం హామీ ఇచ్చింది. ఈ చట్టం కాగితాల మీద ఉన్నప్పటికీ, ఇప్పటికీ మహిళలు రక్షణ పొందలేకపోతున్నారు. దాని హామీలు, నిబంధనల అమలు అంతంత మాత్రంగానే వున్నాయి.

అత్యంత నిరుత్సాహమైన వాస్తవమేమంటే, మూడింట ఒక వంతు మహిళలు గృహహింస కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. అయినప్పటికీ వారిలో కేవలం 14 శాతం మంది మాత్రమే సహాయాన్ని కోరుతున్నారు. ఈ సంఖ్య గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా తక్కువగా ఉంటుందని నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే-5 (2019-21) నివేదిక తెలుపుతున్నది. గృహహింసను నేరంగా పరిగణించే దేశంలో, హింసకు గురవుతున్న మహిళలను రక్షించేందుకు అనేక చట్టాలను రూపొందించిన దేశంలో, గృహహింసకు గురై ప్రాణాలతో బయటపడిన అనేక మంది మహిళలు ఎందుకు సహాయాన్ని కోరడం లేదు?

ప్రశ్నలు, స్పందనలు

తాము ఎదుర్కొన్న హింసను ఇతరులతో పంచుకునే, తెలియ చేసే సందర్భంలో...మహిళల భయాలు, ఆటంకాలు, సహాయం కోరే అంశాలను తెలుసుకోవాలన్న లక్ష్యంతోనే మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో మా పరిశోధన సాగింది. హింసిస్తున్న అతడి నుంచి నువ్వు ముందే ఎందుకు దూరంగా రాలేదు? ఇంతకు ముందే గృహహింస గురించి ఎవరో ఒకరికి ఎందుకు చెప్పలేదు? లాంటి మామూలు ప్రశ్నలకు చాలా సంక్లిష్టమైన, పరస్పర విరుద్ధమైన సమాధానాలు వెలువడ్డాయి. పరిస్థితులు మారతాయి. ఆ పరిస్థితులు తమ భర్తల ప్రవర్తనను మార్చుతాయని ఆశించారు. ఇతరులకు, ముఖ్యంగా తమ కుటుంబాలకు 'భారం' కావడానికి మహిళలు ఇష్టపడలేదు. 'మా అమ్మకు చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఆమెకంటూ స్వంత జీవితం ఉంటుంది. అందువల్ల ఆమె ఇబ్బందులకు నా ఇబ్బందులు తోడవడం నాకిష్టం లేదు' వంటి సమాధానాలు వారి నోటెంట వచ్చాయి. తామెదుర్కొన్న హింసను నిర్దిష్టంగా చెప్పడం ద్వారా, వారి కుటుంబాలకు ఒక 'సమస్య'గా లేదా 'మానసిక వ్యధ'కు కారణంగా మారకూడదని...వారి కుటుంబాలకు తలవంపులు, అగౌరవం తేకూడదని... గృహహింస నుండి బయటపడిన మహిళలు విద్యా స్థాయి, కులం, వర్గంతో నిమిత్తం లేకుండా భావిస్తున్నారు.

సహాయం కోరడానికి సంబంధించి ....

గృహహింసకు గురైన మహిళలు సహాయం కోరే విషయంలో రెండు రకాలుగా స్పందిస్తున్నారు. మొదటిది, హింస జరిగిన ఆరు నెలల్లోపు చెప్పేవారు. రెండవది హింస జరిగిన ఐదు సంవత్సరాలు లేదా ఆ తర్వాత చెప్పేవారు. మొదటి సమూహానికి చెందిన మహిళలు సహాయం కోసం తమ తల్లిదండ్రుల దగ్గరకెళ్ళారు. భర్తతో సర్దుకుని పోవడం ద్వారా కుటుంబాన్ని/సంసారాన్ని కాపాడాల్సిందిగా తమ కుమార్తెలను ఒత్తిడి చేసిన కేసులు అనేకం. 'కుటుంబ సంతోషం' కంటే కూతురు క్షేమానికే ప్రాధాన్యత ఇచ్చిన కేసులు తక్కువగా నమోదయ్యాయి. అలాంటి కేసుల్లో మధ్యవర్తిత్వం వహించే చర్యలు చేపట్టడం లేదా తెగతెంపులు చేసుకోవడం జరిగాయి. సమస్య పరిష్కారానికి పోలీసులు, లాయర్లను కలవడం లాంటివి చాలా అరుదుగా జరిగాయి.

గృహహింసకు గురై దాని నుండి బయటపడిన చాలా కాలానికి సహాయం కోరే వారి విషయానికి వస్తే...హింసకు సాక్షులుగా ఉన్న బంధువులు, ఇరుగు పొరుగు వారి (పరిస్థితులను మార్చడంలో) ప్రాధాన్యత చాలానే వుంది. బాధితురాలి పిల్లల సంరక్షణ, భర్త వివాహేతర సంబంధాన్ని గుర్తించడం, హింస తీవ్ర స్థాయిలో వున్నప్పుడు వైద్య సహాయం అందించడంలో వారి పాత్ర చాలా కీలకంగా వుంది. స్త్రీ యాజమాన్యానికి సంబంధించిన పితృస్వామిక నిబంధనలు, ఆర్థిక అభద్రత కారణంగా తెగతెంపులు చేసుకునే విషయమై ఎదురైన మానసిక సంఘర్షణల కారణంగానే...బాధితురాలు సహాయం కోరడానికి అంతకాలం ఎదురుచూసి ఉంటుంది.

స్త్రీపురుష అసమానతల విషయంలో సామాజిక నియమాలు ఎంత లోతుగా పాతుకుపోయాయంటే భార్యను కొట్టే విషయాన్ని పురుషుల కంటే మహిళలే ఎక్కువగా సమర్థిస్తారని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 నివేదిక తెలియజేస్తున్నది. 'మా మీద పెట్టే షరతులు ఎలా వుంటాయంటే... మేము ఎలాంటి బాధను గురించైనా ఫిర్యాదు చెయ్యలేనంత కష్టంగా ఉంటాయ'ని ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మహిళ చెప్పింది. బాధిత మహిళలు తాము ఎదుర్కొన్న గృహహింస గురించి మిత్రులు, బంధువులకు చెప్పుకున్న తర్వాత 'ఉపశమనం పొందినట్లు, భారమంతా తగ్గినట్లు, పరిస్థితులు మారిపోతాయనే ఒక కొత్త ఆశ కలిగిన భావన పొందినట్లు చెప్పారు.

మహిళలు గృహహింస గురించి ఇతరులతో పంచుకోవాలని అనుకోవడమే వారు తీసుకునే అత్యంత ముఖ్యమైన నిర్ణయం. సాయం, మద్దతు పొందడంలో వారు అనిశ్చితి, భయం, నిరాశ, నిస్పృహలకు లోనుకావాల్సి వచ్చింది. భారతదేశంలో ఉన్న వాస్తవ పరిస్థితి ఏమంటే అనేకమంది మహిళలు తమ గోడును వెళ్ళబోసుకోడానికి ఎటువంటి వేదిక లేదు. కేవలం ధనవంతులైన కొందరు మహిళలు, స్వచ్ఛంద సంస్థలతో సంబంధాలు కలిగి ఉన్న కొద్దిమంది మహిళలు మాత్రమే కోర్టుల ద్వారా న్యాయం కోసం ప్రయత్నం చేశారు.

కొత్త నైపుణ్యాలను, జీవనాధార అవకాశాలను సాధించడం ద్వారా ఆర్థిక స్వావలంబన పొందడంతో గృహహింస బాధితు లు కొంతవరకు తమ పరిస్థితులను మార్చుకోగలుగుతారు.

పోలీసుల పాత్ర

తాము ఎదుర్కొన్న గృహహింస గురించి పోలీసులకు చెప్పినప్పుడు వారు స్పందించిన తీరు పట్ల మహిళలు పెదవి విరిచారు. ఏదో కొద్దిమంది అనుకూలమైన ఫలితాలు పొందినప్పటికీ...'హింసకు పరిష్కారం చూపడం కంటే కూడా అసలు సమస్యలో పోలీసుల పాత్ర ఎక్కువైంద'ని మేము ఇంటర్వ్యూ చేసిన మెజారిటీ మహిళలు చెప్పారు.

పోలీసులే బాధిత మహిళలను హింసకు పాల్పడిన వారితో రాజీ చేశారు. వారిని తిరిగి అదే ఇళ్లకు పంపించారు. అధికారికంగా ఫిర్యాదు నమోదు చెయ్యకుండా లేదా పిడబ్ల్యుడివిఎ మార్గదర్శకాల ప్రకారం సంరక్షణ అధికారులకు అప్పజెప్పకుండా హింసకు పాల్పడిన వారిపై హింసను ప్రయోగించినట్లు మేము అనేక రాష్ట్రాల్లో విన్నాం. సిబ్బంది కొరత కూడా కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది.

పితృస్వామిక భావజాల ప్రయోజనాలనే ప్రభుత్వం నెరవేరుస్తుందన్న విషయం మహిళలకు తెలుసు. చట్టాలు వున్నప్పటికీ...బాధితలను తిరిగి గృహహింసకు కారణమైన కుటుంబాలకే అప్పజెప్తున్నారు. ఇది నేడు మహిళలపై జరుగుతున్న అతి పెద్ద నేరం.

('ద హిందూ' సౌజన్యంతో)

(వ్యాసకర్తలు 'సర్వైవింగ్ వయొలెన్స్ రీసెర్చ్ ప్రాజెక్ట్'లో సభ్యులు)

★

జనవాక్యం

స్పర్థ అనర్థం

మన రాజ్యాంగం ప్రజాస్వామ్య మూల స్థంభాలకు స్పష్టమైన అధికారాల్ని కట్టబెడుతూనే పరిమితుల్ని కూడా నిర్దేశించింది. వాటి పరిధుల్లో అవి పనిచేస్తే ప్రజాస్వామ్య స్ఫూర్తి నిలవడమే కాకుండా ప్రజలకు అంతిమంగా గొప్ప మేలు జరగాలని ఈ ఏర్పాటు చేసింది. భారత రాజ్యాంగం అటు బ్రిటిష్ రాజ్యాంగం లాగా పార్లమెంటుకే విశేషాధికారం కట్టబెట్టలేదు. అలా అని అమెరికా రాజ్యాంగం లాగా సుప్రీం కోర్టుకే సర్వాధికారం దఖలు పర్చలేదు. రెంటి నడుమన సమతుల్యత పాటించింది. ఒకదానికొకటి చెక్‌గా ఉండే అవకాశం ఉండడం వల్ల ఏదీ తన పరిధిని దాటే అవకాశం తక్కువ. ఈ మధ్య కాలంలో కేంద్ర న్యాయ మంత్రి సుప్రీంకు వ్యతిరేకంగా ముఖ్యంగా కొల్లీజియం వ్యవస్థపై తరచూ మాట్లాడుతున్నారు. అదే విధంగా సుప్రీం కోర్టు కూడా ప్రభుత్వం తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. ఎవరి వాదనలు వారికి ఉన్నా ఇరువురూ కలిసి సమస్య పరిష్కారానికి కృషి చెయ్యాలి. తమ గౌరవం కాపాడుకుంటూనే అంతిమంగా తమ రాజ్యాంగ బాధ్యతలు నెరవేర్చాలి. కొల్లీజియం సిఫార్సుల్ని ప్రభుత్వం తేల్చకుండా నాన్చడం ఎంత తప్పో, కొల్లీజియం వ్యవస్థలోని పారదర్శకత లేకపోవడం లాంటి లోపాల్ని దిద్దకుండా అదే విధానాన్ని కొనసాగించ చూడడం న్యాయస్థానం తప్పు. రెండు వ్యవస్థల పంతాలతో సమస్య సాగుతూ, న్యాయం అందించడంలో జాప్యం మరింత ఎక్కువౌతుంది. సుప్రీం కోర్టు అభిప్రాయం ప్రకారం జడ్జీల సంఖ్య రెట్టింపు చేసినా కేసుల పెండింగ్ సమస్య తీరదు. అది వ్యవస్థలో ఉన్న లోపం అని చెప్పారు. అయితే అది ఏం చేస్తే పట్టాలెక్కుతుందో ఆ సూచనలు, సంస్కరణలు చెయ్యాలి. ప్రజల ప్రాథమిక హక్కుల్ని కాపాడడం...కేంద్ర,రాష్ట్రాల మధ్య, రాష్ట్రాల మధ్య తగవులు తలెత్తితే తీర్చడం... ప్రభుత్వాన్ని, చట్టాల్ని పర్యవేక్షించడం, రాజ్యాంగానికి రక్షణగా ఉండడం లాంటి ముఖ్యమైన బాధ్యతలున్న న్యాయ వ్యవస్థ చక్కగా పనిచేసేలా వాతావరణాన్ని కల్పించడం ప్రజా ప్రభుత్వం బాధ్యత. ప్రజలకు పూర్తి నమ్మకం ఉన్న వ్యవస్థ అది. కోట్లాది కేసులు పెండింగ్‌లో ఉండడం వల్ల దాని పనితీరుపై ప్రభావం చూపుతుంది. రాజ్యాంగ సంస్థలు బలహీనం అయ్యే వేళ దాని అవసరం మరింత పెరుగుతోంది. స్వేచ్ఛగా, సమర్ధవంతంగా న్యాయ వ్యవస్థ రూపొందేలా ప్రభుత్వం సహకరిస్తే, అది దేశానికీ, ప్రజానీకానికి మేలు చేస్తుంది.

- డా|| డి.వి.జి.శంకరరావు,
మాజీ ఎంపీ, పార్వతీపురం.

రైల్వే సమ్మె అణచివేతకు దిగిన అమెరికా పార్లమెంటు!

అంతర్జాతీయం

ఎం.కె.ఆర్

ప్రతి దేశంలో పాలకులు పాడుతున్న పాచిపాటనే అమెరికా అధినేత జో బైడెన్ కూడా పాడాడు. రైల్వే కార్మికులు సమ్మె జరిపితే ఇతర కార్మికులు, వారి కుటుంబాలు ఇబ్బంది పడతాయంటూ గుండెలు బాదుకుంటూ రెచ్చగొట్టాడు. సమ్మెతో ఇంధనం, ఔషధాలు ఇతర నిత్యావసర వస్తు సరఫరాకు ఆటంకం కలుగుతుందని, రోజుకు రెండు బిలియన్ డాలర్ల మేరకు ఆర్థిక వ్యవస్థకు నష్టం అంటూ కొందరు అప్పుడే చిట్టాలు రూపొందించి జనాన్ని భయపెట్టేందుకు పూనుకున్నారు. లక్షా పదిహేను వేల మంది కార్మికులకు ప్రాతినిధ్యం వహించే పన్నెండు సంఘాలలో నాలుగు ప్రభుత్వం రుద్దిన ఒప్పందాన్ని తిరస్కరించాయి. కార్మిక సంఘాలలో వచ్చిన ఈ చీలికను ఆసరా చేసుకొని ప్రభుత్వం పార్లమెంటు ద్వారా బలవంతంగా అమలుకు పూనుకుంది.

ఒక వివాదాన్ని పరిష్కరించటం చేతగాని అమెరికా ప్రభుత్వం...మూడు సంవత్సరాలు వేచి చూసిన కార్మికులు తలపెట్టిన సమ్మెను అణచి వేసేందుకు ఏకంగా పార్లమెంటునే రంగంలోకి దించింది. దీనికి ప్రతిపక్ష రిపబ్లికన్లు కూడా వంత పాడారు. అధికార డెమొక్రటిక్ పార్టీ కార్మిక పక్షపాతి అని వర్ణిస్తున్నవారు ఈ తీరుతో విస్తుపోతున్నారు. ఈ నెల తొమ్మిది నుంచి తలపెట్టిన రైల్వే సమ్మెను అడ్డుకొనేందుకు జో బైడెన్ సర్కార్ పార్లమెంటులో చట్టాన్ని చేసింది. ప్రభుత్వ మధ్యవర్తిత్వంలో సెప్టెంబరులో రైల్వే కంపెనీలు ప్రతిపాదించిన ఒప్పందాన్ని కొన్ని కార్మిక సంఘాలు తిరస్కరించాయి. దీంతో దాన్ని బలవంతంగా రుద్దేందుకు పార్లమెంటు దిగువ సభలో 290-137 మెజారిటీతో ఒక బిల్లును ఆమోదించారు. డెమొక్రాట్, రిపబ్లికన్ పార్టీలకు చెందిన వారు సమ్మెను భగ్నం చేసేందుకు పూనుకున్నందున ఎగువ సభ సెనెట్ ఆమోదం కూడా లాంఛనమే.

ఐరోపా లోని బ్రిటన్‌తో సహా అనేక దేశాల్లోని రైల్వే కార్మికులు కూడా పోరుబాట పట్టారు. ఇప్పటికే కొన్ని చోట్ల సమ్మెలు జరపగా ఈ నెలలో మరికొన్ని జరిపేందుకు ముందుకు సాగుతున్నారు. కరోనా సాకుతో అనేక మంది సిబ్బంది తొలగింపు, సాధారణ స్థితి ఏర్పడిన తరువాత కూడా తొలగించిన మేరకు కొత్త వారిని తీసుకోకపోవటంతో పని భారం పెరిగింది. పాత ఒప్పందాల గడువు తీరిన తరువాత కూడా కొత్త వాటిపై సంప్రదింపుల పేరుతో సాగదీస్తున్నారు. దీనికి తోడు పులి మీద పుట్రలా పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదలతో నెల తిరక్కుండానే జేబులు ఖాళీ అవుతుండటంతో నిజవేతనాలు పడిపోయి విధిలేని స్థితిలో కార్మికులు వీధుల్లోకి వస్తున్నారు. జనానికి ఇబ్బంది కలగకుండా విరామం ఇస్తూ వారానికి ఒక రోజు లేదా రెండు మూడు రోజుల సమ్మెలతో జరుపుతున్న ఆందోళనను పాలకులు పెడచెవిన పెడుతున్నారు. ఇదే వైఖరి కొనసాగితే నిరవధిక సమ్మెలకు దిగినా ఆశ్చర్యం లేదు.

ప్రతి దేశంలో పాలకులు పాడుతున్న పాచిపాటనే అమెరికా అధినేత జో బైడెన్ కూడా పాడాడు. రైల్వే కార్మికులు సమ్మె జరిపితే ఇతర కార్మికులు, వారి కుటుంబాలు ఇబ్బంది పడతాయంటూ గుండెలు బాదుకుంటూ రెచ్చగొట్టాడు. సమ్మెతో ఇంధనం, ఔషధాలు ఇతర నిత్యావసర వస్తు సరఫరాకు ఆటంకం కలుగుతుందని, రోజుకు రెండు బిలియన్ డాలర్ల మేరకు ఆర్థిక వ్యవస్థకు నష్టం అంటూ కొందరు అప్పుడే చిట్టాలు రూపొందించి జనాన్ని భయపెట్టేందుకు పూనుకున్నారు. లక్షా పదిహేను వేల మంది కార్మికులకు ప్రాతినిధ్యం వహించే పన్నెండు సంఘాలలో నాలుగు ప్రభుత్వం రుద్దిన ఒప్పందాన్ని తిరస్కరించాయి. కార్మిక సంఘాలలో వచ్చిన ఈ చీలికను ఆసరా చేసుకొని ప్రభుత్వం పార్లమెంటు ద్వారా బలవంతంగా అమలుకు పూనుకుంది. నాలుగు దశాబ్దాల్లో ఎన్నడూ లేనంతగా 24 శాతం వేతనం పెంపుదల అని చెబుతున్నప్పటికీ ఆరోగ్య బీమా ఖర్చు, ఇతర కోతలు పోను పదిహేనుశాతం కంటే ఉండదని కార్మికులు చెబుతున్నారు. ఒప్పందాన్ని ఒప్పుకుంటే రైల్వే కార్మికులకు ఏడాదికి ఏడు రోజులు వేతనంతో కూడిన అనారోగ్య సెలవులు ఇచ్చేందుకు పార్లమెంటు విడిగా మరో బిల్లును కూడా ఆమోదించి కార్మికులకు ఒక బిస్కెట్ విసిరింది. దిగజారిన పని పరిస్థితుల కారణంగా ఎయిర్‌లైన్స్ సిబ్బంది కూడా ఆందోళనకు సిద్ధం అవుతున్నారు. కరోనాకు ముందు నుంచే కొత్త ఒప్పందం కోసం డిమాండ్ చేస్తుండగా పెడచెవిన పెట్టినందున గత నెలలో కొన్ని చోట్ల ధర్నాలు చేశారు. ఇంతవరకు ఎక్కడా లేని విధంగా ఒకే పైలట్‌తో విమానాలను నడిపేందుకు సిబ్బంది అంగీకరించాలని కంపెనీలు ఒత్తిడి తెస్తున్నాయి. అమెరికాలో ఎనిమిది శాతం ద్రవ్యోల్బణం పెరిగితే ఆ పేరుతో విమాన ఛార్జీలను ఏకంగా 42.9 శాతం పెంచి ప్రయాణీకులను కూడా దోపిడి చేస్తున్నాయి. కరోనా పేరుతో సిబ్బందిని తొలగించకూడదంటూ ప్రభుత్వం ఇచ్చిన 54 బిలియన్ డాలర్ల సబ్సిడీ పొందిన కంపెనీలు 80 వేల మందికి ఉద్వాసన పలికాయి.

ఐరోపా లోని బెల్జియం రైల్వే కార్మికులు కూడా ఆందోళన బాట పట్టారు. మొత్తం సిబ్బంది ఒక రోజు సమ్మె జరపగా డ్రైవర్లు మూడు రోజులు సమ్మె చేశారు. పని ఒత్తిడి ఎంతగా ఉందంటే డ్రైవర్లు నడుపుతూనే భోజనం చేయాలి. సిబ్బంది కొరత కారణంగా రైళ్లను రద్దు చేస్తున్నారు. బ్రిటన్‌లో ఈ నెలలో ఎనిమిది రోజులు ఆందోళన చేపట్టేందుకు రైల్వే సిబ్బంది పూనుకున్నారు. దీంతో ఐరోపాలోని ఇతర దేశాలకు వెళ్లే రైళ్ల మీద కూడా ప్రభావం పడనుంది. ఆస్ట్రియాలో ఒక రోజు హెచ్చరిక సమ్మె చేశారు. ఫ్రెంచి రాజధాని పారిస్‌లో మెట్రో సిబ్బంది, ఇటలీ లోని రైల్వే, మెట్రో సిబ్బంది కూడా ఆందోళనలు జరుపుతున్నారు. బ్రిటన్‌లో ఈ ఏడాది అతి పెద్ద పారిశ్రామిక ఆందోళనగా వర్ణిస్తున్న లక్షలాది మంది పోస్టల్, కాలేజీ, విశ్వవిద్యాలయాల సిబ్బంది ప్రస్తుతం ఆందోళనలో ఉన్నారు.

మినీ బడ్జెట్ పేరుతో నూతన ప్రధాని రిషి సునాక్ ప్రకటించిన పథకాలేవీ వారి డిమాండ్లను పరిష్కరించేవిగా లేకపోవటంతో రానున్న రోజుల్లో మరింతగా ఆందోళనలు చెలరేగే అవకాశం ఉంది. పదేళ్ల టోరీ పార్టీ పాలన పొదుపు పేరుతో రుద్దిన భారాలకు ఇది ప్రతిస్పందన అని చెప్పవచ్చు. నిజవేతనాలు పడిపోవటం, ఇటీవలి ధరల పెరుగుదల కార్మికుల జీవన పరిస్థితులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నది. కార్మికవర్గం కదులుతున్న తీరును చూసిన కార్పొరేట్ పత్రిక ది టైమ్స్ పాలక వర్గాలను హెచ్చరించింది. నిజంగా బ్రిటన్ చలికాలంలో నూతన అసమ్మతిని ఎదుర్కొంటున్నదని అనుకుంటే అది మొన్ననే ప్రారంభమైంది. కార్మిక సంఘాలలో నూతన తరం మిలిటెంట్స్ వచ్చారని నమ్మితే ఇది ప్రారంభం మాత్రమే అని కూడా అది హెచ్చరించింది. ఇది ఒక్క బ్రిటన్‌కే అనుకుంటే పొరపాటు. అన్ని దేశాల పాలకవర్గ బాకాల సందేశాల సారం ఇదే!

★

ప్లాస్టిక్ వ్యర్థాలతో ముప్పు

మార్కెట్‌కు, సంతకు, నిత్యావసర సరుకులు కొనడానికి సంచి తీసుకువెళ్లడం లేదు. మటన్, చికెన్ షాపులకు క్యారియర్లు, స్టీల్ బాక్సులు తీసుకువెళ్లడంలేదు. కవర్లలో మాంసాన్ని తీసుకుపోతున్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి, ప్లాస్టిక్ కవర్లు మూగ జీవాల ప్రాణాలకు ప్రమాదకరంగా మారుతున్నాయని ఎంత మొత్తుకున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. పొట్టలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల చాలా మూగజీవాలు చనిపోయిన ఉదంతాలు వెలుగు లోకి వచ్చాయి. ప్లాస్టిక్ వల్ల పశువులు అకస్మాత్తుగా మరణిస్తున్నాయి. ఇలా చనిపోయిన పశువుల మాంసాన్ని తినడానికి గద్దలు, కాకులు కూడా ఆసక్తి చూపడం లేదు. తద్వారా జీవావరణం దెబ్బతినే ప్రమాదం ఉందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం విపరీతంగా మారింది. ప్రతి కార్యంలో చిన్న ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగం అధికమైనది. ప్రతి కన్వెన్షన్లో, సెమినార్, వర్క్‌షాప్, సభలు, సమావేశాలు, పెళ్లి ఇలా అన్ని కార్యక్రమాలలో ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగం ఎక్కువ అయింది. వీటిని నియంత్రించే వారే లేరు. స్వీయ నియంత్రణ తప్ప వేరే మార్గం లేదు. ప్రతి శుభకార్యంలో కనీసం రెండు ట్రాక్టర్ల వ్యర్థం బయటపడు తుందంటేనే అర్థం చేసుకోవచ్చు ...వ్యర్థం ఎంత పెద్ద ఎత్తున తయారవుతోందో. ప్రజలు తమ వంతు బాధ్యతగా ప్లాస్టిక్ కవర్లను మానుకొని గుడ్డ సంచులు, చికెన్ మటన్ చేపలు తీసుకెళ్లడానికి టిఫిన్ క్యారియర్లు ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడడంలో తమ వంతు సహాయపడాలి.

- డా||యం.సురేష్‌బాబు

ఆరో తేదీన విచారణకు హాజరవ్వండి

- ఎమ్మెల్సీ కవితకు సిబిఐ నోటీసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసుకు సంబంధించి విచారణకు హాజరు కావాల్సిందిగా టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ శుక్రవారం నోటీసులు జారీ చేసింది. సిఆర్‌పిసిలోని 160 సెక్షన్ కింద సిబిఐ (ఎసిబి) డిప్యూటీ సూపరింటెండెంట్ అలోక్ కుమార్ షా పేరుతో ఈ నోటీసులు జారీ అయ్యాయి. ఈనెల ఆరో తేదీన హైదరాబాద్‌లోగానీ, ఢిల్లీలోగానీ సిబిఐ కార్యాలయంలో హాజరు కావాలని నోటీసులో కోరారు. ఢిల్లీలో బయట పడ్డ మద్యం పాలసీకి సంబంధించిన స్కామ్‌లో విచారణ సందర్భంగా 14 మంది పేర్లు వచ్చాయని ఇందులో పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి కొంత వివరణను ఇవ్వడానికి గానూ తమ ఎదుట హాజరు కావాలని కవితను ఈ నోటీసులో సిబిఐ కోరింది. అయితే, నోటీసులపై స్పందించిన కవిత.. విచారణకు హైదరాబాద్‌లోని తమ నివాసానికే రావాల్సిందిగా సిబిఐకి సమాచారమిచ్చారు.

సిద్ధూ మూసేవాలా హత్య కేసులో కీలక సూత్రధారి అరెస్ట్..

చండీగఢ్ : పంజాబీ సింగర్ సిద్ధూ మూసేవాలా హత్య కేసులో ప్రధాన కుట్రదారు, గ్యాంగ్‌స్టర్ గోల్డీ బ్రార్‌ను అమెరికాలో అరెస్ట్ చేశారు. లారెన్స్ బిష్ణోయ్ ముఠా సభ్యుడు అయిన గోల్డీ బ్రార్ 2017లో కెనడా నుంచి అమెరికా వెళ్లాడు. కాల్నిఫోర్నియాలో గత నెల 20న నిందితుడిని అమెరికా పోలీసులు అరెస్ట్ చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ అరెస్ట్ పై కాలిఫోర్నియా ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి వివరాలను ప్రకటించలేదు. మే 29న పంజాబ్ మాన్సాలోని తన ఇంటి నుంచి జీపులో బయటకు వచ్చిన సిద్ధూ మూసేవాలాను దుండగులు హత్య చేసిన సంగతి తెలిసిందే.

'9లోగా చిన్మయానందను అరెస్టు చేసి హాజరుపరచండి'

షాజహాన్‌పూర్ : కేంద్ర మాజీ మంత్రి స్వామి చిన్మయానంద సరస్వతిని అరెస్టు చేసి 9వ తేదీలోగా తమ ముందు హాజరుపరచాల్సిందిగా ప్రత్యేక ఎంపి-ఎంఎల్ఎ కోర్టు పోలీసులను ఆదేశించింది. తనను లైంగిక దోపిడీ చేశారని ఆయన శిష్యురాలు చేసిన ఫిర్యాదుకు సంబంధించి నవంబర్ 30లోగా లొంగిపోవాలని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసినా ఆయన హాజరు కాకపోవడంతో తాజా ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ఛత్తీస్‌గఢ్ ఉన్నతాధికారి అరెస్టు

రాయ్‌పూర్ : మనీలాండరింగ్ కేసులో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ డిప్యూటీ సెక్రటరీ సౌమ్యా చౌరాసియాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) శుక్రవారం అరెస్టు చేసింది. మనీలాండరింగ్ కేసులో ఆయనను అరెస్ట్ చేసినట్లు ఇడి పేర్కొంది. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. రాయ్‌పూర్‌లో గతేడాది జూన్‌లో జరిపిన సోదాల్లో రూ.100 కోట్ల హవాలా కుంభకోణం బయటపడిందని ఐటి శాఖ తెలిపింది.

66 శాతం సర్కారు స్కూళ్లకు నో ఇంటర్నెట్

- సగానికిపైగా కంప్యూటర్లు పనిచేయటం లేదు : ఎడ్యుకేషన్ ప్లస్ నివేదిక

న్యూఢిల్లీ : ప్రయివేటు స్కూళ్లలో కంప్యూటర్లు, ఇంటర్నెట్ కనెక్షన్లు ఉండి.. ప్రభుత్వ స్కూళ్లలో లేకపోతే అది సమాజంలో డిజిటల్ అంతరాలకు దారితీస్తుంది. దేశవ్యాప్తంగా ఇంటర్నెట్ కనెక్షన్ లేని ప్రభుత్వ స్కూళ్లు 66 శాతం ఉన్నాయి. కేరళలో మాత్రం.. ఇంటర్నెట్ కనెక్షన్, కంప్యూటర్లు ఉన్న ప్రయివేట్ స్కూల్స్ కన్నా ప్రభుత్వ స్కూల్స్ ఎక్కువని 'ఏకీకృత జిల్లా సమాచార వ్యవస్థ' విడుదల చేసిన 'ఎడ్యుకేషన్ ప్లస్-2021-22' నివేదిక చెబుతోంది. డిజిటల్ బోధనలో (కంప్యూటర్లు, ఇంటర్నెట్ కనెక్షన్, స్మార్ట్ క్లాస్‌రూమ్) కేరళ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. అక్కడ 94.6 శాతం ప్రభుత్వ స్కూల్స్‌కు ఇంటర్నెట్ కనెక్షన్ ఉందని ఈ సర్వే తేల్చింది. డిజిటల్ బోధనలో ఢిల్లీ, లక్షద్వీప్, గుజరాత్, చండీగఢ్, పంజాబ్, హర్యానా.. ముందుండగా, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్ముకాశ్మీర్, మధ్యప్రదేశ్, మణిపూర్, పశ్చిమ బెంగాల్, మేఘాలయ, ఒడిషా, తెలంగాణ, త్రిపుర చాలా వెనుకబడి ఉన్నాయి. ఈ రాష్ట్రాల్లో కంప్యూటర్లు, ఇంటర్నెట్ కనెక్షన్ లేని ప్రభుత్వ స్కూళ్లు 80 నుంచి 85 శాతం ఉన్నాయని సర్వే తెలిపింది.

డిజిటల్ బోధనలో కేరళ టాప్..

- 94.6శాతం ప్రభుత్వ స్కూళ్లలో ఇంటర్నెట్ కనెక్షన్

కేరళ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. అక్కడ ఇంటర్నెట్ కనెక్షన్లున్న ప్రయివేటు స్కూల్స్ కన్నా ప్రభుత్వ సూల్స్ ఎక్కువ. తెలంగాణ సహా మిగతా రాష్ట్రాల్లో ఆ పరిస్థితి లేదు. ఇంటర్నెట్ వసతి లేని స్కూల్స్ బీహార్‌లో 92శాతం, మిజోరాంలో 90శాతం ఉన్నాయి. కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఢిల్లీ, లక్షద్వీప్‌ల్లోని అన్ని ప్రభుత్వ స్కూల్స్‌లో కంప్యూటర్లున్నాయి. ఇంటర్నెట్ కనెక్షన్లతో వాడుతున్నవి 97.4శాతం ఉన్నాయి. ఇంటర్నెట్ కనెక్షన్లున్న స్కూల్స్ చండీగఢ్‌లో 98.7శాతం, పాండిచ్చేరిలో 98.4శాతం ఉన్నాయని సర్వే తెలిపింది. మొత్తంగా దేశవ్యాప్తంగా చూస్తే.. 59.6శాతం ప్రయివేటు, అన్‌ఎయిడెడ్, 53.1శాతం గవర్నమెంట్ ఎయిడెడ్ స్కూల్స్, 24.2 శాతం ప్రభుత్వ స్కూల్స్‌కు ఇంటర్నెట్ కనెక్షన్ ఉంది. కంప్యూటర్ల వాడకమున్న స్కూల్స్ 50శాతం లోపే. టీచింగ్ కోసం ఇచ్చిన మొబైల్స్‌లో 20శాతం పనిచేస్తున్నాయి.

పాఠశాల విద్యా బోధనలో డిజిటల్ క్లాస్‌రూమ్స్, ఇంటర్నెట్ సౌకర్యం.. కీలకంగా మారాయి. కేరళ, పంజాబ్, హర్యానా, గుజరాత్ రాష్ట్రాల్లో 90శాతానికిపైగా ప్రభుత్వ స్కూల్స్‌లో స్మార్ట్‌రూమ్ బోధన ఉందని సర్వే వెల్లడించింది. దేశంలోని 14 లక్షల స్కూల్స్‌లో స్మార్ట్ క్లాస్‌రూమ్ ఉన్నవి 2,22,155 మాత్రమే. డిజిటల్ బోధన, స్మార్ట్ బోర్డ్స్ ద్వారా టీచింగ్ ఈ స్కూల్స్‌లో కొనసాగుతోంది. తమిళనాడులో స్మార్ట్ క్లాస్‌రూమ్ ఉన్నవి జీరో. కంప్యూటర్ల గురించి స్కూల్ పిల్లలకు చెప్పాలన్నా, డిజిటల్ క్లాస్‌రూమ్స్‌లో బోధన ముందుకు సాగాలన్నా.. ఇంటర్నెట్ చాలా ముఖ్యం. ప్రయివేటు పాఠశాలలతో ప్రభుత్వ పాఠశాలలు పోటీ పడాలంటే కంప్యూటర్లు, వాటి వాడకం అందుబాటులో ఉండాలి. కేరళ, గుజరాత్, ఢిల్లీ, లక్షద్వీప్ తదితర రాష్ట్రాలతో పోల్చితే ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్.. మొదలైనవి చాలా వెనుకబడి ఉన్నాయి.

అత్యంత ఖరీదైన నగరాలుగా న్యూయార్క్, సింగపూర్ !

న్యూయార్క్ : ప్రపంచవ్యాప్తంగా 172 ప్రధాన నగరాల్లో జీవన వ్యయం గత ఏడాది కాలంలో సగటున 8.1శాతం పెరిగింది. ఉక్రెయిన్‌లో యుద్ధం కారణంగా సరఫరా చెయిన్ దెబ్బతినడంతో సహా పలు కారణాలు ఇందుకు దోహదపడ్డాయని ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఇఐయు) నివేదిక పేర్కొంది. పెరుగుతున్న జీవన వ్యయాలను దృష్టిలో పెట్టుకుని ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఖరీదైన నగరాల జాబితాను ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఇఐయు) రూపొందించింది. న్యూయార్క్, సింగపూర్ అత్యంత ఖరీదైన నగరాలుగా నిలవగా, అత్యంత చవకైన నగరాలుగా సిరియా రాజధాని డమాస్కస్, లిబియా రాజధాని ట్రిపోలి వున్నాయి. గతేడాది టాప్‌లో వున్న టెల్ అవీవ్ ఈసారి మూడో స్థానానికి పడిపోయింది. టాప్ 5లో నుండి హాంకాంగ్, లాస్‌ఏంజెల్స్ వైదొలగగా టాప్ 10లోకి సిడ్నీ నగరం చేరింది. గతేడాది 24వస్థానంలో వున్న శాన్‌ఫ్రాన్సిస్కో ఈసారి ఏకంగా 8వ స్థానానికి ఎగబాకింది. అంటే అక్కడ ఎంతలా ఖర్చు పెరిగిందో అర్థమవుతోంది. ఈ ఏడాది ఆగస్టు, సెప్టెంబరుల్లో ఈ సర్వే నిర్వహించారు.

చివరి రక్తబొట్టు వరకు ఎర్రజెండా వీడం

- షాహిద్ మియా కుటుంబం ప్రతిన
- పార్టీ అండగా ఉంటుందని మాణిక్ సర్కార్ భరోసా

అగర్తల : త్రిపురలో బిజెపి గూండాల చేతిలో పట్టపగలే హత్యకు గురైన సిపిఎం కార్యకర్త షాహిద్ మియా కుటుంబం పుట్టెడు దుఃఖంలోనూ ధీరత్వాన్ని చాటింది. తమ దేహంలో చివరి రక్త బొట్టు దాకా ఎర్రజెండా వీడబోమని ప్రతినబూనింది. అమరవీరులు చిందించిన రక్తం వృథాకాబోదని తెలిపింది. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ తదితరులు షాహిద్ నివాసానికి వెళ్లి అమరవీరుడి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు. పార్టీ కోసం ప్రాణాలొడ్డిన అమరుడి కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలుస్తామని మాణిక్ సర్కార్ భరోసానిచ్చారు. కుటుంబ సభ్యులను అక్కున చేర్చుకొని ఓదార్చారు. తాము ఎర్రజెండా వీడబోమని ఈ సందర్భంగా షాహిద్ కుటుంబ సభ్యులు పేర్కొనడంతో ఆ ప్రాంతమంతా ఉద్యమ నినాదాలతో మార్మోగింది. 'మాది ఇప్పుడు అమరవీరుడి కుటుంబం. అమరులు చిందించిన రక్తం వృథా కాబోదు. ఎన్ని కష్టాలొచ్చినా.. నష్టాలొచ్చినా ఎర్రజెండాను వీడం. మా దేహంలో చివరి రక్తబొట్టు వరకూ అమరుల ఆశయాల కోసం కృషి చేస్తాం' అని దుఃఖాన్ని భరిస్తూ షాహిద్ కుటుంబం స్పందించిన తీరు గొప్ప ధీరత్వాన్ని చాటిందని మాణిక్ సర్కార్ తెలిపారు. కొన్ని గంటల పాటు మాణిక్ సర్కార్ తదితర నాయకులంతా అక్కడే ఉంటూ షాహిద్ కుటుంబాన్ని, ఆయన బంధువులను ఓదార్చారు. షాహిద్ మియా కుటుంబాన్ని కాంగ్రెస్ నేత, ఎమ్మెల్యే సుదీప్ రాయ్‌బర్మన్, మాజీ ఎమ్మెల్యే అశిష్ కుమార్ షా, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రఘుదాస్ కూడా పరామర్శించారు. బిజెపి హింసోన్మాదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.

హంతకులను కఠినంగా శిక్షించాలి : మాణిక్ సర్కార్

షాహిద్ మియాను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని మాణిక్ సర్కార్ డిమాండ్ చేశారు. షాహిద్ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బిజెపి దుర్మార్గ పాలనలో అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్న ఆదివాసీలు, వివిధ భాషలకు, మతాలకు చెందిన ప్రజలు అందరూ ఉమ్మడిగా బిజెపిపై పోరాడాలని కోరారు. 'మనం భుజంభుజం కలిపి కలిసికట్టుగా పోరాడకపోతే బిజెపి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోలేం. బిజెపి హింసాకాండకు ఇంకెందరు అమాయకులు ప్రాణాలు కోల్పోవాల్సివస్తుందో. అందుకే మనమంతా ఉమ్మడిగా బిజెపి హింసాకాండను తిప్పికొట్టాలి. త్రిపురలో అధికారంలో నుంచి గద్దెదింపడమే గాకుండా రాష్ట్రం నుంచి ఆ పార్టీని తరిమికొట్టాలి అప్పుడే రాష్ట్రంలో ప్రజానీకానికి రక్షణ' అని ఆయన అన్నారు.

అత్యంత పారదర్శకంగా కొలీజియం

- దాన్ని నిర్వీర్యం చేయకూడదు : సుప్రీం కోర్టు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కొలీజియం వ్యవస్థ అత్యంత పారదర్శకంగా ఉందని, అటువంటి న్యాయమూర్తుల నియామక వ్యవస్థను నిర్వీర్యం చేయకూడదని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) కింద 2018లో సుప్రీంకోర్టు కొలీజియం వివాదాస్పద సమావేశం వివరాలను కోరుతూ ఆర్‌టిఐ కార్యకర్త అంజలీ భరద్వాజ్ అభ్యర్థనను కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ స్పెషల్ లీవ్ పిటిషన్‌ను శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ సిటి రవికుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా జస్టిస్ ఎంఆర్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. "పనిచేసే వ్యవస్థను నిర్వీర్యం చేయొద్దు. కొలీజియం తన పనిని చేయనివ్వండి. మాది అత్యంత పారదర్శకమైన సంస్థ. కొలీజియంలో ఉన్న మాజీ సభ్యులు ఏమి చెబుతారనే దానిపై మేము ఇప్పుడు వ్యాఖ్యానించదలచుకోలేదు. వారు కొలీజియంలో భాగంగా ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలపై మాజీ సభ్యులు వ్యాఖ్యానించడం ఫ్యాషన్‌గా మారింది" అని అన్నారు.

పంచాయతీల్లో ఒబిసి రిజర్వేషన్ల కోసం కమిషన్ ఏర్పాటు చేశారా? : సుప్రీం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో : పంచాయతీల్లో ఒబిసిల రాజకీయ ప్రాతినిధ్యానికి సంబంధించిన అంశాన్ని పరిశీలించేందుకు ఏదైనా కమిషన్ ఏర్పాటు చేశారా? అని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. పంచాయతీల్లో ఒబిసి రిజర్వేషన్ల కోసం కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను శుక్రవారం సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహాతో కూడిన ధర్మాసనం విచారించింది. వాదనల అనంతరం సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ మాట్లాడుతూ కమిషన్ ఏర్పాటు వాస్తవ పరిస్థితిపై సూచనలు తీసుకోవాలని, అందుకు రెండు వారాలు గడువు కేంద్ర ప్రభుత్వానికి ఇస్తున్నామని చెప్పారు.

వేతనాల పతనంతో సామాజిక అశాంతి!

(మొదటి పేజీ తరువాయి)

చెందిన జి20 దేశాలలో, 2022 ప్రథమార్థంలో వాస్తవ వేతనాలు మైనస్ 2.2 శాతానికి తగ్గుతాయని అంచనావేశారు. అభివృద్ధి చెందుతున్న జి20 దేశాలలో వాస్తవ వేతనాలు 0.8 శాతం పెరిగాయి. 2019 కంటే ఇది 2.6 శాతం తక్కువ కావటం గమనార్హం.

ద్రవ్యోల్బణం ప్రధాన కారణం

ఆదాయ క్షీణతకు ప్రధాన కారణం ద్రవ్యోల్బణం అని నివేదిక పేర్కొన్నది. తక్కువ ఆదాయ వర్గాలపై తీవ్ర ప్రభావం ఉన్నదని వివరించింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం తక్కువ ఆదాయ ప్రజలపై ఎక్కువ జీవన వ్యయ ప్రభావాన్ని చూపిందని పేర్కొన్నది. వారు తమ ఆదాయంలో ఎక్కువ భాగాన్ని అవసరమైన వస్తువులు, సేవలపై ఖర్చు చేయాల్సి వచ్చిందని వివరించింది. ద్రవ్యోల్బణం కనీస వేతనాల శక్తినీ దెబ్బతీస్తున్నదని నివేదిక పేర్కొన్నది. "ఇటీవల ఆరోగ్య సంక్షోభం, ఉక్రెయిన్‌లో యుద్ధం ప్రస్తుత అనిశ్చితికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నప్పటికీ.. వాస్తవానికి గత రెండు దశాబ్దాలుగా ప్రపంచ శ్రేయస్సు, శాంతిని సాధించే అవకాశాన్ని ప్రమాదంలో పడే దిశలో నిస్సందేహంగా కూరుకుపోతున్నది" అని నివేదిక వివరించింది.

అనేక ప్రపంచ విపత్తులు వాస్తవ వేతనాల్లో క్షీణతకు దారి తీశాయని ఐఎల్ఓ డైరెక్టర్ జనరల్ గిల్బర్ట్ ఎఫ్. హౌంగ్బో అన్నారు. "లక్షలాది మంది కార్మికులు పెరుగుతున్న అనిశ్చితిని ఎదుర్కొంటున్నందున ఇది వారిని భయంకర పరిస్థితిలోకి నెట్టింది. తక్కువ వేతనాలు పొందేవారి కొనుగోలు శక్తిని నియంత్రించకపోతే ఆదాయ అసమానత, పేదరికం పెరుగుతుంది. మహమ్మారి అనంతర రికవరీని ఇది ప్రమాదంలోకి నెట్టవచ్చు. ఇది ప్రపంచవ్యాప్తంగా సామాజిక అశాంతికి ఆజ్యం పోస్తుంది. అందరికీ శాంతి, శ్రేయస్సును సాధించే లక్ష్యాన్ని బలహీనపరుస్తుంది" అని ఆయన తెలిపారు.

ఎల్ఐసి సొమ్ము... అదానీ పాలు!

(మొదటి పేజీ తరువాయి)

కావాలి. ఈ దిశలో ఆ సంస్థ ప్రయాణం సాగుతుందో లేదో నిర్ధారించాలంటే ఎల్ఐసి పెట్టే పెట్టుబడులు పారదర్శకంగా ఉండాలి. కొంత కాలంగా ఈ పారదర్శకత లోపిస్తున్నట్లు పరిశీలకులు చెబుతున్నారు. అదాని ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్‌లో ప్రతి మూడు నెలలకు ఎల్ఐసి పెట్టుబడులు పెంచుకుంటూ పోతోంది. ఇలా ఎందుకు చేస్తున్నారన్న ప్రశ్నకు మాత్రం ఆ సంస్థ నుండి జవాబు రావడం లేదు. అదాని గ్రూపు మాత్రం కొన్ని సంవత్సరాలుగా తాము అన్ని రంగాల్లో విస్తరిస్తున్నామని అందువల్లే పెట్టుబడిదారులు తమపట్ల ఆసక్తి చూపుతున్నారని అంటోంది. అయితే, ఆగస్టులో కార్పొరేట్ సంస్థల రుణాలను అధ్యయనం చేసే క్రెడిట్ సైట్స్ సంస్థ ఇచ్చిన నివేదికలో ఆదాని గ్రూపు భారీ ఎత్తున అప్పుల్లో కూరుకుపోయినట్లు పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ పరిస్థితి మరింత పెరిగి ఆదాని సంస్థ రుణాల ఊబిలో కూరుకుపోతే దాని ప్రభావం ఎల్ఐసి పై కూడా పడే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. అదే సమయంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకున్న వాటాల విక్రయ నిర్ణయం కూడా ఎల్ఐసికి నష్టాలను తెచ్చిపెడుతున్న సంగతి తెలిసిందే !

Heritage FINLEASE హెరిటేజ్ ఫిన్‌లీజ్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం చిరునామా : 6-3-541/సి, 4వ అంతస్తు, ఇర్రం మంజిల్ కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500082

ముందస్తు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(5) & 8(6) క్రింద ఈ దిగువ వారికి ప్రకటన ... మంతెన అనీల్ చక్రవర్తి, ఆఫీస్ : 7-1-282/సి/1/21, ... తెలంగాణ-500018. (2) శ్రీ మంతెన ... 3/ఎజి-19, శాంతిబాగ్, కంట్రీ క్లబ్ ... గాంధీరాజు, తండ్రి మంతెన రామరాజు, ... బేగంపేట, హైదరాబాద్-500016.

... అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ... (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని ... అధికారాలను వినియోగిస్తూ హెరిటేజ్ ఫిన్‌లీజ్ ...500082 యొక్క అధీకృత అధికారి సదరు ... నాటికి రూ॥ 1,09,93,475/- (అక్షరములా ... ఐదు రూపాయలు మాత్రమే) మరియు ... తదుపరి వడ్డీ మరియు దానిపై ఖర్చులు, ... డిమాండ్ నోటీస్ జారీచేసినారు. ... చుటలో మీరు విఫలమైనందున, సదరు ...(4) క్రింద సంక్రమించిన అధికారాలను ... లో తెలియజేయబడింది) హెరిటేజ్ ఫిన్‌లీజ్ ... యొక్క అధీకృత అధికారి 28-10-2022న ... అవసరమైన విధంగా 01-11-2022న ... వార్తాపత్రికలో సదరు స్వాధీన ప్రకటన ...

... సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా ఎటువంటి తదుపరి చర్య తీసుకొనబడదు.

ఆస్థి షెడ్యూలు : ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, పిట్టలవానిపాలెం గ్రామం & మండలం, సర్వే నెం. 85/16, హెచ్ నెం. 5-61 కలిగిన 532.4 చ॥గ॥ల రెసిడెన్షియల్ భూమి శ్రీ మంతెన అనీల్ చక్రవర్తి తండ్రి శ్రీ గాంధీరాజు గారికి చెందినది (ఎస్ఆర్ఓ పొన్నూరు) రిజిష్టర్డు దస్తావేజు నెం. 2352/2020, తేది. 01-10-2020. **హద్దులు :** తూర్పు : R&B రోడ్‌తో పాటు సరిహద్దు, పడమర : పెనుమత్స నాగరాజు కుమారుల భూమి, ఉత్తరం : R&B రోడ్, దక్షిణం : పెనుమత్స ప్రసాద్ రాజు గారి ఖాళీ భూమి.

తేది. : 29-11-2022
ప్రదేశం : హైదరాబాద్
అధీకృత అధికారి
హెరిటేజ్ ఫిన్‌లీజ్ లిమిటెడ్

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No. 42/VMC/CDB/2022-23. Dt.02-12-2-22

1. Engage of Hire vehicles (Box Tenders), GGMP Works (88 works) Est. Rs.1461.29 Lakhs (3 Days)
2. providing CC, BT roads (2 works) Est. Rs.2122.00 Lakhs (7 Days)
3. Construction of Compound wall, UGD, Repairs to buildings, RCC Ramp (Box Tender), Pump Set, Street Light, Compactors, greenery fencing (30 works) Est. Rs.932.39 Lakhs (7 Days)
4. UGD, Roads, Repairs, steps, culvert, storm water drain, Retaining Wall etc. (69 works) Est. Rs. 1916.32 Lakhs (14 days)

Download/Receipt of tenders for S.L. No.2 03-12-2022 to 07-12-2022
Download/Receipt of tenders for S.L.No.2 02-12-2022 to 09-12-2022
Download/Receipt of tenders for S.L.No.3 06-12-2022 to 13-12-2022
Download/Receipt of tenders for S.L.No.4 07-12-2022 to 21-12-2022

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

for S.L. No.1 Box tender contact S.E. (DB), VMC
Further details and any corrigendum can be seen
@ www.tender.apeprocurement.gov.in

Sd/-
For Commissioner

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality
(CIN : L85110KA1987PLC008699)
4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్థు, కొరిటెపాడు మెయిన్ రోడ్డు, గుంటూరు-522007.
ఫోన్ : 0863-2333064. సెల్ : 76250 79146
ఈ-మెయిల్ : guntur@canfinhomes.com

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని క్రింద కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ... రూ.27,79,726/- ... తేది.26.09.2022 ... తేది.30.11.2022 ...

ఆస్తుల వివరములు

ఆస్తి (1) : గుంటూరు జిల్లా, నరసారావుపేట రిజిస్ట్రేషన్ డివిజన్, ... ఆస్తి (2) : గుంటూరు జిల్లా, నరసారావుపేట మున్సిపాలిటీ, ... "సాయిరామ్ హోమ్స్" ...

తేది : 02.12.2022
ప్రదేశం : గుంటూరు
సం/- అధీకృత అధికారి
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
బ్రాంచి ఆఫీస్ యాక్సిస్ బ్యాంక్ లి., డోర్ నెం.40-1-55, వివిధా స్క్వేర్, 3వ అంతస్తు, ఎమ్.జి.రోడ్డు, కళానగర్, బెంజ్ సర్కిల్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యొక్క 13(2) క్రింద)

ఇందుమూలంగా యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ (ఇంతకు పూర్వము యు.టి.ఐ బ్యాంక్ లిమిటెడ్ గా ...) ... ఎల్లిస్‌బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006, ... 3వ అంతస్తు, ఎమ్.జి.రోడ్డు, కళానగర్, బెంజ్ సర్కిల్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010 ... వొర్లి, ముంబాయి-400025 ...

అప్లికెంట్ / కో-అప్లికెంట్ / హామీదారుల యొక్క పేర్లు మరియు ఖాతా నెంబర్లు	బుణం రూ.లలో	స్థిరాస్తుల వివరములు
1) శ్రీ మురళీకుమార్ అన్నె, తం.శ్రీ. అన్నె వెంకటేశ్వర రావు ... 2) శ్రీమతి కృష్ణ ప్రియ అన్నె ... లోన్ నెం. : PHR006900618049 ఎన్.పి.ఎ తేది : 08.08.2022 డిమాండ్ నోటీసు తేది : 08.11.2022	తేది.09.11.2022 నాటి ... తేది.08.11.2022 నాటికి రూ.7,59,624/- ...	షెడ్యూల్ - (ఐటమ్ నెం.1) : కృష్ణా జిల్లా, గుడివాడ సబ్ రిజిష్ట్రేషన్ జిల్లా, గుడివాడ ... షెడ్యూల్ - (ఐటమ్ నెం.2) ...

SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(2) నియమాల ప్రకారం ...

తేది : 02.12.2022 ప్రదేశము : విజయవాడ
సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

kotak కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: 27, బికెసి, సి27, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఇ), ముంబై-400051
అనుబంధం IV-A (రూల్ 8 (6)కి సంబంధించిన నిబంధనను చూడండి)

స్థిరాస్తుల అమ్మకం కోసం ఈ-వేలం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2) మరియు 8 (6) నిబంధనతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఈ-వేలం అమ్మకపు నోటీసు ...

లోన్ ఎకౌంట్ నం.	ఋణగ్రహీత/సహ ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) యొక్క పేర్లు	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	రిజర్వు ధర (అరేస్ట్)	ధరావత్తు (10శాతం ఆర్‌పి) మరియు చెల్లింపు తేది	తనిఖీ తేది మరియు సమయం	వేలం యొక్క తేది మరియు సమయం	అసాధారణ మొత్తం	ఏవైనా తెలిసిన భారాలు
317044023278 (CRN 34493664)	1. మెస్సర్స్ శ్రీ సత్యకృష్ణ ... 2. శ్రీ బొగ్గవరపు ... 3. శ్రీమతి బొగ్గవరపు ...	30.11.2018 నాటికి రూ. 3,73,73,186.18 ...	ఆస్తి-1 కోసం అరేస్ట్ మొత్తం : రూ. 2,64,74,580/- ... ఆస్తి-2 ... రూ. 22,17,600/- ...	ఆస్తి-1 ధరావత్తు మొత్తం : రూ. 26,47,458/- ... ఆస్తి-2 ధరావత్తు మొత్తం: రూ. 2,21,760 ... 20.12.2022	On 16.12.2022 From 11:00 P.M. to 03:00 P.M.	On 22.12.2022 At 03.00 P.M. to 04:00 P.M.	24 నవంబర్ 2022 నాటికి రూ. 5,75,60,060.19/- ...	Nil

స్థిరాస్తులు/ఆస్తి యొక్క వివరాలు:

తనఖా ఆస్తి-1 : యజమాని శ్రీ. బొగ్గవరపు ... ఆస్తి-2 ...

బ్యాంక్ ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్ M/s C1 India Private Limited, ... www.bankeauctions.com ... https://www.kotak.com/en/bank-auctions.html ...

తేది: 03.12.2022, ప్రదేశం: విజయవాడ.
సం/- అధీకృత అధికారి, కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ కొరకు

మీకోసం

బెండకాయ కూర చేయడానికి ముందు కట్ చేసిన ముక్కల మీద కాస్త నిమ్మరసం చల్లితే జిగురు ఉండదు.

జీవన సౌరభం

ఒక్క నిమిషంలో జీవితం ఏమీ మారదు. కానీ ఆ ఒక్క నిమిషం ఆలోచించి తీసుకున్న నిర్ణయం మాత్రం జీవితాన్ని మార్చేస్తుంది.

చిన్ని పాప

తూరుపు తెలతెల వారింది
సూర్యోదయమయ్యింది
అమ్మా నాన్నా లేపకనే
పాప నిద్దుర లేచింది

పడుకో బుజ్జీ పడుకొమ్మని
అమ్మ జోజోలాలి పాడింది
కనులు మూయక ఆ పాప
లేచి లేచి నిక్కి చూసింది

అమ్మా అమ్మా పిలిచింది
బుడిబుడి నడక నడిచింది
వంట వండ నీయక
కాళ్ళకు అడ్డు తగిలింది

ఎటువెళితే అటు వెళ్ళింది
ఎత్తుకొమ్మని ఏడ్చింది
పాపను చూడకపోతే
పొర్లి పొర్లి ఏడిచింది

ఏమి కావాలని అడగంగా
బన్నుల పొట్లం చూపింది
పాలు బన్ను తినిపించగ
అక్కతో కలిసి ఆడింది

ఆటలాడి అలసి పోయింది
వెచ్చగ స్నానం చేసింది
కాటుకబొట్టు పెడుతుండగనే
హాయిగ నిద్దుర పోయింది!

- ఆవుల చక్రపాణి యాదవ్
99633 50973



తేడాలు గుర్తించండి

పిల్లలూ! ఈ చిత్రంలో ఆరు తేడాలు ఉన్నాయి. అవి ఏంటో గుర్తించండి.

నేను గీసిన బొమ్మ

- మధు ప్రియ, 8వ తరగతి, రాయిలాపూర్, మెదక్ జిల్లా

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

నా పోరాటం మళ్లీ మొదలైంది..

'న్యాయం కోసం నేను మరోసారి న్యాయస్థానం గోడల ముందు నుంచోవడం చాలా కష్టంగా ఉంది. నా జీవితాన్ని సర్వనాశనం చేసిన వ్యక్తులు నిర్దోషులని చెబుతూ స్వేచ్ఛగా బయటికి పంపేశారు. ఆ క్షణం నేను ఒక్కసారిగా కుప్పకూలిపోయాను. నా పిల్లలు, నా కూతుళ్లు, నా కుటుంబం గురించి ఆలోచిస్తూ ఆశ చచ్చిపోయిన నా శరీరం పక్షవాతం వచ్చినట్లు చచ్చుబడిపోయింది. ఇక నా జీవితమంతా నిశ్శబ్దం రాజ్యమేలుతుందనుకున్నాను. కానీ.. నా నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ దేశ నలుమూలల నుంచి కోట్ల గొంతుకలు నాకు మద్దతుగా నిలబడ్డాయి. అనూహ్యమైన నిరాశ, నిస్పృహల మధ్య కొట్టుమిట్టాడుతున్న నాలో ఆ మద్దతు స్వరాలే ఆశను కలిగించాయి. నా బాధలో నేను ఒంటరిదాన్ననే భావన తగ్గించాయి. ఈ ఆదరణ నేను మాటల్లో చెప్పలేను' అంటూ 2002 గుజరాత్ గోద్రా అల్లర్ల అత్యాచార బాధితురాలు బిల్కిస్‌బానో అంటోంది.

17 ఏళ్లపాటు సాగిన అత్యంత బాధాకర సుదీర్ఘ న్యాయ పోరాటం ఆమెకు చేదు అనుభవాన్ని మిగిల్చింది. అయినా ధైర్యం కూడదీసుకుని నిందితులు చేసిన ఘోరమైన నేరానికి శిక్ష పడేందుకు మరోసారి సుప్రీంకోర్టు గడపకెక్కింది.

న్యాయం కోసం పోరాటం చేయడంలో బిల్కిస్ ఎప్పుడూ వెనుకంజ వేయలేదు. బెదిరింపులు, దాడులు జరిగినా బెదరలేదు. కాని ఆగస్టు 15న తనపై అత్యాచారం, కుటుంబం మొత్తాన్ని హత్య చేసిన 11 మంది నిందితులు నిర్దోషులుగా బయటకు రావడం చూసి నివ్వెరపోయింది. ఏం చేయాలో పాలుపోక నిశ్చేష్టురాలైంది. బయటికి వచ్చిన నిందితులకు పలికిన ఘనమైన స్వాగత సత్కారాలు చూసి భయంతో బిక్కచచ్చిపోయింది. వారి నుంచి తన వారినెలా కాపాడుకోవాలో అర్థంకాక బెంబేలు పడిపోయింది. కానీ.. అదే క్షణం తనకు న్యాయం జరగడం కోసం ఇదివరకెప్పుడూ తను చూడని, కలవని వారంతా తనకు మద్దతుగా నిలబడడం చూసింది. అలా కదలివచ్చిన ఆ పోరాట గళాలను చూసి సంబరపడింది. ఆ ఆదరణే ఆమెకు కొండంత బలాన్నిచ్చింది. తిరిగి పోరాడే ధైర్యాన్నిచ్చింది. అందుకే తన ప్రకటనలో మరోమాట కూడా అన్నది.

'అసంఖ్యాక ప్రజానీకం నా పక్షాన నిలబడడం చూసి మానవత్వంపై నా విశ్వాసం మళ్లీ సజీవమైంది. వారి మద్దతు నా ధైర్యాన్ని పునరుజ్జీవింప చేసింది. న్యాయంపై నమ్మకం ఉంచేలా.. నా ఆలోచనను మళ్లీ జీవించేలా చేసింది. అందుకే నేను న్యాయం కోసం మళ్లీ నిలబడ్డాను. తప్పుకు వ్యతిరేకంగా సరైనదాని కోసం మళ్లీ పోరాడతాను. ఈ పోరాటం నా గురించి మాత్రమే కాదు.. నా పిల్లల కోసం.. నాలాంటి బాధిత మహిళల కోసం...'

దేశంలో ఎక్కడైనా అత్యంత పాశవికంగా అత్యాచారాలు, హత్యలు చేసిన నిందితులంతా నిర్దోషులుగా బయట తిరుగుతుంటే అన్యాయానికి బలైన బాధితులు మాత్రం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ బతుకు లీడుస్తున్నారు. న్యాయం కోసం పడరానిపాట్లు పడుతున్నారు.

అన్యాయం, అక్రమం జరిగినప్పుడు బాధితుల పక్షాన నిలబడే గళాలు ఏ రూపంలోనైనా.. ఎక్కడినుంచైనా తమ స్వరం బలంగా వినిపించాలి. మీ పోరాట స్వరమే నడి సంద్రంలో కొట్టుమిట్టాడుతున్న బాధితుల పాలిట చుక్కానిలా మారుతుంది. ఆ మద్దతే తమ బాధలో తాము ఒంటరులమనే భావన తగ్గిస్తుంది. భయం స్థానంలో వేయి ఏనుగుల బలం తోడవుతుంది. ధైర్యాన్ని కూడబల్కుని సముద్ర కెరటం వలె మరింత ఉవ్వెత్తున ఎగిసిపడతారు. పోరాట పథంలో ముందుకు సాగుతారు. బిల్కిస్ విషయంలో అదే జరుగుతోంది.

చలి వేళ .. చర్మానికిలా ...

చలికాలంలో చల్లని గాలి చర్మాన్ని పొడిబారినట్లు చేస్తుంది. తెల్లగా పగుళ్లు ఏర్పడతాయి. అందుకే చర్మాన్ని కాపడుకునేందుకు కొన్ని జాగ్రత్తలు పాటించాలి.

స్నానం చేసే ముందు ... : చలికాలంలో దాదాపు అందరూ వేడినీటితో స్నానం చేయడానికి ప్రాధాన్యం ఇస్తారు. కాని దీనివల్ల చర్మం ఆరోగ్యం దెబ్బ తింటుంది. శరీరంలో ఉన్న న్యాచురల్ లిపిడ్ బ్యారియర్‌ను నాశనం చేసి చర్మాన్ని మరింత పొడిగా చేస్తుంది. అందుకే స్నానానికి ముందు శరీరం అంతా ఆయిల్ అప్లై చేసుకుని గోరు వెచ్చని నీటితోనే స్నానం చేయాలి.

ఆరోగ్యకర ఆహారం : శరీరం పొడి బారకుండా మంచినీళ్లు తాగుతుండాలి. దాంతో పాటు నీరు శాతం ఎక్కువగా ఉన్న సొరకాయ, దోసకాయ, పొట్లకాయ, ఆకుకూరలు తినాలి. ఈ సీజన్‌లో దొరికే సి, ఎ విటమిన్ ఉన్న కమల, యాపిల్, ద్రాక్ష పండ్లను తీసుకోవాలి.

వ్యాయామం : వ్యాయామంతో చర్మానికి రక్త ప్రసరణ పెరుగుతుంది. ఇది బ్లడ్ ఆక్సిజనేషన్‌ను పెంచుతుంది. దాంతో శరీరం తగినంత ఆక్సిజన్ అందుతుంది. రక్తం చర్మ కణాలను కీలక పోషకాలతో నింపుతుంది. దీంతో చర్మం ఆరోగ్యం మెరుగవుతుంది. యోగా, రన్నింగ్ లేదా ఏదైనా ఇతర ఆటలు ఆడటం ద్వారా శీతాకాలంలో చర్మాన్ని కాపాడుకోవచ్చు.

శనగపిండి మిశ్రమంతో : కప్పు శెనగపిండిలో చిటికెడు పసుపు, కొద్దిగా పెరుగు లేదా పాలు కలుపుతూ పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని స్నానానికి ముందు శరీరానికి పట్టించాలి. కాసేపటి తర్వాత మృదువుగా రుద్దుకోవాలి. ఇలా అరగంటయ్యాక స్నానం చేయాలి. దీని వల్ల చల్లగాలులకు చర్మం పొడిబారకుండా ఉంటుంది. గాఢత గుణాలు అధికంగా ఉన్న సబ్బుల్ని వాడడం వల్ల చర్మం మరింత పొడిబారిపోయే ప్రమాదం ఉంది. ఈ కాలంలో గ్లిజరిన్ ఆధారిత సబ్బుల్ని ఉపయోగించడం మంచిదని ఆరోగ్య నిపుణులు సలహా ఇస్తున్నారు. చర్మతత్వాన్ని బట్టి ఏ సబ్బు నప్పుతుందో పరిశీలించి వాడటం మంచిది.

గుణ శేఖర్ ఇంట పెళ్లి సందడి

దర్శకుడు గుణశేఖర్ కూతురు నీలిమ గుణ వివాహం వ్యాపారవేత్త రవి ప్రఖ్యాతో శుక్రవారం ఫలక్‌నుమా ప్యాలెస్‌లో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఇటీవలె వీరి నిశ్చితార్థ వేడుక నిర్వహించారు. తండ్రి బాటలోనే నీలిమ గుణ కూడా సినీ రంగంపై ఆసక్తితో నిర్మాతగా మారారు. గుణశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన రుద్రమదేవి సినిమాకు ఆమె సహ నిర్మాతగా వ్యవహరించారు. తాజాగా గుణశేఖర్ తెరకెక్కిస్తున్న సమంత ప్రధాన పాత్రలో నటిస్తున్న శాకుంతలం సినిమాకు కూడా నీలిమ నిర్మాత.

నిర్మాత మురళీధరన్ మృతి

సినీ నిర్మాత మురళీధరన్ (65) గుండెపోటుతో మృతిచెందారు. లక్ష్మీ మూవీ మేకర్స్ పేరుతో ఈయన 27 చిత్రాలను నిర్మించారు. చెన్నైలో నివాసం ఉన్న ఈయన సతీమణి ఉత్తరతో కలిసి గురువారం ఉదయం గుడికి వెళ్లారు. అక్కడ ఆలయం మెట్లు ఎక్కుతుండగా గుండెపోటు వచ్చింది. వెంటనే సమీపంలోని ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. వైద్యులు పరీక్షించి మురళీధరన్ అప్పటికే మరణించినట్లు తెలిపారు. కమల్‌హాసన్, విజయ్‌కాంత్, కార్తీక్, అజిత్, విజయ్, ధరుష్, శింబు వంటి హీరోల చిత్రాలను నిర్మించారు. ఆయన గతంలో తమిళ సినీ నిర్మాతల మండలికి అధ్యక్షుడిగా సేవలందించారు. ఆయన మృతికి నిర్మాత మండలితో పాటు పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

ఇంటిపనివారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలి

కార్మికశాఖ కమిషనరుకు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఇంటిపనివారలకు గుర్తింపు కార్డులివ్వాలని, రాష్ట్రంలో ఇంటి పనివారలకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఇంటిపనివారలకార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర కన్వీనరు కె. స్వరూపరాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కార్మిక శాఖ అడిషనల్ కమిషనరు లక్ష్మీనారాయణకు శుక్రవారం లేఖ రాశారు. యజమానుల పేర్లు కార్మికశాఖ కార్యాలయాల్లో నమోదు చేయాలని,పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాల జిఓను సవరించి అమలు చేయాలని లేఖలో కోరారు. పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని, అందుకనుగుణంగా చట్టాన్ని సవరించాలని, నెలకు 4రోజులు వేతనంతో కూడిన సెలవులు అమలు జరపాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఇంటిపనివారలకు ప్రాధాన్యత నివ్వాలని, ఇళ్లకేటాయింపుల్లో ఒంటరి మహిళలు, వితంతువులకు అవకాశం కల్పించాలని, ఇంటిపనివారంలందరికీ ఇంటిస్థలాలు మంజూరు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

కొనసాగుతున్న సమ్మె

చండీగఢ్ : హర్యానా ప్రభుత్వ బాండ్ విధానానికి నిరసనగా రోహ్‌తక్‌లోని పండిట్ భగవత్ దయాళ్ శర్మ పోస్టు గ్రాడ్యుయేట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (పిజిఐఎంఎస్)లోని ఎంబిబిఎస్ విద్యార్థులు నెలరోజులుగా సమ్మె కొనసాగిస్తున్నారు. వారికి సంఘీభావంగా ఎనిమిది రోజులుగా ఆందోళన చేస్తున్న రెసిడెంట్ డాక్టర్లు శుక్రవారం సమ్మె విరమించి విధులకు హాజరయ్యారు.

ఎస్ఎస్ఎ, కెజిబివి ఉద్యోగులు వేతనాలు చెల్లించాలి

కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమగ్రశిక్షా అభియాన్, కెజిబివిలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు తక్షణమే వేతనాలు పెంచాలని ఎపి సమగ్ర శిక్షా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఈ అంశంపై సమగ్ర శిక్షా స్పెషల్ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ బి శ్రీనివాసరావు, అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, కెజిబివి కార్యదర్శి నాగమణిలతో ఫెడరేషన్ జెఎసి నాయకులు శుక్రవారం చర్చలు జరిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వేతనాలు పెరగలేదని పేర్కొన్నారు. ఇతర శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పెరిగాయని, విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు వేతనాలు పెరగలేదని వివరించారు. వేతనాలు పెంచి, మ్యూచువల్, రిక్వెస్ట్ బదిలీలను వెంటనే జరపాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్టు పరిధిలోకి మార్చాలని, పార్ట్‌టైం టీచర్లకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, పదవి విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని, ఈపిఎఫ్, ఈఎస్ఐ, హెల్త్ కార్డులు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెఎసి అధ్యక్షులు బాలకాశీ, ప్రధాన కార్యదర్శి బి కాంతారావు, ఉపాధ్యక్షులు కె విజయ్, జెఎసి నాయకులు దేవేంద్ర, వాసా శ్రీనివాసరావు, మస్తాన్, భారతి పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ బిల్లుకు వడ్డీ చెల్లింపు ఉత్తర్వులు రద్దు

సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేసిన డివిజన్ బెంచ్

ప్రజాశక్తి-అమరావతి

ప్రభుత్వ శాఖల్లో చేసిన పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు ఆలస్యమైన కారణంగా 12 శాతం వడ్డీతో చెల్లించాలని సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ రద్దు చేసింది. పనుల ఒప్పందంలో వడ్డీ చెల్లింపుల ప్రస్తావన లేనందున వడ్డీ చెల్లించక్కర్లేదని తేల్చింది. కాంట్రాక్ట్ అగ్రిమెంట్‌లో లేకపోయినా వడ్డీ చెల్లించాలని సింగిల్ జడ్జి తీర్పు చెప్పడం వడ్డీ నిబంధనల్లోని క్లాజ్ 43కి విరుద్ధమని ప్రకటించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ పికె మిశ్రా, జస్టిస్ డివిఎస్ఎస్ సోమయాజుల డివిజన్ బెంచ్ శుక్రవారం తీర్పు వెలువరించింది. పిటిషనర్ వడ్డీ కావాలని భావిస్తే సివిల్ సూట్ లేదా వేరే ఫోరాలను ఆశ్రయించవచ్చునని, నేరుగా హైకోర్టుకు రావడం సరికాదని తప్పుపట్టింది. తూర్పు గోదావరి జిల్లా సామర్లకోట ఏరియా వ్యవసాయశాఖకు చెందిన ఎస్ఎం అండ్ ఎఆర్ ఫాం ప్రహరీ పటిష్టం చేయడం, ఫెన్సింగ్ వేసే పనులకు సంబంధించిన కేసులో ఈ మేరకు తీర్పు చెప్పింది.

లోకేష్‌పై కేసు కొట్టివేత

కరోనా నిబంధనల్ని ఉల్లంఘించారని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పై పోలీసులు నమోదు చేసిన కేసును హైకోర్టు శుక్రవారం కొట్టేసింది. విజయవాడ, సూర్యారావు పేట పోలీసులు 2021లో పెట్టిన కేసుపై విజయవాడ కోర్టు చేస్తున్న విచారణను రద్దు చేస్తూ జస్టిస్ రావు రఘునందన్‌రావు తీర్పు చెప్పారు. మాజీ మంత్రి అచ్చెన్నాయుడును పోలీసులు అరెస్ట్ చేసి విజయవాడ కోర్టుకు తీసుకొచ్చినప్పుడు లోకేష్ కోవిడ్ గైడ్‌లైన్స్ ఉల్లంఘించారని పోలీసులు కేసు పెట్టారు.

నాకౌట్‌కు కొరియా, జపాన్

- లీగ్ దశలోనే నిష్క్రమించిన జర్మనీ, ఉరుగ్వే
- నేటినుంచి నాకౌట్ మ్యాచ్‌లు

దోహా: ఫిఫా ప్రపంచకప్‌లో మరో రెండు సంచలనాలు నమోదయ్యాయి. గురువారం అర్ధ రాత్రి జరిగిన గ్రూప్-ఇ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో జపాన్ జట్టు 2-1గోల్స్ తేడాతో 2010 ఛాంపియన్ స్పెయిన్ జట్టుపై గెలిచి తొలి సంచలనానికి తెరలేపగా.. శుక్రవారం జరిగిన గ్రూప్-హెచ్‌లో దక్షిణ కొరియా జట్టు ఏకంగా పోర్చుగల్ జట్టును ఓడించి మరో సంచలనానికి తెరలేపింది. దీంతో ఆసియా ఖండానికి చెందిన రెండుజట్లు తొలిసారి ప్రి క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకెళ్లాయి. కొరియా జట్టు 2010 తర్వాత నాకౌట్‌కు చేరడం ఇదే తొలిసారి కాగా.. ఉరుగ్వే జట్టు 2002 తర్వాత లీగ్ దశలోనే నిష్క్రమించడం ఇదే ప్రథమం. కొరియా జట్టు తొలి 5 నిమిషాలకే పోర్చుగల్ ఆటగాడు రికార్డో చేసిన గోల్‌తో 0-1తో వెనుకబడింది. ఆ తర్వాత 27వ ని.లో కిమ్ ఒక గోల్ చేయడంతో 1-1తో సమమైంది. మ్యాచ్ ముగియడానికి 7 నిమిషాల ముందు వరకు ఇరుజట్లు మరో గోల్ చేయ లేకపోయాయి. ఆ దశలో కొరియా తరఫున హువాంగ్ మరో గోల్ కొట్టడంతో పోర్చుగల్ జట్టు ఒక్కసారిగా షాక్‌కు గురైంది. దీంతో కొరియాజట్టు పోర్చుగల్‌పై గెలిచి 4పాయింట్లతో 2వ స్థానంలో నిలువగా.. పోర్చుగల్ 6పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి నాకౌట్‌కు చేరింది.

ఇక గ్రూప్-ఇ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో జపాన్ జట్టు స్పెయిన్‌పై గెలిచి మరో సంచలనం సృష్టించింది. తొలి లీగ్ మ్యాచ్‌లో జర్మనీ 2-1గోల్స్‌తో సంచలన విజయం సాధించిన జపాన్.. రెండో లీగ్ మ్యాచ్‌లో కోస్టారికా చేతిలో 0-1తో ఓటమిపాలైంది. దీంతో ప్రి క్వార్టర్స్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో జపాన్ జట్టు స్పెయిన్‌ను చిత్తుచేసింది. జపాన్ తరఫున రిస్తు డియోన్(48వ ని.), తనాకా(51వ ని.) ఒక్కో గోల్ కొట్టగా.. స్పెయిన్ తరఫున ఏకైక గోల్‌ను అవారో మొరాటా(11వ ని.)లో చేశాడు. దీంతో జపాన్ జట్టు గ్రూప్-ఇలో 6పాయింట్లతో అగ్రస్థానంలో నిలువగా.. స్పెయిన్ 4పాయింట్లతో రెండోస్థానంలో నిలిచి ప్రి క్వార్టర్స్‌కు చేరింది. ఇక జర్మనీ 4-2తో కోస్టారికాపై గెలిచినా 3వ స్థానానికే పరిమితమై లీగ్ దశలోనే నిష్క్రమించింది.

ఫిఫా ప్రపంచకప్ ప్రి క్వార్టర్‌ఫైనల్స్

నెదర్లాండ్స్ x అమెరికా (రా.8.30గం॥లకు)
అర్జెంటీనా x ఆస్ట్రేలియా (రా.12.30గం॥లకు)

పాయింట్ల పట్టిక

దేశం	ఆ	గె	డ్రా	ఓ	చే.గో.	ఇ.గో.	గో.వ్య.	పా
గ్రూప్-ఇ								
జపాన్	3	2	0	1	4	3	1	6
స్పెయిన్	3	1	1	1	9	3	6	4
జర్మనీ	3	1	1	1	6	5	1	4
కోస్టారికా	3	1	0	2	3	11	-8	0
గ్రూప్-హెచ్								
పోర్చుగల్	3	2	0	1	6	4	2	6
ద.కొరియా	3	1	1	1	4	4	0	4
ఉరుగ్వే	3	1	1	1	2	2	0	4
ఘనా	3	1	0	2	5	7	-2	3

ఇంగ్లండ్ 657 ఆలౌట్

రావల్పిండి: పాకిస్తాన్‌తో జరుగుతున్న తొలిటెస్ట్‌లో ఇంగ్లండ్ జట్టు రెండోరోజు తొలి ఇన్నింగ్స్‌లో 657పరుగులకు ఆలౌటైంది. ఓవర్‌నైట్ బ్యాటర్ బ్రూక్(153)కి తోడు కెప్టెన్ స్టోక్స్(41) బ్యాటింగ్‌లో రాణించారు. జాహిద్ మహమూద్‌కు నాలుగు, నసీమ్ షాకు మూడు వికెట్లు దక్కాయి. పాకిస్తాన్ జట్టు రెండోరోజు వికెట్లేమీ నష్టపోకుండా 181పరు గులు చేసింది.

నెల్లూరులో 41వ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నెల్లూరులో ఈ నెల 16, 17న 41వ రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను ఒంగోలు కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ దినేష్‌కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. 30 నుంచి 90ఏళ్ల వయస్సు గల క్రీడాకారులందరూ పాల్గొని ఛాంపియన్‌షిప్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాస్టర్స్ అథ్లెటిక్స్ రాష్ట్ర చైర్మన్, విశ్రాంత పిటిసి ప్రిన్సిపల్ డాక్టర్ కాకుమాను రాజ శిఖామణి, రాష్ట్ర కోశాధికారి పాదర్తి శివశంకర్ రావు, స్టెప్ సిఇఒ బి.బాబూరావు, చీఫ్ కోచ్ జి.రాజరాజేశ్వరి, జిల్లా క్రీడాకారులు పాల్గొన్నారు.

టైటిల్ విజేత సౌరాష్ట్ర

ఫైనల్లో మహారాష్ట్రపై 5వికెట్ల తేడాతో గెలుపు

అహ్మదాబాద్: విజయ్ హజారే వన్డే టోర్నమెంట్ టైటిల్‌ను సౌరాష్ట్ర జట్టు గెలుచుకుంది. నరేంద్ర మోడీ స్టేడియంలో శుక్రవారం జరిగిన ఫైనల్లో సౌరాష్ట్ర జట్టు 5వికెట్ల తేడాతో మహా రాష్ట్రను ఓడించింది. టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన మహారాష్ట్ర నిర్ణీత 50 ఓవర్లలో 9వికెట్లు నష్టపోయి 248పరుగులు చేసింది. ఓపెనర్, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(108) సెంచరీతో రాణించినా.. మిగతా బ్యాటర్స్ నిరాశపరచడంతో ఆ జట్టు భారీస్కోర్ సాధించలేకపోయింది. చిరాగ్ జానీకి మూడు, ప్రేరక్ మన్కడ్, పార్థ్ భట్, కెప్టెన్ ఉనాద్కట్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఛేదనలో సౌరాష్ట్ర ఓపెనర్లు షెల్డన్ జాక్సన్(133నాటౌట్)కి తోడు హర్విక్ దేశాయ్(50) తొలి వికెట్‌కు 125పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. చివర్లో చిరాగ్ జైనీ(30నాటౌట్) రాణించడంతో సౌరాష్ట్ర జట్టు 46.3ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ముఖేష్ చక్రవర్తి, విక్కీకి రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ షెల్డన్ జాక్సన్‌కు, సిరీస్ గైక్వాడ్‌కు లభించాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68